ప్రో: పడకంటి వెంకటేశ్వర్లు
ఓం శ్రీ వెంకటేశాయ నమః
ఫోన్: 0870-2441986, 2441094
సప్తగిరి రియల్ ఎస్టేట్స్
క్లియర్ టైటిల్ డీలింగ్ మా ప్రత్యేకత.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com

ఓం శ్రీ వెంకటేశాయ నమః
సప్తగిరి శ్రీనిలయ
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సంపుటి : 19 | సంచిక : 14 | వెల : 4 | గురువారం 26 డిసెంబర్ 2024 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12



## అటల్ బిహారీ వాజ్‌పేయి నాణెన్ని విడుదల చేసిన ప్రధాని మోదీ

● వాజ్‌పేయికి ఘన నివాళులర్పించిన రాష్ట్రపతి, ప్రధాని ప్రముఖులు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 25:** దివంగత ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయీ 100వ జయంతి ఈ సందర్భంగా ప్రధాన మంత్రి మోదీ ప్రత్యేక నాణేన్ని విడుదల చేశారు. వాజ్‌పేయీ వందవ జయంతి సందర్భంగా రూ.100 స్మారక నాణేన్ని రిలీజ్ చేశారు. అంతేకాకుండా స్టాంప్‌ను కూడా మోదీ విడుదల చేశారు. మరోవైపు వాజ్‌పేయి 100వ జయంతి సందర్భంగా ఢిల్లీలోని సదైవ్ అటల్ స్మారకం వద్ద నేతలు పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళి అర్పించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌కడ్, స్పీకర్ ఓం బిర్లా , ప్రధాని మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా, హెచ్‌డీ కుమార స్వామి ఇతర కేంద్ర మంత్రులు, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, ఏపీ సీఎం చంద్ర బాబు సహా పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, బీజేపీ నేతలు వాజ్‌పేయికి నివాళి అర్పించారు.

# మాది పేదల ప్రభుత్వం

● పేదలకు అనుకూలంగా నిర్ణయాలు
● మెదక్ చర్చి క్రిస్మస్ వేడుకల్లో సిఎం రేవంత్
● వనదుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు





**మెదక్,డిసెంబర్25:** వందేళ్లు పూర్తిచేసుకున్న మెదక్ చర్చికి దేశస్థాయిలో గుర్తింపు ఉందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. క్రిస్మస్ సందర్భంగా మెదక్ చర్చిలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు విజ్ఞప్తి మేరకు మెదక్ చర్చి అభివృద్ధికి నిధులు కేటాయించామని చెప్పారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఇక్కడికి వచ్చానని.. సీఎం హోదాలో మళ్లీ వస్తానని అప్పట్లో మాటిచ్చానని రేవంత్‌రెడ్డి గుర్తుచేసుకున్నారు. క్రిస్మస్ సందర్భంగా అందరినీ కలుసుకోవడం ఆనందంగా ఉందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయనున్న ఇందిరమ్మ ఇళ్లలో దళిత, గిరిజన క్రైస్తవులకు అత్యధికంగా లబ్ధి చేకూరుతుందన్నారు. ఆరోగ్యశ్రీ సాయాన్ని రూ.10లక్షలకు పెంచామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని చెప్పారు. రైతులకు రూ.21వేల కోట్ల రుణమాఫీ చేశామని సీఎం వివరించారు. మెదక్ చర్చి శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఏసు భక్తులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. వందేళ్లు పూర్తి చేసుకున్న మెదక్ చర్చి గొప్ప దేవాలయంగా గుర్తింపు పొందిందని తెలిపారు. చారిత్రక చర్చి అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం వివరాలు 2లో



## త్వరలో అతిషి అరెస్టు చేసే అవకాశం : కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, డిసెంబర్ 25:** ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు చేశారు. త్వరలో ఢిల్లీ సీఎం అతిశీని అరెస్ట్ చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేజ్రీ ట్వీట్ పెట్టారు. త్వరలో జరగబోయే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఆప్ ప్రభుత్వం రెండు రోజుల క్రితం మహిళా సమ్మాన్ యోజన, సంజీవన యోజన పథకాలను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ పథకాలు ప్రకటించడం కొందరికి నచ్చలేదని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఇందులో భాగంగానే సీఎం అతిశీని తప్పుడు కేసులో అరెస్ట్ చేయాలని ప్లాన్ చేస్తున్నారని ఆరోపించారు. అంతకంటే ముందు పలువురు ఆప్ నేతల ఇళ్లలో సోదాలు జరగొచ్చని పేర్కొన్నారు.

## రేవతి కుటుంబానికి రూ.2 కోట్ల పరిహారం



**హైదరాబాద్, డిసెంబర్ 25:** సంధ్య థియేటర్ తొక్కిస లాట ఘటనలో తీవ్ర ంగా గాయపడిన బాలుడు శ్రీతేజ్ ను పరామర్శించారు నిర్మాత దిల్ రాజు, అల్లు అరవింద్, పుష్ప ప్రొడ్యుసర్ ఎలమంచిలి రవి. అనం తరం బాలుడు శ్రీతేజ్ తండ్రికి ధైర్యం చెప్పిన నిర్మాతలు అతడి కుటుంబానికి రూ.2 కోట్లు పరిహారం అందజేస్తున్నట్లు నిర్మాత అల్లు అరవింద్ తెలి పారు ప్రస్తుతం కిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు శ్రీతేజ్. అల్లు అర్జున్ తరపున రూ.1 కోటి, పుష్ప 2 నిర్మా తలు, దర్శకుడు సుకుమార్ చెరో రూ.50 లక్షలు ఇవ్వ నున్నట్లు తెలిపారు ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, పుష్ప 2 నిర్మాత రవి శంకర్‌తో కలిసి అల్లు అరవింద్ కిమ్స్ ఆసు పత్రికి వెళ్లారు. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలుడు తండ్రి భాస్కర్ తో మాట్లాడి అతడికి ధైర్యం చెప్పారు. అనంతరం అల్లు అరవింద్ మీడియా సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. శ్రీతేజ్ కుటుంబానికి రూ.2 కోట్లు సాయం చేయను న్నట్లు తెలిపా రు. మైత్రీ మూవీస్ సంస్థ భారీ మొత్తంలో ఆర్థిక సహాయం చేసిన సంగతి తెలిసిందే.డిసెంబర్ 4న సంధ్య థియే టర్ వద్ద జరిగిన తొక్కిస లాటలో రేవతి అనే మహిళ మరణించిన సంగతి తెలిసిందే. అదే ఘటనలో రేవతి కుమారు డు శ్రీతేజ్ తీవ్రం గా గాయపడ్డాడు. దీంతో అతడిని కిమ్స్ ఆసు పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు హెల్త్ బులె టిన్స్ విడుదల చేస్తున్నారు. కిమ్స్ ఆసుపత్రి వర్గాలు.




## క్రిస్మస్‌తో శాంతి, సౌభ్రాతృత్వం, సహనం

● తోటివారిని ప్రేమించండి.. తోటి వారికి ఉపకారం చేయండి : మాజీ మంత్రి హరీశ్‌రావు

## హామీలు అమలు విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

● మహిళలను నమ్మించి మోసం చేసిన రేవంత్‌రెడ్డి
● పండుగలకు కనీసం బట్టలు కూడా ఇవ్వలేని కాంగ్రెస్ : ఎమ్మెల్సీ కవిత



**/హైదరాబాద్, డిసెంబర్ 25:** ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి ఇప్పుడు వాటిని అమలు చేయడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. రేవంత్ రెడ్డి సర్కార్ మహిళలను నమ్మించి మోసం చేసిందని కవిత ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పాలనలో క్రిస్మస్ గిఫ్ట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరల పంపిణీ ఎగిరిపోయాయని ఆమె ఎద్దేవా చేశారు. మెదక్ చర్చిని సందర్శించిన అనంతరం కవిత మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామని సీఎం ప్రకటిస్తారని మహిళలకు ఆశించారు. కళ్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం ఇస్తామని ప్రకటన చేస్తారని ఊహించారు. కానీ ప్రభుత్వం ఎటువంటి ఆలోచన చేయడం లేదు. రాష్ట్రంలోని ఒక్కో ఆడబిడ్డకు ప్రభుత్వం రూ. 30 వేలు బాకీ పడింది. 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీ ఇవ్వలేదు. తక్షణమే వివరాలు 2లో

## బీజేపీ పార్టీ నేతల బుర్రలు పనిచేయడం లేదు : రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్




## అంబేడ్కర్ గురించి మాట్లాడే అర్హత లేదు

● అల్లు అర్జున్ విషయంలో ఏదో మతలబు ఉంది: బండి



**/హైదరాబాద్, డిసెంబర్ 25:** అంబేడ్కర్ గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్ నేతలకు లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు. 'ఎన్టీఆర్ మార్గ్‌లో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి తాళాలు వేశారు. ఆయన చరిత్ర తెలిపేలా ఉన్న గదుల్లోకి వెళ్లనివ్వడం లేదు. సీఎం హోదాలో రేవంత్‌రెడ్డిఒక్కసారి కూడా అక్కడికి వెళ్లలేదు. భాజపా ఒత్తిడి మేరకు గత భారాస ప్రభుత్వం ఆ విగ్రహా నిర్మాణం పూర్తి చేసింది. అంబేడ్కర్‌కు సంబంధించిన పంచ తీర్థాలను రాహుల్ గాంధీ దర్శనం చేసోకోవాలి. అల్లు అర్జున్ ఎపిసోడ్ వెనక చాలా అనుమానాలు వస్తున్నాయి. సినీ పరిశ్రమ ఆంధ్రాకు పోవాలని కాంగ్రెస్ నాయకులు కోరుకుంటున్నారు. ఇండస్ట్రీ ఆంధ్రాకు తరలివెళ్తే తెలంగాణకే నష్టం. మంత్రులు, కాంగ్రెస్ నాయకులు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుకుండా వారి అధిష్ఠానం అదుపులో పెట్టాలని బండి సంజయ్ అన్నారు.

## అదుపు తప్పి పల్టీలు కొట్టిన కారు.. ఇద్దరు దుర్మరణం




**యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 25:** యాదాద్రి భువనగిరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. భువనగిరి బొమ్మపల్లి చౌరస్తాలో ఓ ఇన్నోవా కారు అదుపుతప్పి పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం చెందగా, మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. రోడ్డు ప్రమాద ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించినట్లు తెలుస్తోంది. ఈ ఆరుగురు యాదగిరిగుట్ట దర్శనం అనంతరం హైదరాబాద్‌కు తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు పోలీసులు నిర్ధారించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతుల వివరాలు తెలియాల్సి ఉంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## హామీలు అమలు విఫలమైన
# కాంగ్రెస్ ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

స్కూటీల పంపిణీ కార్యక్రమాన్ని మొదలుపెట్టాలని కవిత డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 40 శాతం నేరాలు పెరిగాయి. నేరాల పెరుగుదల.. ప్రభుత్వం మహిళల పట్ల చూపిస్తున్న నిర్లక్ష్యానికి నిదర్శనం. మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేసే సోయి ప్రభుత్వానికి లేదు. మహిళలు చూస్తూ ఊరుకోబోరు.. కచ్చితంగా ప్రశ్నిస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధును ఎగ్గొట్టింది. తక్షణమే రైతు భరోసా పథకాన్ని అమలు చేయాలి. రైతు భరోసా కింద అర్హులను తగ్గించే ప్రయత్నం చేయవద్దు. కేంద్ర ప్రభుత్వపు నిబంధలను అమలు చేస్తే 30 శాతం రైతులకు కూడా రైతు భరోసా రాదని కవిత పేర్కొన్నారు. మొక్కజొన్నలు, కందులు, సోయాబీన్, పత్తి వంటి పంటలను మద్దతు ధరను పెంచుతామని ఇచ్చిన హామీ ఏమైంది..? ఏడాది కాలంగా ఏ ఒక్క పంటకు మద్దతు ధర ఇవ్వడం లేదు. చక్కెర ఫ్యాక్టరీలను ఎప్పుడు ఓపెన్ చేస్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా రేషన్ కార్డులు ఇవ్వలేదు. ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి రేషన్ బియ్యం పంపిణీ చేయాల్సిందే. తక్షణమే రేషన్ కార్డులు మంజూరు చేయాలని కవిత డిమాండ్ చేశారు. తెలంగాణకు తలమానికం మెదక్ చర్చి. బీఆర్ఎస్ పార్టీకి, కేసీఆర్‌కు క్రైస్తవులకు పేగుబంధం ఉంది. తెలంగాణ కోసం ప్రార్థన చేయని చర్చి లేదు. మత సహనానికి నిదర్శనం మెదక్. మెదక్ జిల్లాను కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేశారు. కేసీఆర్ గోదావరి జలాలతో సింగూరును నింపారు. మెదక్‌కు నీళ్లు వచ్చే కాళేశ్వరం ప్యాకేజీ 19 పనులను ప్రభుత్వం నిలిపివేడయం దారుణం. కేసీఆర్‌పై కోపాన్ని మెదక్ ప్రజలపై తీర్చుకుంటే ఏమొస్తుంది..? కాళేశ్వరం ప్యాకేజీ 19 పనులను కొనసాగించాలి అని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.

# తనపై అక్రమంగా కేసు పెట్టి జైలుకు పంపారు

## పైశాచిక ఆనందం పొందుతున్న రేవంత్ : నరేందర్‌రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 25: కావాలనే సీఎం రేవంత్‌రెడ్డి తనపై అక్రమంగా కేసు పెట్టి జైలుకు పంపించారని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి విమర్శించారు. లగచర్ల దాడి ఘటనలో తనపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించారని మండిపడ్డారు. 37 రోజులు జైల్లో పెట్టి రేవంత్ రెడ్డి పైశాచిక ఆనందం పొందారని అన్నారు. లగచర్ల ఘటనలో కేటీఆర్‌ను కూడా ఇరికించే ప్రయత్నం చేశారని పట్నం నరేందర్ రెడ్డి మండిపడ్డారు. ఓట్లు వేసి గెలిపించిన రైతులకు బేడీలు వేసిన ఘనత రేవంత్ రెడ్డిదే అని ధ్వజమెత్తారు. ప్రశ్నించే గొంతుకలపై అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శి ంచారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టిపెట్టాలని రేవం త్ రెడ్డికి సూచి ంచారు. రైతుబంధుపై పెద్ద పెద్ద మాటలు చెప్పి మాట తప్పారని రేవంత్ రెడ్డిని పట్నం నరేందర్ రెడ్డి విమర్శించారు. అల్లు అర్జున్ అంశంపై గంటసేపు అసెంబ్లీలో రేవంత్ రెడ్డి మాట్లా డారని పేర్కొన్నారు. కానీ రైతుల సమస్యలపై మాట్లాడ మంటే సభను పక్కదోవ పట్టించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి నోటీసులు

హైదరాబాద్, డిసెంబర్ 25: హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి బంజారాహిల్స్ పోలీసులు నోటిసులు ఇచ్చారు. గురువారం ఉదయం 10 గంటలకు విచారణకు రావాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. బంజారాహిల్స్ సీఐ విధులకు ఆటంకం కలిగించారనే కేసులో విచారణకు హాజరుకావాలని ఈ నోటీసులిచ్చారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై 4న బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశా రు. ఆయనతో పాటు 20మంది అనుచరులపై సైతం కేసు నమో దైంది. విధులను అడ్డగించడంతో పాటు బెదిరింపులకు దిగారని ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే, సీఎం రేవంత్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ ఐజీ శివధర్‌రెడ్డి కలిసి తన ఫోన్‌ని ట్యాప్ చేస్తున్నారని.. వీరిద్దరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఫిర్యాదు చేసేందుకు ఈ నెల 4వ తేదీన పాడి కౌశిక్ రెడ్డి పీఎస్‌కి వెళ్లారు. బంజారాహిల్స్ ఏసీపీకి ఉదయం ఫోన్ చేస్తే మధ్యాహ్నం 3 గంటలకు రమ్మన్నారని.. తాను స్టేషన్‌కు వెళ్లేకన్నా ముందే ఏసీపీ వెళ్లిపోయారని.. సీఐ సైతం వెళ్లిపో యేందుకు ప్రయత్నిస్తే తనతో పార్టీ కార్యకర్తలు ప్రశ్నించానని పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. తాను ఎమ్మెల్యే అనే గౌరవం లేకుండా సీఐ ప్రవర్తించారని.. డీజీపీ కన్నా ఎక్కువ ప్రోటోకాల్ ఎమ్మెల్యేకు ఉంటుందని .. పదవులు లేని సీఎం సోదరులకు పో లీసులు వంగి వంగి దండాలు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మాది పేదల ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

నిధులు విడుదల చేసిందన్నారు. అలాగే మెదక్ చర్చితో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా రేవంత్ గుర్తుచేశారు. శతాబ్ది ఉత్సవాలు, భక్తులతో క్రిస్మస్ జరుపుకోవాలనే ఇక్కడకు వచ్చానని తెలిపారు. తమది పేదల ప్రభుత్వమని.. పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకంలో దళితులు, గిరిజనులకు మేలు జరుగుతోందన్నారు. మెదక్ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశు ద్ధితో కృషి చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. క్రిస్మస్ వేడుకల్లో సీఎం రేవంత్‌తో పాటు మంత్రులు పొంగులేటి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ పాల్గొన్నారు.కాగా.. మెదక్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుగా పాపన్నపేట మండలంలోని ఏడుపాయల వనదుర్గామాత అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో సీఎం ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు. సీఎం వెంట మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ రఘునందన్ రావు తదితరులు వన దుర్గాదేవిని దర్శించుకున్నారు. ఉదయం బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో మెదక్ చేరుకున్న సీఎం రేవంత్.. అక్కడ ఏడుపాయల వనదుర్గా భవాని ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మెదక్ చర్చికి చేరుకున్నారు. అక్కడ చర్చి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్ రెడ్డి.. ఆపై అక్కడ నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.

# క్రిస్మస్‌తో శాంతి, సౌభ్రాతృత్వం, సహనం

● తోటివారిని ప్రేమించండి.. తోటి వారికి ఉపకారం చేయండి : మాజీ మంత్రి హరీశ్‌రావు




/సిద్ధిపేట, డిసెంబర్ 25: ఏసుక్రీస్తు ప్రబోధించిన ప్రేమ, కరుణ, శాంతి ఇతరుల పట్ల చూపించాలని మాజీ మంత్రి హరీశ్‌రావు కోరారు. సిద్దిపేటలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏసు క్రీస్తు జన్మించిన డిసెంబర్ మాసం వచ్చిందంటే క్రైస్తవులందరికీ సంతోషంగా ఉంటుందని అన్నారు. ఈ క్రిస్మస్ మనందరికీ శాంతిని, సౌభ్రాతృత్వాన్ని, సహనాన్ని, క్షమాగుణాన్ని నేర్పుతుందని పేర్కొన్నారు. ఎదుటివారి పట్ల జాలి, దయ, క్షమాగుణం కలిగి ఉండాలని ఏసుక్రీస్తు ప్రబోధించారని హరీశ్‌రావు అన్నారు. తోటివారిని ప్రేమించండి.. తోటి వారికి ఉపకారం చేయండి.. పది మందికి సహాయం చేసినపుడే నీ జన్మ ధన్యమవుతుందని ప్రభువు చెప్పారని తెలిపారు. తనను శిలువ వేసిన వారిని, తనను నానా మాటలు అన్నవారిని కూడా క్షమించండి అన్న గొప్ప దయామయుడు ఏసు క్రీస్తు అని కొనియాడారు. అందుకే ఏసుక్రీస్తు గొప్పతనాన్ని ప్రపంచమంతా గుర్తించిందని అన్నారు. దేశంలో క్రిస్మస్ పండుగను రాష్ట్ర పండుగగా జరిపిన ఒకే ఒక ముఖ్యమంత్రి కేసీఆర్ అని హరీశ్‌రావు కొనియాడారు. క్రిస్మస్ తెల్లవారి బాక్సింగ్ డే రోజు కూడా కేసీఆర్ సెలవుగా ప్రకటించారని గుర్తుచేశారు. బతుకమ్మ పండుగకు హిందువులు, రంజాన్ పండుగకు ముస్లింలు, క్రిస్మస్ పండుగకు క్రైస్తవులు కొత్త బట్టలతో ఉండాలని కేసీఆర్ పదేళ్లపాటు తోఫాను అందించారని తెలిపారు. కానీ, దురదృష్టవశాత్తు ఇప్పుడున్న ప్రభుత్వం ఆ తోఫాలను కొనసాగించకుండా ఆపేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా మీ అందరి జీవితాల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరియాలని, మీ కోరికలు, కలలన్నీ నిజం కావాలని ఆకాంక్షిస్తున్నానని హరీశ్‌రావు అన్నారు. మీ భవిష్యత్తు బంగారుమయం కావాలని, ఉజ్వలంగా ఉండాలని ఆ ఏసు ప్రభువును మనసారా ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఏసు ప్రభువు చెప్పిన విషయాలన్నింటినీ మనం జీవితంలో ఆచరించాలన్నారు. అప్పుడే అపుడే ఏసు ప్రభువు పట్ల మనం నిజమైన భక్తి చూపిన వారమవుతామని పేర్కొన్నారు.

# బతికినన్న రోజులు అంబేడ్కర్‌ను అవమానించిన కాంగ్రెస్

● వాజ్‌పేయ్ శతజయంతి వేడుకల్లో కిషన్ రెడ్డి, బండి

/హైదరాబాద్, డిసెంబర్ 25:ప్రజాస్వామ్యంపై మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. అంబేడ్కర్ బతికినన్ని రోజులు ఆయన్ను కాంగ్రెస్ అవమానించిందని అన్నారు. హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో వాజ్‌పేయి శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల్లో పోటీ చేసిన అంబేడ్కర్‌ను కాంగ్రెస్ ఓడించిందని తెలిపారు. మంత్రిగా ఉన్న అంబేడ్కర్‌తో నెహ్రూ రాజీనామా చేయించారని పేర్కొన్నారు.954 నుంచి 88 వరకు నెహ్రూ, ఇందిరాగాంధీ సహా 21 మందికి కాంగ్రెస్ భారతరత్న ఇచ్చిందని.. కానీ అంబేడ్కర్‌ను ఎందుకు విస్మరించిందో సమాధానం చెప్పాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో అంబేడ్కర్ ఫొటో కూడా ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. అంబేడ్కర్ ఆశయాలను అమలు చేస్తున్న పార్టీ బీజేపీ అని కిషన్ రెడ్డి తెలిపారు. అబద్దాలతో ముందుకు వెళ్తున్న పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. దేశ ప్రజల స్ఫూర్తి ప్రదాత వాజ్‌పేయీ అని.. భారత దేశ వైభవాన్ని, నైతిక విలువలకు ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. ఆయన ఎప్పుడూ



పదవులకు ఆశపడకుండా నిస్వార్థంగా పనిచేశారని చెప్పారు. ఒక్క ఓటుతో అధికారం కోల్పోయినా ప్రజా తీర్పు కోరి మళ్లీ అధికారంలోకి వచ్చారని గుర్తుచేశారు. మోదీ ప్రభుత్వం వాజ్‌పేయీ ఆశయాలను తూచా తప్పకుండా అమలు చేస్తుందని చెప్పారు. కుటుంబ రాజకీయాలకు కాంగ్రెస్ తీసుకొచ్చిందని మండిపడ్డారు. ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ నిజస్వరూపాన్ని ప్రజలకు తెలియజేయాలని కార్యకర్తలకు కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. మాజీ ప్రధాని వాజ్‌పేయీ భారత దేశ వైభవాన్ని, నైతిక విలువలను ప్రపంచానికి చాటారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన వాజ్‌పేయీ శత జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. చిత్రపటానికి నివాళి అర్పించిన అనంతరం మాట్లాడారు. వాజ్‌పేయీ పదవులకు ఆశపడకుండా నిస్వార్థంగా పని చేశారని పేర్కొన్నారు. ఒక్క ఓటుతో అధికారం కోల్పోయినా.. ప్రజాతీర్పు కోరి మళ్లీ అధికారంలోకి వచ్చారని కొనియాడారు. అంబేడ్కర్ రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్తున్న పార్టీ భాజపా అన్నారు. అబద్దాలతో ముందుకు వెళ్తున్న పార్టీ కాంగ్రెస్ అని ఎద్దేవా చేశారు. అబద్ధాల్లో ఆ పార్టీకి ఆస్కార్ అవార్డు ఇవ్వవచ్చన్నారు. బడుగు, బలహీనర్గాలు ప్రధాని నరేంద్ర మోదీకి (ఖఓ ఓనీటతి) మద్దతుగా ఉన్నాయని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కమ్యూనిస్టు వేషాన్ని వేసుకొని ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని భాజపా ఎంపీ లక్ష్మణ్ అన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతోందని చెప్పారు. ఆ పార్టీ నేతలు భాజపా, కేంద్ర ప్రభుత్వం మీద విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. దేశానికి వెన్నుపోటు పొడిచి.. మీడియా ముందుకొచ్చి మొసలి కన్నీరు కారుస్తానంటే ఎవరు నమ్మరని ఎద్దేవా చేశారు. సైనికులను కూడా కాంగ్రెస్ పార్టీ అవహేళన చేసి మాట్లాడుతోందని మండిపడ్డారు.

# రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి : శ్రీనివాస్‌గౌడ్



యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 25: కామారెడ్డి డిక్లరేషన్ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామిని శ్రీనివాస్ గౌడ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రైతు బంధు అమలుపై స్పష్టమైన హామీని నిలబెట్టుకోవాలి. యాదాద్రికి రాగానే రైతు బంధు హామీ గుర్తుకువస్తుంది. గ్రామాల వారిగా కలెక్టర్ నుంచి పూర్తి స్థాయి నివేదిక తీసుకురావాలి. జనాభా ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్ అమలు చేయాలి. అప్పుడే ఎన్నికలకు వెళ్ళాలి. న్యాయ పరమైన చిక్కులకు ప్రభుత్వమే బాధ్యత వ్యవహరించాలి. రూపాయి ఖర్చు లేని హామీ రిజర్వేషన్ అమలు చేయాలి అని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని మన్యంకొండ వద్ద రోప్ వే, సకల వసతులు కల్పించడంలో ప్రభుత్వం చొరవ చూపాలి. టెంపుల్ సిటీలో 200 ఎకరాలు గటంలోనే కేటాయించాం. టూరిజం డెవలప్‌మెంట్ అథారిటీ కింద రూ. 2 కోట్లు కేటాయించాం.

# బీజేపీ పార్టీ నేతల బుర్రలు పనిచేయడం లేదు : రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్

న్యూఢిల్లీ, డిసెంబర్ 25: భారతీయ జనతా పార్టీపై ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్ తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీకి పిచ్చిపట్టిందని, ఆ పార్టీ నేతల బుర్రలు పనిచేయడం లేదని ఫైరయ్యారు. 'మహిళా సమ్మాన్ యోజన ' పథకం అమలులో లేదని, ఇకముందు కూడా అమలు చేయబోవడం లేదని ఢిల్లీకి చెందిన మహిళాశిశు సంక్షేమ శాఖ మంగళవారం ఒక పబ్లిక్ నోటీస్‌ను విడుదల చేసింది. దీనిపై బీజేపీ విమర్శలు గుప్పిస్తుండటంతో సంజయ్ సింగ్ స్పందించారు. బీజేపీ ఒక అబద్ధాలకోరు పార్టీ అని, ఆ పార్టీ పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నదని ఆప్ నేత మండిపడ్డారు. బీజేపీ నేతల ఒత్తిడికి తలొగ్గి, ప్రభుత్వాన్ని బదనాం చేసేలా పబ్లిక్



నోటీస్ విడుదల చేసిన అధికారులపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఢిల్లీ ప్రజలు బీజేపీ నేతల తప్పుడు ప్రచారాలను నమ్మబోరని చెప్పారు. కేజ్రీవాల్ సీఎంగా ఉన్నప్పుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారని, బీజేపీ మాత్రం కేంద్రంలో ఒక్క హామీని కూడా నిలబెట్టుకోలేదని విమర్శించారు. 'బీజేపీకి పిచ్చిపట్టింది. బీజేపీ నేతల మెదళ్లు పనిచేయడంలేదు. బీజేపీ నేతల ఒత్తడికి తలొగ్గి తప్పుడు పబ్లిక్ నోటీస్ రిలీజ్ చేసిన అధికారులపై చర్యలు తీసుకుంటాం. కేజ్రీవాల్ ఢిల్లీ సీఎంగా.. ఉచిత విద్యుత్, ఉచిత తాగునీరు, ఉచిత విద్య, ఉచిత వైద్యం అందుబాటులోకి తెచ్చారు. కేజ్రీవాల్ ఇచ్చిన హామీ మేరకు మహిళా సమ్మాన్ యోజన పథకం కూడా అమల్లోకి వస్తుంది. ఈ పథకం కేవలం హామీ కాదు. ఒక గ్యారంటీ' అని చెప్పారు. 'భారతీయ ఝూటా పార్టీ (బీజేపీని ఉద్దేశించి) ఎన్నికల్లో ఎన్నో హామీలు ఇచ్చింది.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు





**:హైదరాబాద్ :** క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఫాస్టర్ శ్యామల్, పరిమళ శ్యామల్ అధ్యర్యంలో ఘనంగా క్రస్మస్ వేడుకలు జరుపుకోన్నారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఫాస్టర్ శ్యామల్, పరుమల శ్యామల్ మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. స్థానిక ఉండే విచ్చేసిన క్రైస్తవ సోదరులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.
కార్యక్రమంలో ఫాస్టర్ శ్యామల్, పరిమళ శ్యామల్, లక్ష్మి, విజయ, నందిని,కుమారి, రాణి, ప్రభాకర్, శ్రీను,సంగీత,లక్కీ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పిలదేల్ఫియా చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**తూప్రాన్, డిసెంబర్ 25,** ప్రేమ,కరుణ,దయ,జాలి, శాంతి, సౌభాగ్యాలను అందించి సమస్త మానవాళిలో ఆనందం నింపిన క్రిస్తు అందరికీ ఆదర్శప్రాయం అని అందుకే ఏసు ప్రభువు మీ కొరకు పుట్టియున్నాడని తూప్రాన్ మున్సిపల్ కౌన్సిలర్ దుర్గారెడ్డి అన్నారు. బుధవారం పోతరాజుపల్లి పిలదేల్ఫియా చర్చి లో జరిగిన క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్ మాట్లాడుతూ యెహోవా నీతి మంతులను, నిజాయితీ పరులను ఎల్లవేళలా కాపాడుతూ ఆశీర్వదించి వెన్నంటి ఉండి కాపాడుతాడని తెలిపారు. ఏసు పుట్టింది నీ కోసమే. ఏసు చనిపోయింది కూడా నీ కోసమే.. తిరిగి లేచింది నీ కోసమే.. త్వరలో రాబోతుంది కూడా నీ కోసమే... అని ఉద్ఘాటించారు. సాటి మానవుల పట్ల ప్రేమ కరుణ, దయ చూపాలని ప్రపంచానికి శాంతి సందేశం ఇచ్చిన ఏసు క్రీస్తు జన్మదినం సందర్భంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం చాలా అదృష్టం అన్నారు. ఈ లోకం ప్రేమ హృదయాన్ని గాయ పరుస్తుంది, కానీ ఏసాయ్య మాత్రం ప్రేమతో గాయపడిన హృదయాన్ని బాగుచేస్తాడని, దేవుని ఆదరణ ఎంత గొప్పదో అర్థం అవుతుందన్నారు. అందరికీ తండ్రి అయిన దేవుడు ఒక్కడే ఆయన నీలో.. నాలో.. అందరిలోనా వ్యాపించి ఉన్నాడని అన్నారు. విశ్వమానవాలికి ప్రేమ తత్వంతో వెలుగు పంచిన కరుణామయుడు ఏసు క్రీస్తు జన్మదినం సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం షఫర్డ్ స్వచ్ఛంధ సంస్థ అధినేత రొయ్యూరు సురేష్ అందజేసిన క్యాడ్బరీస్ చాకో కుకీస్ బిస్కెట్లు పంపిణీ చేశారు. అలాగే మహిళలకు చీరలు, బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కౌన్సిలర్ దుర్గారెడ్డి, భావనీ అంజయ్య యాదవ్ పంతులు, మాజీ వార్డ్ సభ్యులు పరశురామ్, మరియు పెద్దలు గౌరవనీయులు సీనియర్ జర్నలిస్ట్. డాక్టరేట్ జానకి రామ్ గారు, గైనిబైటి భాస్కర్ గౌడ్, చర్చి పాస్టర్ ఎస్ఎన్ బెన్నీ, శ్రీలత, చర్చ్ సభ్యులు. శంకర్, శ్రీను, నర్సింలు, ప్రభాకర్, ప్రవీణ్, డేవిడ్, కుమార్, భూపాల్, సాయి, రమేష్, సుబ్బారావు, శేఖర్, ఏసుదాస్, హొసన్న, యాదగిరి, లక్ష్మణ్, రాజు, నర్సింగ్, ప్రదీప్, అనంతరావు, సాయి, నర్సింలు, మహేష్, నాగేష్, రవి, అనంతరాం, హొసన్నా, పరమేశ్, ప్రవీణ్, నాగేష్, సత్తన్న, జాషువా సునీల్, భూపాల్, వినయ్, సుబ్బారావు, విజయ్ కుమార్, సామ్యూల్, డబ్బ నాగరాజు యాదవ్, మల్లిఖార్జున్ గౌడ్, బాలయ్య, గడ్డం ప్రశాంత్ కుమార్, తోపాటు క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి కరాటే పోటీల్లో సిద్ధార్థ విద్యార్థుల ప్రతిభ



**రావులపాలెం:** కాకినాడ జిల్లా కాకినాడ ద్రోణ బ్యాట్మెంటేషన్ ఇండోర్ స్టేడియంలో జరిగిన నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో రావులపాలెం సిద్ధార్థ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరచినట్లు ప్రిన్సిపాల్ ఆశీర్వాదం తెలిపారు. కటాస్ బి విభాగంలో శ్రీయాద్రి శివశంకర్ గోల్డ్ మెడల్, పడాల గణేష్ సాయి పవన్ రెడ్డి సిల్వర్ మెడల్, ఏ విభాగంలో యాంద్ర తేజశ్రీ వెంకట కృష్ణారెడ్డి బ్రాంజ్ మెడల్, సి విభాగంలో తలారి తేజ విష్ణ రూప గోల్డ్ మెడల్, బి విభాగం బొరుసు దివాకర్ సిల్వర్ మెడల్, సి విభాగంలో ఎలమర్తి కార్తికేయ సిల్వర్ మెడల్, గుబ్బల అనిల్ వంశీ బ్రాంజ్ మెడల్, డి విభాగంలో కర్రి లీలా శ్రీ ప్రణీత్ రెడ్డి గోల్డ్ మెడల్, గర్ల్స్ ఏ విభాగంలో వాసంశెట్టి దీపిక గోల్డ్ మెడల్, సీ విభాగము సత్తి విజయసాయిరెడ్డి సిల్వర్ మెడల్, బొటనవెల్లి యుగల శ్రీ సాయి బ్రాండ్ మెడల్, కర్రి పూర్ణేష్ రెడ్డి సిల్వర్ మెడల్స్ సాధించినట్లు స్కూల్ కరాటే కోచ్ టి వెంకటలక్ష్మి తెలిపారు. ఈ సంధర్భంగా విద్యార్థులను స్కూలు యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అభినందించారు

# ఏసుక్రీస్తు నిర్మింపజేసిన ఆసియాలోనే అతిపెద్ద, అద్భుతమైన చర్చి మన తెలంగాణాలో..!!



ఆసియా ఖండంలోనే అరుదైన విశేషాలతో అతిపెద్ద చర్చిగా పేరుగాంచిన, ప్రపంచంలోనే రెండో అతి పెద్ద చర్చిగా గుర్తింపు పొందిన చర్చి క్రీస్తు జ్యోతి చర్చి.
ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కరుణాపురంలో ఉన్న క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరం యొక్క విశేషాలను తెలుసుకుందాం వన్ ఇండియా తెలుగు ఎక్స్‌క్లూజివ్ కథనంలో

ఆసియా ఖండంలోనే అద్భుత నిర్మాణం

**వరంగల్ :** శివారులో కరుణాపురంలో మొత్తం 22 ఎకరాల సువిశాల ప్రాంగణంలో 9 ఎకరాల స్థలంలో క్రీస్తుజ్యోతి ప్రార్థన మందిరం నిర్మితమైంది. ఆసియా ఖండంలోనే అతిపెద్ద చర్చిగా అత్యంత విశేషాలు ఉన్న చర్చిగా దీనికి పేరు ఉంది. 2016 జూన్ 11వ తేదీన రేకులతో నిర్మించాలని భావించి మొదలుపెట్టిన ఈ చర్చి ఎవరు ఊహించని విధంగా అద్భుత నిర్మాణంగా మారింది. చర్చి నిర్మాణానికి 150 కోట్ల రూపాయలను నిర్వాహకులు ఖర్చు చేశారు.

150 కోట్లతో అద్భుత నిర్మాణం.. యూఎస్ నుండి డూమ్

మొత్తం లక్ష 50 వేల చదరపు అడుగుల సువిశాల విస్తీర్ణంతో 240అడుగుల వెడల్పు 240అడుగుల ఎత్తుతో ఈ చర్చిని నిర్మించారు. ఒకేసారి ఇందులో 30వేల మంది భక్తులు ప్రార్థనలు చేసుకునేలా నిర్మాణం చేశారు. ఈ చర్చి నిర్మాణానికి ఇతర దేశాల నుంచి మెటీరియల్ తెప్పించారు. చర్చి లోపల పై భాగంలో అమర్చిన అల్యూమినియం గోపురం స్టార్ ఆకారంలో చాలా ప్రత్యేకంగా కనిపిస్తుంది. ఈ డోమ్ అమెరికా నుండి తెప్పించారు.

ఫ్రాన్స్ నుంచి నెక్సో సౌండ్ సిస్టం

ఇక ఈ చర్చిలో ఫ్రాన్స్ నుంచి నెక్సో సౌండ్ సిస్టం ను ఏర్పాటు చేశారు. మందిరం లోపల అంతట రీ సౌండ్ రాకుండా సౌండ్ ప్రూఫ్ మెటీరియల్ ను వినియోగించారు. ఇక్కడికి వచ్చే భక్తుల కోసం హెలికాప్టర్ పంక తరహాలో భారీ ఫ్యాన్ లను ఏర్పాటు చేశారు. అంతేకాదు ఈ ప్రార్థన మందిరం లోపల వియత్నాం నుంచి తెచ్చిన మార్బుల్స్ వేశారు. పిల్లర్స్ నిర్మాణంలో హాలెండ్ టెక్నాలజీని వినియోగించారు.

వజ్రాలు,ముత్యాల వినియోగం.. దీప స్తంభాలు ప్రత్యేకం

చర్చి భవనం చుట్టూ ఏసుక్రీస్తు జన్మ వృత్తాంతాన్ని బైబిల్ లోని అనేక ఘట్టాలను తెలియజేసేలా అద్దాల చిత్రాలను రూపొందించారు. ఇక ఈ ప్రార్థన మందిరంలో చుట్టూ ఏర్పాటు చేసిన దీప స్థంబాలు వేటికవే ప్రత్యేకం. దీని నిర్మాణంలో జెరూసలేం నుంచి తెచ్చిన మట్టిని వినియోగించారు. భవన నిర్మాణానికి ముందు శంకుస్థాపనలో వజ్రాలను వేశారు. లోపల ముత్యాలతో పొదిగిన బైబిల్ లోని రూపాలు ఉన్నాయి.

16 వందల ఏళ్ళనాటి ఆలివ్ చెట్లు

ఈ ప్రార్థన మందిరం ఇంత అద్భుతంగా రూపుదిద్దుకోవడంలో ఫాదర్ పాల్సన్ రాజ్ కీలక భూమిక పోషించారు. ఫాదర్ పాల్సన్ రాజ్ సాక్షాత్తు ఏసుక్రీస్తు తాము ఎవరు ఊహించని విధంగా ఈ చర్చి నిర్మాణానికి దోహదం చేశారని ప్రపంచంలోనే గుర్తింపు పొందే విధంగా చర్చి నిర్మాణం వెనుక ఈ అద్భుతమైన కళా సంపద సృష్టి వెనుక ఏసుక్రీస్తు ఉన్నాడని చెబుతున్నారు. 1600సంవత్సరాల నాటి ఇజ్రాయిల్ దేశంలోని ఆలివ్ చెట్లను ఇక్కడ పెంచుతున్నారు.

ఏడేళ్ళ పాటు నిర్మాణం

దాదాపు ఏడు సంవత్సరాల పాటు ఈ ప్రార్థనా మందిరానికి వచ్చే క్రీస్తు విశ్వాసకుల సహకారంతో ఇది నిర్మాణం జరిగింది. ప్రతిరోజు దాదాపు 200 మంది క్రీస్తుపై విశ్వాసంతో ఈ మందిరాన్ని నిర్మించడానికి పనిచేశారు. ఇన్ని విశేషాలు ఉన్న క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరానికి అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు కూడా వచ్చాయి. క్రైస్తవుల కోసం ఇంత గొప్ప ఆధ్యాత్మిక కేంద్రం ఇక్కడ ఏర్పాటు కావడంతో దేశ విదేశాల నుండి ప్రముఖులు వస్తున్నారు.

ఆకట్టుకుంటున్న క్రీస్తు జ్యోతి ప్రార్థనా మందిరం

క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఏసుక్రీస్తు జన్మను తెలియజేసేలా పశువుల పాకలో ఏర్పాటు చేసిన బాల యేసు పుట్టుక ఘట్టం ప్రస్తుతం ఇక్కడికి వచ్చే ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటుంది. ఇందులో ఏర్పాటు చేసిన విగ్రహాలను ఈజిప్ట్ నుంచి తెప్పించారు. యూఎస్, ఫ్రాన్స్, జపాన్, చైనా, హాలండ్, ఇజ్రాయిల్, వియత్నాం, ఇలా అనేక ప్రాంతాల నుంచి తీసుకువచ్చిన నిర్మాణ సామాగ్రి తో, విదేశీ టెక్నాలజీతో ఈ ప్రార్థనా మందిరం సర్వాంగ సుందరంగా ఆకట్టుకుంటుంది.

# కాణిపాకం,శ్రీపురం, కంచికి ప్రత్యేక బస్సులు

**-ప్రారంభించిన తిరుపతి డిఎం బాలాజి**



**తిరుపతి,డిసెంబర్ 25 (న్యూస్9 ప్రతినిధి)**ధనుర్మాసాన్ని పురస్కరించుకుని, జిల్లాలోని వివిధ పుణ్యక్షేత్రాల సందర్శన కోసం భక్తులకు తిరుపతి డిపో ప్రత్యేక కార్యక్రమం రూపొందించింది. ఈ"ధనుర్మాస ప్రత్యేక బస్సు యాత్ర"కార్యక్రమంలో భాగంగా భక్తుల కోరిక మేరకు తిరుపతి నుండి ప్రముఖ పుణ్యక్షేత్రాలైన కాణిపాకం,శ్రీపురం, కంచికి 2 సూపర్ లగ్జరీ బస్సులను తిరుపతి డిపో మేనేజర్ టి.బాలాజి సోమవారం ఉదయం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇదేవిధంగా ఆసక్తి గల భక్తులు అలాగే యాత్రికులు వారు కోరుకున్న విధంగా వివిధ శుభకార్యాలకు, విహారయాత్రలకు,దైవ క్షేత్రాల సందర్శనకు వెళ్లాలనుకునే వారు బృందాలుగా వచ్చి సంప్రదిస్తే..తగిన విధంగా బస్సులు ఏర్పాటు చేయడానికి తిరుపతి డిపో సిద్ధంగా ఉందని అన్నారు.ఆసక్తి కలిగి యాత్ర వల్ల తలచిన వారు 9440983564/7382881507 (బస్ స్టేషన్ సూపర్వైజర్) నెంబర్ ను సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సౌకర్యాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా డిపో మేనేజర్ బాలాజి కోరారు.ఈ బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో తిరుపతి డిపో పర్యవేక్షక సిబ్బంది, డ్రైవర్లు,యాత్రికులు పాల్గొన్నారు.

# 27,28 తేదీలలో "బంజారా జన్ సంఘ్" ఆధ్వర్యంలో..సాంస్కృతిక కార్యక్రమాలు

-మూడే హరి చౌహన్ నాయక్ వెల్లడి

**తిరుపతి,డిసెంబర్ 25 (న్యూస్9 ప్రతినిధి)**

ఈ నెల 27,28 తేదీలలో (శుక్ర,శనివారం) రెండు రోజులపాటు స్థానిక శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం లోని శ్రీనివాసా ఆడిటోరియం నందు బంజారా జన్ సంఘ్ సొసైటీ ఆర్గనైజేషన్ 7వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ గిరిజన సాంస్కృతిక కార్యక్రమాలను ఉదయం 10 నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు "బంజారా జన్ సంఘ్"వ్యవస్థాపక అధ్యక్షుడు మూడే హరి చౌహన్ నాయక్ తెలిపారు.ఈ మేరకు బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్యక్రమానికి చెందిన గోడపత్రికలను సంఘ్ సభ్యులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..తమ బృందం ఆధ్వర్యంలో రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా బంజారాల తరపున శ్రీ వెంకటేశ్వర స్వామి యొక్క సాంస్కృతిక కార్యక్రమాలు



నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో భాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామి పద్య నాటకాలతో పాటు భక్తి భావ భరితమైన కళలను తెలియజేస్తూ, జాతీయస్థాయి భక్తి భావభరితమైన పౌరాణిక నాటకాలు,సందేశాత్మక సాంఘిక నాటికలు, వెంకటేశ్వర స్వామి కీర్తనలు,అన్నమయ్య కీర్తనలు,తరిగొండ వెంగమాంబ జీవిత చరిత్ర అలాగే హదీరాం బాబాజీ యొక్క పాచికల ఉపన్యాసం, భరతనాట్యం, కూచిపూడి,గిరిజన నృత్యం,కొండరెట్ల సంస్కృతి తదితర కార్యక్రమాలు ఈ రెండు రోజులపాటు నిర్వహిస్తామని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో 108 మంది కళాకారులు, రాష్ట్ర క్యాబినెట్ లోని నలుగురు మంత్రులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని అన్నారు. అదేవిధంగా తిరుపతి, చిత్తూరు జిల్లాల కలెక్టర్లు, కల్చరల్ అండ్ సినిమా ఆటోగ్రాఫి మంత్రి కందుల దుర్గేష్, కల్చరల్ కమిషన్ చైర్మన్ తేజస్విని, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు,చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి,పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, పెద్ద సంఖ్యలో కళాకారులు, రాష్ట్రస్థాయి గిరిజన నాయకులు పాల్గొంటారని తెలిపారు. కావున ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని బంజారా కులస్తులందరూ ఈ రెండు రోజుల కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు.

# శ్రీవారి భక్తులను మోసం చేసిన గత వైసీపీ ప్రభుత్వం!

**-టీటీడీ కాటేజీల డిపాజిట్లు జగన్ అండ్ కో హుండి లోకి వేసారా?**
**-జనసేన తిరుపతి నియోజకవర్గ ఇంచార్జ్ కిరణ్ రాయల్ ఆరోపణ**



**తిరుపతి,డిసెంబర్ 25 (న్యూస్9 ప్రతినిధి)**గత వైసీపీ పాలనలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల కాటేజీలలో గదుల కోసం భక్తులు డిపాజిట్లు చేసిన సొమ్ము జగన్ అండ్ కో కు చేరిందని జనసేన తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ కిరణ్ రాయల్ ఆరోపణలు చేశారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..టిటిడిలో ఇంకా పూర్తి ప్రక్షాళన జరగాల్సి ఉందన్నారు. గతంలో ఈ దోపిడీపై ప్రశ్నించిన పాపానికి నాపై కేసులు పెట్టారన్నారు. భక్తులు చేసిన డిపాజిట్లు ఎప్పటికైనా అకౌంట్లోకి వస్తాయని భ్రమ పడతారన్నారు.కానీ ఈ డబ్బు వైసీపీ ఖాతాలోకి వెళ్లిందని శ్రీవారి భక్తులకు తెలియదన్నారు.చివరికి శ్రీవారి హుండీలో వేసాం అనుకుంటారని, డిపాజిట్లు చేసిన భక్తులు తరలివచ్చి ఈ దోపిడీ బాగోతాన్ని బహిర్గతం చేయాలని కోరారు. టీటీడీలో వైసీపీ తిమింగళాలు ఇంకా ఉన్నాయన్నారు. అనంతరం వైకుంఠ ఏకాదశి స్థానిక భక్తులకు దర్శనం గురించి మాట్లాడుతూ..తాము కోరినట్లు భక్తులకు టాయిలెట్స్ ఏర్పాటు చేస్తున్నట్లు ఈ పాలక మండలి సమావేశంలో నిర్ణయించారని, అదేవిధంగా స్థానికలకు దర్శన భాగ్యం కల్పించడం ఆనందదాయకమన్నారు. ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ బిఆర్. నాయుడుకు పాలకమండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలియజే చేశారు.ఈ మీడియా సమావేశంలో జన సైనికులు సుమన్ బాబు,మనోజ్, హేమంత్,కిషోర్,సాయి దేవ్,ఆది,సుమంత్, సుధాకర్,ముని పాల్గొన్నారు.



# న్యూ ఇయర్ వేడుకలకు డీజే సౌండ్లు వాడకూడదు ఎస్సై బి చందర్

**వర్ధన్నపేట, డిసెంబర్ 25 (న్యూస్9)** న్యూ ఇయర్ వేడుకలలో డీజేలు వాడకూడదని వర్ధన్నపేట ఎస్సై బి చందర్ హెచ్చరించారు. పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.2025 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఏలాంటి డీజే సౌండ్ లు పెట్టవద్దని, మద్యం సేవించి రోడ్లపై శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా పాల్పడవద్దని సూచించారు. న్యూ ఇయర్ వేడుకల పేరుతో హద్దులు దాటితే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వర్ధన్నపేట, డిసెంబర్ 25 (న్యూస్ 9)** క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకోని పర్వతగిరి మండల పరిధిలోని ఏనుగల్లు గ్రామ సమీపంలోని బెరచా బాపిస్ట్ చర్చిలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.అనంతరం ఏనుగల్లు గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకురాలు తొర్రి పద్మ - కుమారస్వామి పేద క్రైస్తవులకు చీరలను పంపిణీ చేసే కార్యక్రమం ఏర్పాటు చేయగా ప్రారంభించి పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.క్రైస్తవ సోదర సోదరీమణులకు ఆ ఏసుక్రీస్తు కరుణ, ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం.. ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలు. తద్వారా, మానవాళిని సత్యపథం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గనిర్దేశం చేశారన్నారు..వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పాస్టర్ల కుటుంబాలకు నా సొంత నిధులతో సుమారు 700 మందికి బట్టల పంపిణీ చేశానన్నారు.నా నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగుల కోసం అంబేద్కర్ ఈ క్లాసెస్ అనే ఆప్ యాప్ ద్వారా ఆన్లైన్ లో విద్యార్థి విద్యార్థులకు కోచింగ్ ఇప్పించామన్నారు. ప్రతి ఒక్క నిరుద్యోగి ఈ యొక్క గొప్ప అవకాశాన్ని సద్వినియోగం పరుచుకోవాలన్నారు.దుర్మార్గం నుంచి సన్మార్గానికి, అమానుషత్వం నుంచి మానవత్వానికి, చెడు నుంచి మంచికి, దురాశ నుంచి దాతృత్వం, త్యాగాలకు జీసస్ బాటలు వేశాన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జటోత్ శ్రీనివాస్, చౌటపల్లి పిఎసిఎస్ చైర్మన్ గొర్రె దేవేందర్, మండల మహిళ అధ్యక్షురాలు మాసాని సువర్ణ, జిల్లా కాంగ్రెస్ నాయకురాలు తొలి పద్మ - కుమారస్వామి, పాస్టర్ డేవిడ్, మాసాని రవి, భాస్కర్, తో పాటు దైవజనులు దైవ సేవకులు తదితరులు పాల్గొన్నారు....



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఏపీ ఇంటర్ విద్యార్థులకు ఇదే చివరి అవకాశం

**అమరావతి :** ఏపీలో ఇంటర్‌చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం మరోసారి గడువును పొడిగించింది. ఇక గడువును పొడిగించేది లేదని స్పష్టం చేసింది. 2024-25 విద్యా సంవత్సరానికి గాను వచ్చే ఏడాది మార్చి నెలలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యేందుకు పరీక్ష ఫీజు తేదీని డిసెంబర్ 24 ఆఖరు గడువని స్పష్టం చేసింది.ఫీజు గడువు ముగియడంతో ఈనెల 31 వరకు తత్కాల్ పథకం కింద ఫీజు చెల్లించవచ్చని ఇంటర్మీడియట్ విద్యా మండలి కార్యదర్శి కృతికాశుక్లా తెలిపారు. గతంలో ఫీజు చెల్లించలేకపోయిన వారు అపరాధ రుసుముతో కలిపి ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు విడివిడిగా రూ. 3 వేల చొప్పున చెల్లించాలని ఆమె సూచించారు. పరీక్షఫీజుకు సంబంధించి భవిష్యత్‌లో ఇక ఎలాంటి పొడిగింపు ఉండదని ఆమె స్పష్టం చేశారు.ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం రెగ్యులర్ విద్యార్థులు,ప్రైవేట్ (ఫెయిలైన) విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వచ్చే ఏడాది మార్చి 1 నుంచి 19వ తేదీ వరకు ఇంటర్ ఫస్ట్ ఇయర్, మార్చి 3 నుంచి 20వ తేదీ వరకు ఇంటర్ సెకండ్ ఇంటర్ పరీక్షలు జరుగనున్నాయి .

## కజికిస్థాన్ విమాన ప్రమాదంలో 42 మంది దుర్మరణం..!



**హైదరాబాద్ :** కజకిస్థాన్‌లో జరిగిన విమాన ప్రమాదంలో 42 మంది మరణించినట్లు అక్కడి అధికారులు వెల్లడించారు. మొత్తం 25 మందిని ప్రాణాలతో బయటికి తీసుకొచ్చినట్లు తెలిపారు. వారిలో 11 ఏళ్ల బాలిక, 16 ఏళ్ల బాలుడు సహా ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయని, వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారని చెప్పారు. ప్రమాదానికి గురైన సమయంలో విమానంలో 62 మంది ప్రయాణికులు, ఐదుగురు సిబ్బంది సహా 67 మంది ఉన్నట్లు అధికారులు తెలియజేశారు.కజకిస్థాన్‌లోని అక్టౌ నగరలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అజర్‌బైజాన్ ఎయిర్‌లైన్స్ చెందిన విమానం అజర్‌బైజాన్‌లోని బాకు నుంచి రష్యాలోని గ్రోజ్నీ వెళ్తుండగా ప్రమాదానికి గురైంది. గ్రోజ్నీలో దట్టమైన పొగమంచు కారణంగా విమానాన్ని 180 కిలోమీటర్ల దూరంలోగల కజకిస్థాన్లోని అక్టౌ విమానాశ్రయానికి మళ్లించారు. అక్టౌ విమానాశ్రయంలో ఎమర్జెన్సీ ల్యాండింగ్‌కు పైలట్ ప్రయత్నించారు. అందుకోసం ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ అనుమతి కోరారు. ఇంతలో విమానం అక్టౌ విమానాశ్రయం పైకి వచ్చి చక్కెర్లు కొడుతూ కుప్పకూలింది. కూలడానికి ముందు విమానం పలుమార్లు కిందకు వచ్చి, పైకి వెళ్లడాన్ని చూస్తుంటే అందులో ఆఖరి నిమిషాల్లో ఏదో సాంకేతిక లోపం తలెత్తినట్లు తెలుస్తోంది. ప్రమాదం జరగగానే కజకిస్థాన్‌కు చెందిన రెస్క్యూ టీమ్స్ ఘటనా ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. విమానం నుంచి 25 మంది ప్రయాణికులను సురక్షితంగా బయటకు తీశారు. వారిలో తీవ్రంగా గాయపడిన ఐదుగురిని చికిత్స నిమిత్తం హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. మరో 42 మంది మృతదేహాలను వెలికితీశారు.

## ఆ పబ్లిక్ నోటీసులు తప్పుడువి.. ఇదంతా బీజేపీ కుట్ర : ఢిల్లీ సీఎం అతిషి




**హైదరాబాద్ :** ఇవాళ పత్రికల్లో వచ్చిన పబ్లిక్ నోటీసులు తప్పుడువని, అదంతా బీజేపీ కుట్ర అని ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి అన్నారు. ఆప్ ప్రభుత్వాన్ని బ్లేమ్ చేయడం కోసం బీజేపీ నేతలు కొంతమంది అధికారులపై ఒత్తిడి తెచ్చి ఆ పబ్లిక్ నోటీస్‌లు వచ్చేలా చేశారని ఆమె ఆరోపించారు. మహిళా సమ్మాన్ యోజన, వృద్ధులకు ఉచిత వైద్యం అందించే సంజీవని యోజన పథకాలను నోటిఫై చేయలేదని ఇవాళ ఢిల్లీ ప్రభుత్వం పబ్లిక్ నోటీస్ రిలీజ్ చేసింది.ఆ నోటీస్ ఢిల్లీలోని అన్ని ప్రధాన పత్రికల్లో అచ్చుయ్యింది. దాంతో ఎన్నికల్లో ఓట్ల కోసం హామీలు ఇచ్చిన కేజ్రీవాల్.. ఇప్పుడు వాటిని తుంగలో తొక్కుతున్నారని, మహిళా సమ్మాన్ యోజన పథకాన్ని నోటిఫై చేయలేదని ఆప్ సర్కారు పబ్లిక్ నోటీస్ ఇవ్వడం ద్వారా ప్రజలకు ఇచ్చిన మాట తప్పిందని బీజేపీ నేతలు విమర్శించారు. ఈ నేపథ్యంలో ఈ అంశంపై ఢిల్లీ సీఎం అతిషి స్పందించారు.'ఇవాళ వార్తా పత్రికల్లో అచ్చుయిన పబ్లిక్ నోటీస్‌లు తప్పుడువి. బీజేపీ నేతల ఒత్తిడి మేరకు ప్రభుత్వంలోని కొందరు అధికారులు ఆ నోటీస్‌లు ఇచ్చారు. ఇదంతా బీజేపీ కుట్ర. ఈ తప్పుడు నోటీస్ ఇచ్చిన అధికారులపై పాలనా యంత్రాంగం, పోలీసులు తగిన చర్యలు తీసుకుంటారు. మహిళా సమ్మాన్ యోజన, సంజీవని యోజన పథకాలు ఇప్పటికే ప్రజా బాహుళ్యంలోకి వెళ్లాయి. వాటిని కచ్చితంగా అమల్లోకి తీసుకొస్తాం' అని సీఎం అతిషి హామీ ఇచ్చారు.

## రూ.26,999కే ఐఫోన్ 15.. ఫ్లిప్‌కార్ట్ బంపర్ ఆఫర్..!

**హైదరాబాద్ :** ఐఫోన్ ఈ పేరు గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. గ్లోబల్ టెక్ దిగ్గజం ఆపిల్ సంస్థకు చెందిన ఐఫోన్లను కొనుగోలు చేయాలని ప్రతి ఒక్కరూ కలలు కంటుంటారు. అయితే, ఆ కలలు అందరికీ నెరవేరవు. అందుకు కారణం సాధారణ ఫోన్లతో పోలిస్తే ఐఫోన్ ధరలు చాలా ఎక్కువగా ఉండడమే. దీంతో కొందరు బెస్ట్ డిస్కౌంట్స్ కోసం ఎదురుచూసి వాటిని సొంతం చేసుకుంటుంటారు. అలాంటి వారికి ఓ గుడ్ న్యూస్. గతేడాది మార్కెట్‌లోకి వచ్చిన ఐఫోన్ 15 పై ప్రముఖ ఈ కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్ ఊహించని డీల్‌ను ప్రకటించింది. రూ.69,990 విలువైన ఈ ఫోన్‌ను రూ.27వేలకే అందిస్తోంది.సాధారణంగా ధర రూ.69,990. ఈ ప్రీమియం డివైజ్ ఇప్పుడు పలు డిస్కౌంట్లు, ఎక్స్ఛేంజ్ ఆఫర్‌లను కలుపుకుని



కేవలం రూ. 26,999కే ఫ్లిప్‌కార్ట్‌లో అందుబాటులో ఉంది. ఎక్స్ఛేంజ్‌లో గరిష్ఠంగా రూ.31,500 వరకు ఆదా చేసుకునే అవకాశాన్ని ఫ్లిప్‌కార్ట్ కల్పించింది. అందుకోసం మనం ఐఫోన్ 14ను ఎక్స్ఛేంజ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇలా చేస్తే ఈ స్మార్ట్‌ఫోన్‌ను రూ. 26,999కే మీ సొంతం చేసు కోవచ్చు. ఎక్స్ఛేంజ్ ఆఫర్ మినహాయింపుతో అయితే గరిష్ఠంగా 16 శాతం తగ్గింపుతో రూ. 58,499కు ఫోన్ లభిస్తోంది.అంతేకాదండోయ్.. దీనిపై ఫ్లిప్‌కార్ట్ 'మినిట్స్' డెలివరీ సేవను కూ డా అందిస్తోంది. ఎంపిక చేసిన ప్రదేశాల్లో కేవలం 14 నిమిషాల్లోనే ఈ ఫోన్‌ను డెలివరీ చేయ నున్నట్లు వెల్లడించింది. అయితే ఇందుకోసం అదనపు ఛార్జీలు వర్తిస్తాయి. ఈ ఆఫర్ డిసెంబర్ 20 నుంచి 25 వరకు మాత్రమే అందుబాటులో ఉంది. నేటితో ఈ ఆఫర్ ముగి యనుంది.ఐఫోన్ 15 గతేడాది (2023) సెప్టెంబర్‌లోలో విడుదలైన విషయం తెలిసిందే. బ్లాక్, బ్లూ, గ్రీన్, పింక్, ఎల్లో రంగుల్లో లభిస్తుందీ ఫోన్. ఐఓఎస్ 17 వర్షన్‌పై పని చేస్తున్న ఐ-ఫోన్ 15 ఫోన్.. ఆపిల్ ఏ16 బయోనిక్ చిప్ కలిగి ఉంటుంది.

## పొట్ట దగ్గరి కొవ్వును మంచులా కరిగించే అద్భుతమైన పానీయాలు ఇవి.. మిస్ చేసుకోకండి..!

**హైదరాబాద్ :** అధిక బరువు సమస్యతో చాలా మంది ఇబ్బందులు పడుతుంటారు. కొందరికి శరీరం అంతా సన్నగానే ఉంటుంది. కానీ పొట్ట మాత్రం లావుగా ఉంటుంది. దీంతో పొట్టను కరిగించుకునేందుకు నానా యాతన పడుతుంటారు. అందులో భాగంగానే అనేక రకాల మార్గాలను పాటిస్తుంటారు. వ్యాయామం చేయడం, డైట్‌ను పాటించడం చేస్తుంటారు. అయినప్పటికీ ఫలితం ఉండడం లేదని వాపోతుంటారు. అయితే పొట్ట దగ్గరి కొవ్వు కరిగి పొట్ట ఫ్లాట్ మారాలన్నా, నడుము నాజూగ్గా కనిపించాలన్నా అందుకు గాను పలు డ్రింక్స్ ఎంతగానో ఉపయోగపడతాయి. వీటిని తయారు చేసేందుకు డబ్బు ఖర్చు చేయాల్సిన పనిలేదు. మన ఇంట్లో ఉండే సహజసిద్ధమైన పదార్థాలతోనే ఈ డ్రింక్స్‌ను తయారు చేయవచ్చు. వీటిని రోజూ ఆహారంలో భాగం చేసుకుంటే శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీంతో పొట్ట దగ్గరి కొవ్వు సులభంగా కరిగిపోతుంది. ఇక ఆ డ్రింక్స్ ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.జీలకర్ర, వాము..అధిక బరువును, పొట్ట దగ్గరి కొవ్వును కరిగించడంలో జీలకర్ర ఎంతగానో పనిచేస్తుంది. జీలకర్రను ఒక టేబుల్ స్పూన్ మోతాదులో తీసుకుని రాత్రిపూట నీటిలో నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయం ఆ నీళ్లను అలాగే మరిగించాలి. తరువాత నీటిని గోరు వెచ్చగా ఉండగానే వడకట్టి తాగేయాలి. పరగడుపునే ఈ పానీయాన్ని తాగాల్సి ఉంటుంది. ఇలా రోజూ చేస్తుంటే కొద్ది రోజులకు కచ్చితంగా మార్పు వస్తుంది. పొట్ట దగ్గరి కొవ్వు కరిగిపోతుంది. జీలకర్ర జీర్ణక్రియను పెంచుతుంది. మెటబాలిజం పెరిగేందుకు



సహాయ పడుతుంది. దీంతో పొట్ట దగ్గరి కొవ్వు కరిగిపోతుంది. కనుక పొట్ట ఫ్లాట్‌గా మారాలని కోరుకునే వారు జీలకర్ర నీళ్లను తాగుతుంటే ఫలితం ఉంటుంది. అలాగే వాము నీళ్లను కూడా ఇదే విధంగా తీసుకోవచ్చు. వాము నీళ్లను తాగడం వల్ల పొట్ట దగ్గరి కొవ్వు కరగడంతోపాటు కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. కొవ్వు కరిగే ప్రక్రియ వేగవంతం అవుతుంది. దీని వల్ల పొట్ట దగ్గరి కొవ్వును సులభంగా కరిగించుకోవచ్చు.గ్రీన్ టీ, తేనె, నిమ్మరసం..గ్రీన్ టీలో తులసి ఆకులను వేసి మరిగించి తాగడం వల్ల పొట్ట దగ్గరి కొవ్వును సులభంగా వేగంగా కరిగించుకోవచ్చు. ఈ డ్రింక్‌లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి మెటబాలిజంను పెంచుతాయి. దీంతో ఒత్తిడి తగ్గుతుంది. కొవ్వు వేగంగా కరుగుతుంది. ముఖ్యంగా పొట్ట దగ్గరి కొవ్వును కరిగించడంలో ఈ పానీయం ఎంతగానో పనిచేస్తుంది. కనుక దీన్ని కూడా రోజూ ఉదయం తాగవచ్చు. అదేవిధంగా ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కాస్త తేనె, నిమ్మరసం కలిపి ఉదయం పరగడుపునే తాగుతున్నా కూడా పొట్ట దగ్గరి కొవ్వును కరిగించుకోవచ్చు. ఈ మిశ్రమం జీర్ణశక్తిని పెంచుతుంది. మెటబాలిజంను వేగవంతం చేస్తుంది. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. పొట్ట దగ్గరి కొవ్వు కరిగిపోతుంది. అయితే గ్యాస్ ట్రబుల్ సమస్య ఉన్నవారు మాత్రం ఈ మిశ్రమాన్ని డాక్టర్ సూచన మేరకు తాగాల్సి ఉంటుంది.పసుపు పాలు, మెంతుల నీళ్లు..రాత్రి పూట నిద్రకు ముందు కొవ్వు తీసిన పాలను గోరు వెచ్చగా చేసి ఒక గ్లాస్ తీసుకుని అందులో పాలను పోసి దాంట్లో పసుపు కలిపి తాగాలి. ఇలా రోజూ తాగుతుంటే పసుపులో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు వాపులను తగ్గిస్తాయి. మెటబాలిజంను పెంచుతాయి. దీంతో మనం రాత్రి నిద్రించి ఉన్నప్పటికీ కొవ్వు కరిగిపోతుంది. ఈ మిశ్రమం కూడా అధిక బరువును తగ్గించేందుకు, పొట్ట దగ్గరి కొవ్వును కరిగించేందుకు అద్భుతంగా పనిచేస్తుంది. అలాగే రాత్రిపూట మెంతులను నీటిలో నానబెట్టి మరుసటి రోజు ఉదయం ఆ నీళ్లను పరగడుపునే తాగుతుండాలి. ఈ నీళ్లను తాగితే కొవ్వు మెటబాలిజం పెరుగుతుంది. అలాగే ఆకలి నియంత్రణలో ఉంటుంది. దీంతో అధిక బరువు తగ్గుతారు. పొట్ట దగ్గరి కొవ్వు సులభంగా కరిగిపోతుంది. ఇలా ఈ పానీయాలను తీసుకోవడం వల్ల పొట్ట దగ్గరి కొవ్వును సులభంగా కరిగించుకోవచ్చు.

## పెరుగుతున్న డిజిటల్ చెల్లింపుల ట్రెండ్.. 33శాతం పెరిగిన యూపీఐ క్యూఆర్ లావాదేవీలు..!

**హైదరాబాద్ :** ఈ ఏడాది సెమీ అర్బన్‌తో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని రిటైల్ షాపుల్లో యూపీఐ క్యూఆర్ లావాదేవీలు 33శాతం పెరిగాయి. దేశంలో డిజిటల్ చెల్లింపుల ట్రెండ్ పెరుగుతుందనడానికి ఇదే నిదర్శనమని పేనియర్‌బై విడుదల చేసిన నివేదిక చెబుతున్నది. వ్యాపార రుణాలు, వ్యక్తిగత బంగారం రుణాలు, ఈ ప్రాంతాల్లో సులభ నిబంధనలపై రివాల్వింగ్ ఇచ్చిన రుణాలతో సహా రుణ ఉత్పత్తుల్లో 297శాతం పెరుగుదల నమోదైంది. గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాల్లో ఆర్థిక, డిజిటల్ సేవలు అందిస్తున్న 10లక్షల కంటే ఎక్కువ చిన్న రిటైలర్ల నుంచి సేకరించిన వాస్తవ లావాదేవీల డేటా ఆధారంగా నివేదికను రూపొందించింది.నివేదిక ప్రకారం.. బీమా పాలసీ కొనుగోలు, ప్రీమియం సేకరణ కోసం యూపీఐ క్యూర్ లావాదేవీల సంఖ్య ఈ ఏడాది జనవరి నుంచి నవంబర్ వరకు 127 శాతం పెరిగింది.
అలాగే, కొత్తగా 96శాతం వినియోగదారులు పెరిగారు. పేనియర్ బై ఎండీ-సీఈవో ఆనంద్ కుమార్ బజాజ్ మాట్లాడుతూ బీమా, ఈ కామర్స్, రుణాలు తదితర సేవలు అందించేందుకు అవసరమైన సాధనాలను అందించడం ద్వారా స్థానిక రిటైలర్లకు సాధికారత కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. మైక్రో ఏటీఎంలు, ఆధార్ ఆధారిత చెల్లింపుల వ్యవస్థ నుంచి నగదు ఉపసంహరణలు ఈ ఏడాది తగ్గుముఖం పట్టాయి. అలాగే, పీఎం కిసాన్ వంటి పథకాల కింద నగదుల బదిలీ సమయంలో ఏఈపీఎస్ ద్వారా నగదు ఉపసంహరణలు 35-45శాతం పెరిగాయి. జమ్మూ కాశ్మీర్‌లో నగదు విత్‌డ్రాలు 74 శాతం పెరిగాయి.




## యువతి జడను ఇలా వాడేశాడేంటీ.. వెనుక సీట్లో కూర్చున్న వ్యక్తి నిర్వాకం చూడండి

**హైదరాబాద్ :** ప్రస్తుత సోషల్ మీడియా యుగంలో చాలా మంది చిత్రవిచిత్ర ప్రయోగాలు చేసి నెటిజన్ల దృష్టిని ఆకర్షించడం చూస్తున్నాం. కొందరు ఇళ్లల్లోని వస్తువులతోనే వింత వింత వస్తువులను తయారు చేస్తుంటారు. ఇంకొందరు ఫ్రిడ్జ్‌లు, కూలర్లు, ఫ్యాన్లను వినూత్నంగా ఉపయోగించడం కూడా చూస్తున్నాం. తాజాగా, ఇలాంటి వీడియో ఒకటి నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఓ వ్యక్తి యువతి జడను విచిత్రంగా ఉపయోగించి అంతా అవాక్కయ్యేలా చేశాడు. ఈ వీడియోను చూసిన నెటిజన్లు.. "యువతి జడను ఇలా చేశాడేంటీ".. అంటూ కామెంట్లు చేస్తున్నారు.
సోషల్ మీడియాలో ఓ వీడియో తెగ వైరల్ అవుతోంది. ఓ యువతి బస్సులో కూర్చుని ఉండగా.. వెనుక కూర్చున్న వ్యక్తి చేసిన నిర్వాకం చూసి అంతా అవాక్కవుతున్నారు. యువతి జడను చేతిలోకి తీసుకున్న అతను.. తన ఫోన్ కవర్‌ను ఓ వైపు ఉంచాడు. దానిపై ఫోన్‌ను పెట్టడంతో చివరకు ఆమె జడ కాస్తా.. ఫోన్ స్టాండ్‌గా మారిపోతుందన్నమాట. మీ కళ్లు పవర్‌ఫుల్‌గా ఉన్నాయా.. అయితే ఈ చిత్రంలో దాక్కున్న గంటను 15సెకన్లలో కనుక్కోండి చూద్దాంఇలా యువతి జుట్టుకు తన ఫోన్‌ను వేలాడదీసి, తాపీగా సినిమాలు చూడడం స్టార్ట్ చేశాడు. ఇలా యువతి జడను విచిత్రంగా ఉపయోగించి, ఇతను చేసిన ఈ ప్రయోగం అందరినీ అవాక్కయ్యేలా చేస్తోంది. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. దీనిపై నెటిజన్లు వివిధ రకాలుగా స్పందిస్తున్నారు.
నారింజ తింటున్నారా.. అయితే కాస్త ఆగండి.. తొక్క తీసి చూడగా షాకింగ్ సీన్.."బస్సులో సినిమాలను ఇలాక్కూడా చూడొచ్చన్నమాట".., "తెలిసిన అమ్మాయి కాబట్టి సరిపోయింది.. అదే



కొత్తవారైతే చెంప చెల్లుమనేది".., "ఎలా వస్తాయో ఇలాంటి ఐడియాలు".., "అది జడ అనుకున్నావా లేక ఫోన్ స్టాండ్ అనుకున్నావా".. అంటూ కొందరు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తుంటే.. మరికొందరు వివిధ రకాల ఎమోజీలతో కామెంట్లు చేస్తున్నారు. ఈ వీడియో ప్రస్తుతం 500కి పైగా లైక్‌లు, 37 వేలకు పైగా వ్యూను సొంతం చేసుకుంది.

## హైదరాబాద్‌లో ఒక్కసారిగా మారిన వాతావరణం.. బయటకు రాగానే నగరవాసికి ఊహించని అనుభవం..

**హైదరాబాద్ :** చలికాలంలో ఉదయం లేవగానే చలి ఎక్కువగా ఉంటుందని అంతా ఊహిస్తారు. చలికాలంలో ఉదయం లేవడానికి నగరవాసులు పెద్దగా ఆసక్తి చూపించరు. కానీ రోజూ వాకింగ్‌కు వెళ్లే వాళ్లు కాలంతో సంబంధం లేకుండా ఉదయమే లేస్తుంటారు. ఈరోజు అసలే హాలిడే దీంతో వేతనజీవి కాస్త ఎక్కువ సేపు విశ్రాంతి తీసుకుందామని కొందరు అనుకుంటే.. ఏవైనా పనులు ఉంటే చూసుకుందామనుకుంటారు మరికొందరు. ఇలా సిటీ లైఫ్‌లో ఎవరి బిజీలో వారుంటారు. ఈ కాలంలో బయటకు రాగానే చలి ఎక్కువగా ఉంటుందని ఫిక్స్ అయి స్వెటర్, మంకీ క్యాప్ పెట్టుకుని బయటకు వచ్చిన నగర వాసికి ఊహించని అనుభవం ఎదురైంది. కొంచెం చలి.. అదే సమయంలో చల్లటి జడి వానలు నగర వాసిని పలకరించాయి.మంగళవారం రాత్రి నుంచి ఒక్కసారిగా హైద రాబాద్‌లో వాతావరణం మారిపోయింది. చలి తీవ్రత ఈనెల మొదటి వారంతో పోల్చినప్పుడు కొంచెం తగ్గినట్లు అనిపిం చినా.. ఈ చలిలో



జడివానలు పడుతూ వాతావరణంలో మార్పు కనిపించింది. సాధారణంగా సంక్రాంతి తర్వాత చలి తీవ్రత తగ్గి.. వాతావరణంలో మార్పు మొదలవుతుంది. డిసెం బర్ నెలఖారుకు చలి ఎక్కువగానే ఉంటుంది. సడన్‌గా ఈరోజు వెదర్ ఛేంజ్ కావడంతో నగర వాతావరణం ఆహ్లాదకరంగా మారిపోయింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతోనే ఈ రకంగా వాతావరణం మారి ఉండవచ్చని వాతావరణ శాఖ అంచనా వేసింది.
తెలంగాణలో వర్షాలు..బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఆంధ్రప్రదేశ్‌కు సమీపంలోనే ఉందని హైదరాబాద్‌లోని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. ఆంధ్రప్రదేశ్, ఉత్తర తమిళ నాడు తీరం సమీపంలోని పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావం కొనసాగుతోందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఇది మరింత బలపడిందని, సముద్ర మట్టం నుంచి 4.5 కిలోమీటర్ల వరకు మేఘాలను కలిగిఉందన్నారు. ఈ అల్పపడీనం నైరుతి వైపుగా కదులుతుందని భారత వాతావరణ శాఖ అధికారులు అంచనా వేశారు. రానున్న 24 గంటల్లో ఇది బలహీనపడే అవకాశం ఉందని తెలిపారు. అల్పపీడనం ప్రభావంతో ఇవాళ, రేపు తెలంగాణలో కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు హెచ్చరించారు.

# ఏసుక్రీస్తు నిర్మింపజేసిన ఆసియాలోనే అతిపెద్ద, అద్భుతమైన చర్చి మన తెలంగాణాలో

**హైదరాబాద్ :** ఆసియా ఖండంలోనే అరుదైన విశేషాలతో అతిపెద్ద చర్చిగా పేరుగాంచిన, ప్రపంచంలోనే రెండో అతి పెద్ద చర్చిగా గుర్తింపు పొందిన చర్చి క్రీస్తు జ్యోతి చర్చి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కరుణాపురంలో ఉన్న క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరం యొక్క విశేషాలను తెలుసుకుందాం వన్ ఇండియా తెలుగు ఎక్స్‌క్లూజివ్ కథనంలో ఆసియా ఖండంలోనే అద్భుత నిర్మాణం వరంగల్ శివారులో కరుణాపురంలో మొత్తం 22 ఎకరాల సువిశాల ప్రాంగణంలో 9 ఎకరాల స్థలంలో క్రీస్తుజ్యోతి ప్రార్థన మందిరం నిర్మితమైంది. ఆసియా ఖండంలోనే అతిపెద్ద చర్చిగా అత్యంత విశేషాలు ఉన్న చర్చిగా దీనికి పేరు ఉంది. 2016 జూన్ 11వ తేదీన రేకులతో నిర్మించాలని భావించి మొదలుపెట్టిన ఈ చర్చి ఎవరు ఊహించని విధంగా అద్భుత నిర్మాణంగా మారింది. చర్చి నిర్మాణానికి 150 కోట్ల రూపాయలను నిర్వాహకులు ఖర్చు చేశారు. "బెల్లీ ఫ్యాట్‌ను వెన్నలా కరిగించే అద్భుత ఆయుర్వేద మూలికలు.. !" 150 కోట్లతో అద్భుత నిర్మాణం.. యూఎస్ నుండి డూమ్ మొత్తం లక్ష 50 వేల చదరపు అడుగుల సువిశాల విస్తీర్ణంతో 240అడుగుల వెడల్పు 240అడుగుల ఎత్తుతో ఈ చర్చిని నిర్మించారు. ఒకేసారి ఇందులో 30వేల మంది భక్తులు ప్రార్థనలు చేసుకునేలా నిర్మాణం చేశారు. ఈ చర్చి నిర్మాణానికి ఇతర దేశాల నుంచి మెటీరియల్ తెప్పించారు. చర్చి లోపల పై భాగంలో అమర్చిన అల్యూమినియం గోపురం స్టార్ ఆకారంలో చాలా ప్రత్యేకంగా కనిపిస్తుంది. ఈ డోమ్ అమెరికా నుండి తెప్పించారు. ఫ్రాన్స్ నుంచి నెక్సో సౌండ్ సిస్టం ఇక ఈ చర్చిలో ఫ్రాన్స్ నుంచి నెక్సో



సౌండ్ సిస్టం ను ఏర్పాటు చేశారు. మందిరం లోపల అంతట రీ సౌండ్ రాకుండా సౌండ్ ప్రూఫ్ మెటీరియల్ ను వినియోగించారు. ఇక్కడికి వచ్చే భక్తుల కోసం హెలికాప్టర్ పంక తరహాలో భారీ ఫ్యాన్ లను ఏర్పాటు చేశారు. అంతేకాదు ఈ ప్రార్థన మందిరం లోపల వియత్నాం నుంచి తెచ్చిన మార్బుల్స్ వేశారు. పిల్లర్స్ నిర్మాణంలో హాలెండ్ టెక్నాలజీని వినియోగించారు. "అల్లు అర్జున్‌పై విమర్శలు చేసిన ఏసీపీపై చర్యలు!" వజ్రాలు,ముత్యాల వినియోగం.. దీప స్తంభాలు ప్రత్యేకం చర్చి భవనం చుట్టూ ఏసుక్రీస్తు జన్మ వృత్తాంతాన్ని బైబిల్ లోని అనేక ఘట్టాలను తెలియజేసేలా అద్దాల చిత్రాలను రూపొందించారు. ఇక ఈ ప్రార్థన మందిరంలో చుట్టూ ఏర్పాటు చేసిన దీప స్థంబాలు వేటికవే ప్రత్యేకం. దీని నిర్మాణంలో జెరూ సలేం నుంచి తెచ్చిన మట్టిని వినియోగించారు. భవన నిర్మాణానికి ముందు శంకుస్థాపనలో వజ్రాలను వేశారు. లోపల ముత్యాలతో పొదిగిన బైబిల్ లోని రూపాలు ఉన్నాయి. 16 వందల ఏళ్ళనాటి ఆలివ్ చెట్లు ఈ ప్రార్థన మందిరం ఇంత అద్భుతంగా రూపుదిద్దుకోవడంలో ఫాదర్ పాల్సన్ రాజ్ కీలక భూమిక పోషించారు. ఫాదర్ పాల్సన్ రాజ్ సాక్షాత్తు ఏసుక్రీస్తు తాము ఎవరు ఊహించని విధంగా ఈ చర్చి నిర్మాణానికి దోహదం చేశారని ప్రపంచంలోనే గుర్తింపు పొందే విధంగా చర్చి నిర్మాణం వెనుక ఈ అద్భుతమైన కళా సంపద సృష్టి వెనుక ఏసుక్రీస్తు ఉన్నాడని చెబుతున్నారు. 1600సంవత్సరాల నాటి ఇజ్రాయిల్ దేశంలోని ఆలివ్ చెట్లను ఇక్కడ పెంచుతున్నారు. "అల్లు అర్జున్‌కు వ్యతిరేకంగా తొలిసారి ట్వీట్ చేసి ఆ స్టార్ " ఏడేళ్ళ పాటు నిర్మాణం దాదాపు ఏడు సంవత్సరాల పాటు ఈ ప్రార్థనా మంది రానికి వచ్చే క్రీస్తు విశ్వాసకుల సహకారంతో ఇది నిర్మాణం జరి గింది. ప్రతిరోజు దాదాపు 200 మంది క్రీస్తుపై విశ్వాసంతో ఈ మందిరాన్ని నిర్మించడానికి పనిచేశారు.ఇన్ని విశేషాలు ఉన్న క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరానికి అంతర్జాతీయ స్థాయిలో అవా ర్డులు కూడా వచ్చాయి. క్రైస్తవుల కోసం ఇంత గొప్ప ఆధ్యాత్మిక కేంద్రం ఇక్కడ ఏర్పాటు కావడంతో దేశ విదేశాల నుండి ప్రముఖులు వస్తున్నారు. ఆకట్టుకుంటున్న క్రీస్తు జ్యోతి ప్రార్థనా మందిరం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఏసుక్రీస్తు జన్మను తెలియజేసేలా పశువుల పాకలో ఏర్పాటు చేసిన బాల యేసు పుట్టుక ఘట్టం ప్రస్తుతం ఇక్కడికి వచ్చే ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటుంది. ఇందులో ఏర్పాటు చేసిన విగ్రహాలను ఈజిప్ట్ నుంచి తెప్పించారు. యూఎస్, ఫ్రాన్స్, జపాన్, చైనా, నిర్మాణ సామాగ్రి ఆకట్టుకుంటుంది.

# ఫ్యూచర్ సిటీ గ్రీన్‌ఫీల్డ్ హైవేకు రూ.2వేల కోట్లు



**హైదరాబాద్ :** పురపాలక శాఖ పర్యవేక్షణలో చేపడుతున్న గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుకు ఆర్థిక శాఖ నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చింది. గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్టుల్లో భాగంగా నిర్మిస్తున్న 9 రేడియల్ రహదారుల్లో అతి పెద్దదైన ఎయిర్‌పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీ వరకు నిర్మించనున్న తొలి దశలో భాగంగా రావిర్యాల్ నుంచి అమనగల్ వరకు నిర్మించనున్న 41.5 కి.మీ రహదారికి సంబంధించి పనులకు ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. ఈ మేరకు రూ.2000 కోట్లు మంజూరు చేస్తూ పనుల ప్రారంభానికి పచ్చజెండా ఊపింది. ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్)ను, రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్)ను అనుసంధానం చేస్తూ ఓఆర్ఆర్ ఎగ్జిట్ నంబరు 13 రావిర్యాల నుంచి రంగారెడ్డి జిల్లా అమన్‌గల్ మండలం ఆకుతోటపల్లి వరకు నిర్మించనున్న ఈ రహదారి ఫ్యూచర్ సిటీ నుంచి వెళ్లి స్కిల్ డెవల్‌పమెంట్ యూనివర్శిటీని చేరుతుంది. రెండుదశల్లో నిర్మాణం కానున్న ఈ ప్రాజెక్టు పనుల్లో తొలిదశలో 20 కి.మీ కోసం రూ.2000 కోట్లు విడుదల చేసేందుకు ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. రేడియల్ రోడ్డు తొలిదశ కోసం ఆరు మండలాల్లోని 15 గ్రామాల్లో 916 ఎకరాలు సేకరించనున్నారు.మహేశ్వరం మండలంలో కొంగరకుర్దు, కందుకూరు మండలం లెమూరు, తిమ్మాపూర్, రాచలూరు, గుమ్మడవెల్లి, పంజాగూడ, మీరాన్‌పేట్, ముచ్చెర్ల, కడ్తాల్ మండలంలో కడ్తాల్, ముద్విన్, అమన్‌గల్ మండలంలో అమన్‌గల్, ఆకుతోటపల్లి, యాచారం మండలంలో కుర్మిద్ది, ఇబ్రహీంపట్నం మండలం ఫిరోజ్‌గూడ,, కొంగరకలాన్ ఉన్నాయి. 916 ఎకరాల్లో 568 ఎకరాలు ప్రైవేట్ వ్యక్తుల నుంచి సేకరణ చేయాల్సి ఉంది. 156 ఎకరాలు తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ప్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ)కు సంబంధించినది. 169 ఎకరాలు అటవీ భూమి, ఇతరుల ఆక్రమణలో ఉన్న అసైన్డ్ భూమి 23 ఎకరాలైతే ఈ ప్రాంతంలో భూముల విలువ రూ.కోట్లలో ఉండటంతో ప్రత్యేక పట్టణ ప్రణాళిక పథకం అమలు చేయడానికి పురపాలక శాఖ సన్నద్ధమైంది. రహదారికి ఇరువైపులా కిలోమీటరు వరకు ఉన్న భూములకు హెచ్ఎండీఏ ల్యాండ్ పూలింగ్ పథకాన్ని అమలు చేయనుంది. సుమారు 519 ఎకరాలు మిగిలే అవకాశం ఉందని అంచనా వేసిన అధికారులు.. రోడ్లు, పార్కులు, ఇతర మౌలిక వసతులకు కేటాయించగా మిగిలిన 354 ఎకరాల్లో 60 శాతం భూ యజమానుల వాటాగా, 40 శాతం హెచ్ఎండీఏ వాటాగా ప్రతిపాదించారు. భూసేకరణకు సంబంధించి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రకటన కూడా జారీ చేశారు.

నమూనాలతో ప్రతిపాదనలు41.5 కిలోమీటర్ల మేర నిర్మించే గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డుకు ఇరువైపులా సమీకరించే భూముల్లో లాజిస్టిక్ పార్కులు, పారిశ్రామిక కారిడార్లను ఏర్పాటు చేయ నున్న నేపథ్యంలో ఆ భూముల్లో లే అవుట్లు చిన్న చిన్న బిట్లుగా కాకుండా పెద్ద బిట్లు వచ్చేలా వేయనున్నారు. అంటే.. 200 గజాలు, 500 గజాలు ఇలా కాకుండా ఎకరం, రెండెకరాల నుంచి అవసరమైతే 10 ఎకరాల వరకు ఒకే బిట్ ఉండేలా అభివృద్ధి చేయనున్నారు. ఇంత పెద్ద బిట్లు వేస్తే ఒక ఎకరానికి రానున్న అభివృద్ధి చేసిన స్థలం కూడా పెరుగుతుంది. ఈ కారణంగానే ఒక ఎకరా.. లే అవుట్‌లో రోడ్లు, ఇతర సౌకర్యాల కోసం 31.51 శాతం భూమి మాత్రమే పోగా, ఏకంగా 68.49శాతం మేర భూమి అభివృద్ధి చెందిన ప్లాటుగా వస్తుందని అంచనా. ఇందుకు సంబంధించి ఇప్పటికే రెండు నమూనాలను కూడా సిద్ధం చేశారు. ఒక నమూనాలో కిలోమీటరు మేర, మరో నమూనాలో అర కిలోమీటరు మేర భూ సమీకరణ చేసి, వాటిలో లాజిస్టిక్ పార్కులు, పారిశ్రామిక కారిడార్లను ఏర్పాటుచేస్తారు. ఈ రెండింటిలో ఏ విధానాన్ని అనుసరించినా సమీకరించిన భూములను ఎకరంన్నర నుంచి పదెకరాల వరకు పెద్ద పెద్ద బిట్లుగా వచ్చేలా లే అవుట్‌ను అభివృద్ధి చేయనున్నారు.పారిశ్రామిక కారిడార్లు, లాజిస్టిక్ పార్కుల ఏర్పాటుకు పెద్ద పెద్ద కంపెనీలకు ఇచ్చేలా లే అవుట్ ఉండనుంది. ఆ భూముల్లో రోడ్ ఏరియా (లే అవుట్‌లో రోడ్డు నిర్మాణం), సోషల్ ఇన్‌ఫ్రా ఏరియా, సౌకర్యాలకు, పార్కింగ్ కోసం భూమిని విభజించనున్నారు. సమీకరించిన భూములను అభివృద్ధి చేసి రోడ్లు, పార్కులు, సోషల్ ఇన్‌ఫ్రా ఏరియా, తదితర సౌకర్యాలకు పోగా మిగిలిన భూమిలో 60 శాతం రైతులకు ఇవ్వనున్నారు. 40 శాతం ప్రభుత్వం వాటాగా ఉంటుంది. ఒక ఎకరంలో రోడ్ల నిర్మాణం, సోషల్ ఇన్‌ఫ్రా, సౌకర్యాలకు, పార్కింగ్ ఏరియాలకు కలిపి 31.51శాతం మేర భూమి పోగా, మిగిలిన 68.49శాతం మొత్తంలో 60శాతం మేర.. అంటే 41.09 శాతం రైతులకు, మిగిలిన 27.39 (40శాతం) శాతం హెచ్ఎండీఏకు వాటా ఉండనుంది. ఒకవేళ అర ఎకరంలో అయితే సౌకర్యాల నిర్మాణాలన్నింటికీ కలిపి 36.27శాతం భూమి పోగా, మిగిలిన మొత్తం 63.73 శాతం మొత్తంలో 60శాతం మేర అంటే 38.23శాతం రైతులకు, మిగిలిన 25.49 శాతం హెచ్ఎండీఏకు వాటా ఉంటుంది.

# ఎన్డీయే నేతల సమావేశంలో ఈ అంశాలపై కీలక చర్చ

**న్యూఢిల్లీ, డిసెంబర్ 25:** బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అధ్యక్షతన జరిగిన ఎన్డీయే నేతల సమావేశంలో వన్ నేషన్ – వన్ ఎలక్షన్‌తోపాటు వక్ఫ్ బోర్డ్‌పై చర్చ జరగలేదని టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. ఈ సమావేశం చక్కగా జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశం అనంతరం బుధవారం న్యూఢిల్లీలో లావు శ్రీకృష్ణదేవరాయులు విలేకర్లతో మాట్లాడుతూ.. ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు పలు సూచనలు, సలహాలపై ఈ సమావేశంలో చర్చించామన్నారు.ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాలతోపాటు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జరిగిన చర్చ పై ఈ భేటీలో చర్చించినట్లు ఆయన వివరించారు. అలాగే భవిష్యత్తులో ఎన్డీఏ కూటమి నేతలు ఏ విధంగా సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్ళాలనే అంశంపై చర్చించామన్నారు. అదే విధంగా ఎంపీల నియోజకవర్గంలో అభివృద్ధి అంశాలపై సైతం చర్చ జరిగిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు రాష్ట్రంలో ఏ విధంగా ముందుకు తీసుకువెళ్ళాలనే అంశాలపై సైతం చర్చించామన్నారు. లోక్‌సభ నియోజకవర్గంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు ఏ విధంగా అమలవుతున్నాయో కూడా



చర్చించామని వివరించారు.బుధవారం బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నివాసంలో ఎన్డీయే నేతల కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అమిత్ షా, జేపీ నడ్డా, టీడీపీ జాతీయ అధ్యక్షుడు, సీఎం నారా చంద్రబాబు నాయుడు, కుమారస్వామి, జితిన్ రామ్ మాంఝీ, లలన్ సింగ్, భుపేంద్ర యాదవ్, రామ్మోహన్ నాయుడు, ప్రతాప్ రావ్ జాదవ్, అనుప్రియా పాటిల్, అరుణ్ సింగ్, రంగ్ గోరా, తుషార్ వెల్లపల్లి, వినయ్ కోరే, సంజయ్ నిషాద్, జాన్ పాండియన్, ఉపేంద్ర కుష్వా తదితర నేతలు హాజరయ్యారు.మరికొద్ది మాసాల్లో ఢిల్లీ, బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగనుంది. ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఎన్డీయే కూటమి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులోభాగంగా బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే భాగస్వామ్య పక్షాల నేతలు సమావేశమయ్యారు. మోదీ సారథ్యంలో ముచ్చటగా మూడోసారి కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు అయింది. అనంతరం మూడోసారి ఎన్డీఏ నేతలు ఈ రోజు న్యూఢిల్లీలో భేటీ అయ్యారు. అదే విధంగా మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల అనంతరం తొలిసారిగా.. నేతలు సమావేశ మయ్యారు.ఈ ఏడాది మే, జూన్ మాసాల్లో పలు విడతలుగా లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరిగింది. ఈ ఎన్నికల్లో బీజేపీ 240 స్థానాలను గెలుచుకొంది. దీంతో ప్రభుత్వ ఏర్పాటుకు ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు టీడీపీ, జేడీ (ఎస్), జేడీ (యూ), లోక్ జన శక్తి (రామ్ విలాస్ పాశ్వాన్) తదితర పార్టీల మద్దతు తీసుకుంది. దీంతో మోదీ ముచ్చటగా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. ఈ ఏడాది ఎనిమిది రాష్ట్రాల అసెం బ్లీలకు ఎన్నికలు జరిగాయి. వీటిలో అరుణాచల్ ప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, హర్యానాలలో బీజేపీ, ఆ పార్టీ భాగస్వామ్య పక్షాలు విజయం సాధించిన విషయం విధితమే.

# శాంటా క్లాజ్ ఎక్కడ ఉంటాడు అతడికి ఉత్తరాలు రాయాలంటే అడ్రస్ ఏంటి



**హైదరాబాద్ :** కిస్మస్ పండుగ వచ్చేసింది. క్రిస్మస్ పండుగ అంటే చాలా మందికి గుర్తుకొచ్చే వ్యక్తి శాంటా క్లాజ్ పిల్లలు, పెద్దలు అందరూ కలవాలని ఎదురు చూసే వ్యక్తి శాంటా క్లాజ్. శాంటా నుంచి తమకు ఏ బహుమతి కావాలో ప్లాన్ చేసుకుంటూ పిల్లలు ఏడాది పొడవునా వేచి చూస్తుంటారు. అతడికి ఉత్తరాలు రాసేందుకు ప్రయత్నిస్తుంటారు. అయితే, శాంటా ఎక్కడ ఉంటాడో ఎవరికీ తెలియదు. కాబట్టి శాంటాకు ఉత్తరం పంపడం కష్టం. శాంటాను తమ పౌరుల్లో ఒకరిగా క్లెయిమ్ చేసుకోవడానికి అనేక దేశాలు పోటీ పడుతున్నాయి ఫిన్లాండ్ పర్యాటక కేంద్రం అయిన లాప్‌ల్యాండ్.. శాంటా ఆడ్రస్ అని ఆ దేశ వాసులు క్లెయిమ్ చేస్తుంటారు. లాప్‌ల్యాండ్‌లో శాంటా తన వర్క్‌షాప్‌ని నిర్వహిస్తారని చెబుతుంటారు. అందులో ఎంత నిజముందో తెలియదు గానీ, శాంటా, లాప్‌ల్యాండ్ మధ్యన లింక్ వందల మిలియన్ల పర్యాటక డాలర్లను తెచ్చిపెడుతుంది. అలాగే స్వీడన్ కూడా శాంటా తమ దేశ పౌరుడని చెబుతుంటుంది. శాంటా థీమ్ పార్క్‌గా శాంటావరల్డ్‌ను నిర్మించింది.ఈ ప్రదేశాలు శీతాకాలంలో తెల్లటి మంచుతో, రెయిన్ డీర్‌తో ఆహ్లాదకరంగా కనిపిస్తాయి.

## నంద్యాలలో విషాదం.. హిజ్రాతో ప్రేమలో కుమారుడు.. అవమానం భరించలేక తల్లిదండ్రుల ఆత్మహత్య



**అమరావతి :** ఏపీలోని నంద్యాల జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. కన్నకొడుకు ఓ హిజ్రాతో ప్రేమ వ్యవహారం కొనసా గిస్తుం డడంతో మనస్తాపానికి గురై తల్లిదండ్రులు ఆత్మహత్య చేసుకున్నారు.నంద్యాలలోని ఎస్‌బీఐ కాలనీకి చెందిన సుబ్బరాయుడు, సరస్వతి దంపతుల కుమారుడు సునీల్ బీటెక్ మొదటి సంవత్సరం ఫెయిలయి ఆటో డ్రైవర్లతో స్నేహమేర్పచుకుని హిజ్రాలతో కలసి తిరుగున్నాడు. ఈ క్రమంలో ఓ హిజ్రాతో కొనసాగిస్తున్న ప్రేమ వ్యవహారాన్ని తెలుసుకున్న తల్లిదండ్రులు కుమారుడిని మందలించారు.విషయం తెలుసుకున్న హిజ్రాలు సుబ్బరాయుడు దంపతులు నడుపుతున్న దుకాణం వద్దకు వచ్చి అసభ్యకరంగా వ్యవహరించారు.

వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం, కుమారుడు తన వైఖరిని మార్చుకోకపోవడంతో మనస్తా పానికి గురై తల్లిదండ్రులిద్దరూ పురుగు మందు తాగారు. స్థానికులు గమనించి వారిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ అసుపత్రిలో చేర్పించారు. అక్కడ వారి పరిస్థితి విషమంగా మారడంతో ఓ ప్రై వేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందాడు.. సీఎం రేవంత్ రెడ్డిపై పట్నం నరేందర్ రెడ్డి ఆగ్రహం




**హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డి పాలనంతా డైవర్షన్ పాలిటిక్స్ అని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి విమర్శించారు. లగచర్ల దాడి ఘటనలో తనపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించారని మండిపడ్డారు. 37 రోజులు జైల్లో పెట్టి రేవంత్ రెడ్డి పైశాచిక ఆనందం పొందారని అన్నారు.లగచర్ల ఘటనలో కేటీఆర్‌ను కూడా ఇరికించే ప్రయత్నం చేశారని పట్నం నరేందర్ రెడ్డి మండిపడ్డారు. ఓట్లు వేసి గెలిపించిన రైతులకు బేడీలు వేసిన ఘనత రేవంత్ రెడ్డిదే అని ధ్వజమెత్తారు. ప్రశ్నించే గొంతుకలపై అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టిపెట్టాలని రేవంత్ రెడ్డికి సూచించారు.రైతుబంధుపై పెద్ద పెద్ద మాటలు చెప్పి మాట తప్పారని రేవంత్ రెడ్డిని పట్నం నరేందర్ రెడ్డి విమర్శించారు. అల్లు అర్జున్ అంశంపై గంటసేపు అసెంబ్లీలో రేవంత్ రెడ్డి మాట్లాడారని పేర్కొన్నారు. కానీ రైతుల సమస్యలపై మాట్లాడమంటే సభను పక్కదోవ పట్టించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు.

## కజకిస్థాన్‌లో ఘోర ప్రమాదం.. 72 మందితో వెళ్తూ కుప్పకూలిన విమానం



**హైదరాబాద్ :** కజకిస్థాన్ ఘోరం జరిగింది. ఇవాళ ఉదయం 72 మంది ప్రయాణికులతో వెళ్తూ ఓ విమానం కుప్పకూలింది. కజకిస్థాన్‌లోని అక్టౌ నగరలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. అజర్‌బైజాన్ ఎయిర్‌లైన్స్ చెందిన విమానం అజర్‌బైజాన్‌లోని బాకు నుంచి రష్యాలోని గ్రోజ్నీ వెళ్తుండగా ప్రమాదానికి గురైంది.గ్రోజ్నీలో దట్టమైన పొగమంచు కారణంగా విమానాన్ని అత్యవసరంగా కజకిస్థాన్లోని అక్టౌ విమానాశ్రయంలో దించేందుకు పైలట్ ప్రయత్నించారు. అందుకోసం ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ అనుమతి కూడా కోరారు. ఇంతలో విమానం ఆక్టౌ విమానాశ్రయం పైకి వచ్చి చక్కెర్లు కొడుతూ కుప్పకూలింది. ప్రమాదం జరగగానే కజకిస్థాన్‌కు చెందిన రెస్క్యూ టీమ్స్ ఘటనా ప్రాంతానికి చేరు కుని సహాయక చర్యలు చేపట్టాయి.రెస్క్యూ సిబ్బంది విమానం నుంచి ఆరుగురు ప్రయాణికులను సురక్షితంగా బయటకు తీశారు. మిగతావారి పరిస్థితి ఎలా ఉందనే విషయం తెలియాల్సి ఉంది.

## ఏపీని కలవరపెడుతున్న వరుస అల్పపీడనాలు.. కోస్తా, రాయలసీమలో వర్షాలు



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌ను వరుస అల్పపీడనాలు కలవరపెడుతున్నాయి. బంగాళా ఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం రానున్న 24 గంటల్లో పశ్చిమ నైరుతిగా పయనించి దక్షిణ కోస్తా తీరంవైపు వచ్చే క్రమంలో బలహీనపడుతుందని వాతావరణశాఖ అధికారులు పేర్కొన్నారు.

తీవ్ర అల్పపీడనం కారణంగా గత వారం రోజులుగా ముసురు నెలకొని ఉండడంతో ప్రజలు, రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశముందని వెల్లడించారు. ప్రకాశం, నెలూరు, తిరుపతి జిల్లాల్లో వర్షాలు పడుతయాని తెలిపారు.

కాగా ప్రస్తుతమున్న అల్పపీడనం బల హీనపడుతున్న దశలో మరోటి ఏర్పడే అవకాశముందని వివరించారు. ఇటీవల కాలంలో బం గాళాఖాతంలో డిసెంబర్ నెలలో వరుస అల్పపీడనాలు ఏర్పడడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి పోలీసుల నోటీసులు



**హైదరాబాద్ :** హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి బంజారాహిల్స్ పోలీసులు నోటిసులు ఇచ్చారు. ఎల్లుండి ఉదయం 10 గంటలకు విచారణకు రావాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. బంజారాహిల్స్ సీఐ విధులకు ఆటంకం కలిగించారనే కేసులో విచారణకు హాజరుకావాలని ఈ నోటీసులిచ్చారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై ఈ నెల 4వ తేదీన బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆయనతో పాటు 20 మంది అనుచరులపై సైతం కేసు నమోదైంది. విధులను అడ్డగించడంతో పాటు బెదిరింపులకు దిగారని ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.అయితే, సీఎం రేవంత్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ ఐజీ శివధర్‌రెడ్డి కలిసి తన ఫోన్‌ని ట్యాప్ చేస్తున్నారని.. వీరిద్దరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఫిర్యాదు చేసేందుకు ఈ నెల 4వ తేదీన పాడి కౌశిక్ రెడ్డి పీఎస్‌కి వెళ్లారు. బంజారాహిల్స్ ఏసీపీకి ఉదయం ఫోన్ చేస్తే మధ్యాహ్నం 3 గంటలకు రమ్మన్నారని.. తాను స్టేషన్‌కు వెళ్లేకన్నా ముందే ఏసీపీ వెళ్లిపోయారని.. సీఐ సైతం వెళ్లిపోయేందుకు ప్రయత్నిస్తే తనతో పార్టీ కార్యకర్తలు ప్రశ్నించానని పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. తాను ఎమ్మెల్యే అనే గౌరవం లేకుండా సీఐ ప్రవర్తించారని.. డీజీపీ కన్నా ఎక్కువ ప్రోటోకాల్ ఎమ్మెల్యేకు ఉంటుందని .. పదవులు లేని సీఎం సోదరులకు పోలీసులు వంగి వంగి దండాలు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# భువనగిరి వద్ద ఘోర ప్రమాదం.. ఇద్దరు దుర్మరణం




**యాదాద్రి భువనగిరి :** యాదాద్రి భువనగిరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. భువనగిరి బొమ్మపల్లి చౌరస్తాలో ఓ ఇన్నోవా కారు అదుపుతప్పి పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం చెందగా, మరో నలుగురు తీవ్రంగా గాయ పడ్డారు.రోడ్డు ప్రమాద ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించినట్లు తెలుస్తోంది. ఈ ఆరుగురు యాదగిరిగుట్ట దర్శనం అనంతరం హైదరాబాద్‌కు తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసు కున్నట్లు పోలీసులు నిర్ధారించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృ తుల వివరాలు తెలియాల్సి ఉంది. ప్రమాదానికి గురైన ఇన్నోవా నంబర్..

# భక్తులతో కిటకిటలాడిన ఇంద్రకీలాద్రి.. దీక్షలను విరమించిన భవానీలు



**అమరావతి :** భవానీ దీక్షల విరమణ చివరి రోజు కావడంతో విజయవాడలోని ఇంద్రకీలాద్రి భక్తులతో కిటకిటలాడింది. బుధవారం తెల్లవారుజాము నుంచే భవానీ భక్తులు కృష్ణానది ఒడ్డున స్నానం ఆచరించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అన్ని క్యూలైన్‌లల్లో ఆలయ అధికారులు భక్తులకు ఉచిత దర్శనం కల్పించారు. క్యూలో నిలుచున్న భక్తులకు 2 నుంచి 3 గంటల సమయం పడుతుందని ఆలయ అధికారులు వివరించారు.అమ్మవారి దర్శనం అనంతరం భవానీ ఘాట్, పున్నమి ఘాట్, సీతమ్మవారి పాదాల సమీపంలో ఏర్పాటుచేసిన తాత్కాలిక కేశఖండన శాల వద్ద దీక్షాదారులు తలనీలాలు సమర్పించుకున్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిశా నుంచి భవానీలు ఇంద్రకీలాద్రికి తరలివచ్చారు.భవానీ దీక్షాదారులు వయసుతో తారతమ్యం లేకుండా ఏడు కిలోమీటర్లు గిరి ప్రదక్షిణ చేశారు. భవానీలతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా పాల్గొన్నారు.

ఆలయ ఈవో రామారావుతో పాటు విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు, సంబంధిత శాఖల అధికారులు సెంట్రల్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి భక్తుల రద్దీ, దర్శనాలు, ఇతర సౌకర్యాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఈనెల 21న ప్రారంభమైన దీక్షల విరమణ బుధవారంనాటితో ముగుస్తుంది.

# టీటీడీకి రిలయన్స్ ఇండస్ట్రీస్ సీఈవో భారీ విరాళం



**తిరుమల :** తిరుమల వేంకటేశ్వరస్వామికి ఓ భక్తుడు భారీ విరాళం అందజేశారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ సీఈవో పి.ఎం.ఎస్.ప్రసాద్ బుధవారం టీటీడీ ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు కోటి పదకొండు లక్షల పదకొండు వేల నూట పదకొండు రూపాయలను విరాళంగా అందించారు. ఈ మేరకు విరాళం డీడీని శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరికి అందజేశారు. ఇటీవల తిరుపతికి చెందిన వ్యాపారి ఒకరు స్వామివారికి కోటి రూపాయలను అందజేసిన విషయం తెలిసిందే.జనవరి 7న శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనంతిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో జనవరి 7న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. సాధారణంగా సంవత్సరంలో నాలుగుసార్లు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఉగాది ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు మంగళవారం ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించడం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

# బీజేపీకి పిచ్చిపట్టింది.. ఆ పార్టీ నేతల బుర్రలు పనిచేయడంలేదు : సంజయ్ సింగ్

**హైదరాబాద్ :** భారతీయ జనతా పార్టీ పై ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్ తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీకి పిచ్చిపట్టిందని, ఆ పార్టీ నేతల బుర్రలు పనిచేయడం లేదని ఫైరయ్యారు. 'మహిళా సమ్మాన్ యోజన ' పథకం అమలులో లేదని, ఇకముందు కూడా అమలు చేయబోవడం లేదని ఢిల్లీకి చెందిన మహిళాశిశు సంక్షేమ శాఖ మంగళవారం ఒక పబ్లిక్ నోటీస్‌ను విడుదల చేసింది. దీనిపై బీజేపీ విమర్శలు గుప్పిస్తుండటంతో సంజయ్ సింగ్ స్పందించారు.బీజేపీ ఒక అబద్ధాలకోరు పార్టీ అని, ఆ పార్టీ పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నదని ఆప్ నేత మండిపడ్డారు. బీజేపీ నేతల ఒత్తిడికి తలొగ్గి, ప్రభుత్వాన్ని బదనాం చేసేలా పబ్లిక్ నోటీస్ విడుదల చేసిన అధికారులపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఢిల్లీ ప్రజలు బీజేపీ నేతల తప్పుడు ప్రచారాలను నమ్మబోరని



చెప్పారు. కేజ్రీవాల్ సీఎంగా ఉన్నప్పుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారని, బీజేపీ మాత్రం కేంద్రంలో ఒక్క హామీని కూడా నిలబెట్టుకోలేదని విమర్శించారు.'బీజేపీకి పిచ్చిపట్టింది. బీజేపీ నేతల మెదళ్లు పనిచేయడంలేదు. బీజేపీ నేతల ఒత్తడికి తలొగ్గి తప్పుడు పబ్లిక్ నోటీస్ రిలీజ్ చేసిన అధికారులపై చర్యలు తీసుకుంటాం. కేజ్రీవాల్ ఢిల్లీ సీఎంగా.. ఉచిత విద్యుత్, ఉచిత తాగునీరు, ఉచిత విద్య, ఉచిత వైద్యం అందుబాటులోకి తెచ్చారు. కేజ్రీవాల్ ఇచ్చిన హామీ మేరకు మహిళా సమ్మాన్ యోజన పథకం కూడా అమల్లోకి వస్తుంది. ఈ పథకం కేవలం హామీ కాదు. ఒక గ్యారంటీ' అని చెప్పారు.'భారతీయ ఝూటా పార్టీ (బీజేపీని ఉద్దేశించి) ఎన్నికల్లో ఎన్నో హామీలు ఇచ్చింది. విదేశీ బ్యాంకుల్లో ఉన్న బ్లాక్ మనీని బయటికి తీసుకొస్తామని చెప్పింది. రెండు కోట్ల ఉద్యోగ నియామకాలు చేపడుతామని ప్రచారం చేసింది. ఒక్కొక్కరి ఖాతాలో రూ.15 లక్షలు జమచేస్తామని తెలిపింది. కానీ వాటిలో ఏ ఒక్క హామీని కూడా బీజేపీ నెరవేర్చలేదు. దేశాన్ని నాశనం చేశారు. పైగా వాళ్లు అబద్ధాలు ప్రచారం చేస్తారు. వాళ్ల అబద్ధాలను జనం నమ్మే పరిస్థితిలో లేరు' అని సంజయ్ సింగ్ అన్నారు.

# ఆ ఆస్పత్రి నిర్వాకం తెలిస్తే షాక్ అవ్వాల్సిందే.. వీళ్ల దోపిడీ మామూలుగా లేదుగా

**మంచిర్యాల:** మానవత్వం మంటకలిసి పోతోంది. ప్రాణాలు నిలబెట్టాల్సిన కొంతమంది వైద్యులు కాసుల కోసం కక్కుర్తిపడుతున్నారు. మనుషుల ప్రాణాలు నిలబెట్టడం కంటే డబ్బే ప్రధానంగా పని చేస్తూ వైద్య వృత్తికి కళంకం తెస్తున్నారు. ఎంతో మంది డాక్టర్ల పేదలకు సేవ చేసేందుకు అతి తక్కువ ఫీజులు తీసుకుని వైద్యం చేస్తుంటే, మరికొంతమంది మాత్రం శవాలకు సైతం చికిత్స చేస్తూ అందినకాడికి దోచుకుంటున్నారు. దేవుడిలా కొలిచి దండం పెట్టాల్సిన స్థితి నుంచి కాలర్ పట్టుకుని ప్రశ్నించే దుస్థితి తెచ్చుకుంటున్నారు.మంచిర్యాలలో ఠాగూర్ సినిమా సీన్ రిపీట్ అయ్యింది. ఈ సినిమాలో కాసుల కోసం కక్కుర్తిపడిన ఓ ప్రైవేటు ఆస్పత్రి వైద్యులు చనిపోయిన వ్యక్తికి సైతం చికిత్స చేస్తారు. లక్షలు రూపాయల బిల్ వేసి రోగి జేబులు గుల్ల చేయాలని చూస్తారు. అయితే వైద్యులు, ఆస్పత్రి యాజమాన్యానికి కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి షాక్ ఇస్తారు. చనిపోయిన వ్యక్తికి ట్రీట్మెంట్ చేసిన వైద్యుల బాగోతాన్ని బట్టబయలు చేస్తారు. ఈ సీన్ ఠాగూర్ సినిమాకే హైలేట్‌గా నిలుస్తుంది.అయితే తాజాగా అలాంటి ఘటనే మంచిర్యాలలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చోటు చేసుకుంది. శ్రీనివాస్ అనే వ్యక్తి అనారోగ్యానికి గురికావడంతో కుటుంబసభ్యులు ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అతన్ని పరీక్షించిన వైద్యులు ఆస్పత్రిలో జాయిన్ చేసుకుని చికిత్స ప్రారంభించారు. అయితే పరిస్థితి విషమించి బాధితుడు శ్రీనివాస్ మృతిచెందారు. అయినా విషయం తమకు చెప్పకుండా చనిపోయిన వ్యక్తికి వైద్యం చేసినట్లు నటించారని రోగి తరఫు బంధువులు ఆరోపిస్తున్నారు. ఒకటి కాదు, రెండు కాదు.. ఏకంగా రూ.4.5 లక్షల బిల్లు వేసి షాక్ ఇచ్చారని రోగి బంధువులు చెప్తున్నారు. శ్రీనివాస్ చనిపోయి రెండ్రోజులు అవుతున్నా.. మృతదేహాన్ని మాత్రం అప్పగించడం లేదని వాపోతున్నారు. నగదు చెల్లిస్తేనే శవాన్ని ఇస్తామంటూ ఆస్పత్రి యాజమాన్యం చెప్తోందని మండిపడుతున్నారు. దీంతో విసిగిపోయిన బాధితులు ఆస్పత్రి



ఎదుట నేడు ఆందోళనకు దిగారు. చనిపోయిన వ్యక్తికి వైద్యం చేసి దోపిడీ చేస్తున్న ఆస్పత్రి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. శ్రీనివాస్ మృతదేహం కోసం రెండ్రోజులుగా నిరీక్షిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# అన్నిమతాలకు ప్రాధాన్యత పెంచిన ఘనత కేసీఆర్‌దే : ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

**సూర్యాపేట :** యేసుక్రీస్తు బోధనలు అందరికీ ఆదర్శనీయమని.. అందరి ప్రార్థనలు ఫలించి ప్రశాంతంగా జీవించాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నిర్మల మాతా చర్చ్, సిల్వి సిలోయం చర్చ్, గ్రేస్ చర్చ్, మన్నా చర్చ్, సెయింట్ బాప్టిస్ట్ చర్చిలలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. అన్ని మతాల ప్రధాన పండగలను అధికారికంగా నిర్వహిస్తూ వాటి ప్రాధాన్యత పెంచిన ఘనత కేసీఆర్‌దే అని స్పష్టం చేశారు. గత పదేండ్లుగా ఆయా మతాల ప్రధాన పండుగలను అధికారికంగా నిర్వహించుకుంటూ మరింత ఐక్యతను పెంచుకున్నామన్నారు.



క్రిస్మస్, రంజాన్, దసరా పండుగలకు ప్రత్యేక విందులు, దుస్తులు, సామాగ్రిని పంచుతూ గంగా, జమున, తహజీబ్‌లకు నిలయంగా తెలంగాణ సమాజాన్ని తయారు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. అన్ని మతాల ఆశీర్వాదాలు ప్రజలందరిపై ఉండి తెలంగాణ సమాజం మరింత అభివృద్ధి పథంలో నడవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమల్ల అన్నపూర్ణ, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గోపగాని వెంకట్ నారాయణ గౌడ్, నాయకులు నంద్యాల దయాకర్ రెడ్డి, ఉప్పల ఆనంద్, మారుపెద్ది శ్రీనివాస్ గౌడ్, నెమ్మది బిక్షం, జీడీ భిక్షం, తూడి నరసింహారావు, పూర్ణ శశికాంత్, తాహెర్ పాషా, బత్తుల జానీ, గండూరి కృపాకర్‌లతో పాటు ఆయా చర్చిల పాస్టర్లు, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మైనార్టీ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెళ్లి చేసుకో.. పెళ్లి కొడుకును దోచుకో.. ఒంటరి పురుషులే ఈ కిలాడీ టార్గెట్స్..!

**హైదరాబాద్ :** ఆమె నిత్య పెళ్లి కూతురు..! ఒంటరి పురుషులే లక్ష్యంగా తన బృందంతో కలిసి గాలం వేస్తుంది..! బుట్టలో పడిన వారిని పెళ్లి చేసుకుంటుంది..! వారి ఇంట్లో ఇల్లాలుగా అడుగుపెడుతుంది..! కలిసి కాపురం చేస్తుంది..! అవకాశం చిక్కగానే ఇంట్లోని నగదు, నగలు తీసుకుని ఉడాయిస్తుంది..! ఇలా ఒకరి తర్వాత ఒకరిని ఏకంగా ఆరుగురిని మోసం చేసింది..! తాజాగా ఏడో వ్యక్తిని మోసం చేసే ప్రయత్నంలో తన టీమ్‌తో సహా పోలీసులకు చిక్కింది..!వివరాల్లోకి వెళ్తే.. పూనమ్, సంజనా గుప్తా, విమలేశ్ వర్మ, ధర్మేంద్ర ప్రజాపతి నలుగురూ ఒక ముఠాగా ఏర్పడ్డారు. వీరిలో పూనమ్ పెళ్లి కూతురులా, సంజనా ఆమెకు తల్లిలా వ్యవహరిస్తుంది. విమలేశ్, ధర్మేంద్ర ఒంటరి పురుషులు ఎక్కడ ఉన్నారా.. అని టార్గెట్స్ కోసం వెతుకుతారు. టార్గెట్ దొరకగానే అమ్మాయిని చూపిస్తామని,



అందుకు రూ.1.5 లక్షలు ఫీజుగా చెల్లించాలని అంటారు.అవతలి పార్టీ అందుకు ఒప్పుకోగానే పూనమ్, సంజనాల దగ్గరికి తీసుకెళ్తారు. వారు మాట్లాడుకున్న తర్వాత ఇద్దరికి పెళ్లి జరిపిస్తారు. అనంతరం పూనమ్ పెళ్లి కొడుకుతో అతని ఇంటికి వెళ్తుంది. అక్కడ అవకాశం చిక్కేదాక అతనితో కాపురం చేస్తుంది. అవకాశం చిక్కగానే ఆ ఇంట్లోని నగదు, నగలు తీసుకుని పరారవుతుంది. ఇదే క్రమంలో తాజాగా ఉత్తరప్రదేశ్‌లోని బాందా జిల్లాకు చెందిన శంకర్ ఉపధ్యాయ్ అనే వ్యక్తిని ఈ ముఠా టార్గెట్ చేసింది.విమలేష్, ధర్మేంద్ర అతనితో మాట్లాడి పూనమ్, సంజనాలతో మాట్లాడించారు. అయితే శంకర్ ఉపాధ్యాయ్‌కి వారు తీరుపై అనుమానం కలిగింది. దాంతో రూ.1.5 లక్షలకు ముట్టజెప్పేందుకు నిరాకరించాడు. దాంతో పూనమ్ ముఠా అతడిని బెదిరించింది. తప్పుడు కేసు పెట్టి జైల్లో వేయిస్తామని హెచ్చరించింది. దాంతో తనకు ఆలోచించుకోవడానికి సమయం కావాలని చెప్పి అతడు అక్కడి నుంచి బయటపడ్డాడు. తర్వాత పోలీసులను ఆశ్రయించాడు.

# ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ నిజస్వరూపాన్ని తెలియజేయాలి.. కిషన్ రెడ్డి పిలుపు



**హైదరాబాద్ :** ప్రజాస్వామ్యంపై మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. అంబేద్కర్ బతికినన్ని రోజులు ఆయన్ను కాంగ్రెస్ అవమానించిందని అన్నారు. హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో వాజ్‌పేయి శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల్లో పోటీ చేసిన అంబేద్కర్‌ను కాంగ్రెస్ ఓడించిందని తెలిపారు. మంత్రిగా ఉన్న అంబేద్కర్‌తో నెహ్రూ రాజీనామా చేయించారని పేర్కొన్నారు.1954 నుంచి 88 వరకు నెహ్రూ, ఇందిరాగాంధీ సహా 21 మందికి కాంగ్రెస్ భారతరత్న ఇచ్చిందని.. కానీ అంబేద్కర్‌ను ఎందుకు విస్మరించిందో సమాధానం చెప్పాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో అంబేద్కర్ ఫొటో కూడా ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్న పార్టీ బీజేపీ అని కిషన్ రెడ్డి తెలిపారు. అబద్ధాలతో ముందుకు వెళ్తున్న పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. దేశ ప్రజల స్ఫూర్తి ప్రదాత వాజ్‌పేయి అని.. భారత దేశ వైభవాన్ని, నైతిక విలువలకు ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. ఆయన ఎప్పుడూ పదవులకు ఆశపడకుండా నిస్వార్థంగా పనిచేశారని చెప్పారు. ఒక్క ఓటుతో అధికారం కోల్పోయినా ప్రజా తీర్పు కోరి మళ్లీ అధికారంలోకి వచ్చారని గుర్తుచేశారు. మోదీ ప్రభుత్వం వాజ్‌పేయి ఆశయాలను తూచా తప్పకుండా అమలు చేస్తుందని చెప్పారు. కుటుంబ రాజకీయాలకు కాంగ్రెస్ తీసుకొచ్చిందని మండిపడ్డారు.

# వేములవాడ రాజన్న సన్నిధిలో మాంసాహార భోజన ప్యాకెట్లు పంపిణీ

**రాజన్న పవిత్రతను దెబ్బతీసారు అంటున్న బిజెపి నేతలు - పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు**




**వేములవాడ** పవిత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో మేరి క్రిస్టమస్ పేరును ముద్రించి మాంసాహార భోజనాలను పంపిణీ చేసి దేవాలయ పవిత్రతను హిందువుల మనోభావాలను కోట్లాది మంది ఆరాధించే పరమ పవిత్ర మైన పుణ్యక్షేత్రాన్ని అపవిత్రం చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పట్టణ బిజెపి పార్టీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇంతటి సంఘటన జరుగుతున్న నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో బిజెపి పార్టీ పక్షాన ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు, బిజెపి పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# ప్రశ్నించే గొంతుక కమ్యూనిస్టులు

**- ఎర్రజెండా లేకపోతే ప్రజా సమస్యలు చర్చకేరావు**
**- సిపిఎం రాష్ట్ర మహాసభల సందర్భంగా ఆహ్వాన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ జే.మల్లికార్జున్ కు ఏషియన్ పెయింట్స్ కార్మికులు విరాళాలు అందజేత**



**పటాన్ చెరు :** ప్రశ్నించే గొంతుక కమ్యూనిస్టులని ఎర్రజెండా లేకపోతే ప్రజా సమస్యలు చర్చకేరావని సిపిఎం రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ జే.మల్లికార్జున్ అన్నారు. బుధవారం పటాన్ చెరు పట్టణంలోని శ్రామిక భవన్ లో సిపిఎం రాష్ట్ర మహాసభల సందర్భంగా ఏషియన్ పెయింట్ కార్మికులు విరాళాలు అందజేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ.. దేశంలో ఎర్రజెండా లేకపోతే ప్రజా సమస్యలు చర్చకే రావని ఆయన అన్నారు. ఎర్రజెండా ఉండడం వల్లనే చట్టసభలలో ప్రజా సమస్యలపై నిలదీయడం జరుగుతుందని, పోరాటం చేయడం జరుగుతుందని అన్నారు. ఎర్రజెండ లేకపోతే దేశంలో ప్రజల తరపున, పేదల తరపున ప్రశ్నించే వాళ్ళే ఉండరని తెలిపారు. ప్రజలకు సంబంధించింది ఏ ఒక్క సమస్యను కూడా అడిగేవాళ్లు ఉండరని, అందుకే ఎర్రజెండా బలపడాలని, కమ్యూనిస్టులు ఉండాలని చెప్పారు. కమ్యూనిస్టులు లేని దేశాలు ఎలా ఉన్నాయో ఒకసారి చూడాలని ఆయన గుర్తు చేశారు. కమ్యూనిస్టులు బలంగా ఉన్నచోట, అధికారం ఉన్నచోట ఆయా దేశాలు అభివృద్ధి చెందుతున్నాయని, ప్రజల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయన్నారు. కమ్యూనిస్టులు బలంగా ఉన్నచోట ప్రజా సమస్యలు పరిష్కారం అవుతున్నాయని, ప్రజా పోరాటాలు ఉధృతంగా కొనసాగుతున్నయని తెలిపారు. వచ్చే నెల 25 నుండి 28 వరకు జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. విరాళాలు అందజేసిన ఏషియన్ పెయింట్స్ కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.రాజయ్య, ఏషియన్ పెయింట్ కార్మిక నాయకులు మనీ రాజు, బిఎస్ రెడ్డి, రాజా, ముత్యాలయ్య, గట్టయ్య, జనార్ధన్, తదితర కార్మికులు పాల్గొన్నారు.

# వేములవాడ పట్టణంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



**వేములవాడ**

వేములవాడ పట్టణంలోని గీత విద్యాలయం 2004-05 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు బుధవారం మంజునాథ ఫంక్షన్ హాల్లో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కాసేపు ముచ్చటించి... అనంతరం అందరూ కలిసి ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వేములవాడ కౌన్సిలర్ లునిమ్మచెట్టి విజయ్, గోలీ మహేష్, చల్మెడ పీఏ %ఎజ%. మహేష్ రెడ్డి, ఉపాధ్యాయులు రాజేందర్, దేవేందర్, శశికాంత్, రజిత, అమ్మాయి, రమేష్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# కరుణామయుడు ఏసుక్రీస్తు

**- క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**




**పటాన్ చెరు :** కరుణామయుడు ఏసుక్రీస్తు బోధనలు, జీవితం ప్రతి ఒక్కరికి అనుసరనీయమని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని పటాన్ చెరు మండలం పాటి గ్రామ చౌరస్తాలో గల మరనాత చర్చిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచవ్యాప్తంగా అతి పెద్ద పండుగ క్రిస్మస్ అన్నారు. విశ్వ శాంతి దూత, దేవుని కుమారుడు భూమి మీద అడుగు పెట్టిన శుభదినం అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ పరమత సహనం, దైవ చింతన అలవాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు వెంకటేష్, ధనరాజ్ గౌడ్, చర్చి నిర్వాహకులు భాస్కర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

**- పూజలో పాల్గొన్న టీజేఎస్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**



**- సంగారెడ్డి :-** సంగారెడ్డి మండలంలోని ఇస్మాయిల్ ఖాన్ పేట దుర్గ భవాని దేవాలయంలో బక్క బలరాం గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భజన బృందం ఆధ్వర్యంలో పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి టీజీఐఐ సీ చైర్ పర్సన్ నిర్మలారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు,మాల ధారణ స్వాములు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ కు ఘన స్వాగతం పలికిన నీలం మధు..

**ముఖ్యమంత్రి తో పాటు హాజరైన పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్,మంత్రులు దామోదర రాజ నరసింహ,కొండా సురేఖ,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..**




**పటాన్ చెరు :** మెదక్ పార్లమెంట్ పరిధిలోని ఏడుపాయల దుర్గా భవాని ఆలయంతో పాటు క్రిస్టమస్ సందర్భంగా మెదక్ చర్చి లో జరిగిన శతాబ్ది వేడుకల్లో పాల్గొనడానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టేడ్ క్యాండీడేట్ నీలం మధు ముదిరాజ్ ఘన స్వాగతం పలికారు. బేగంపేట నుంచి హెలికాప్టర్ ద్వారా ఏడుపాయల చేరుకున్న సీఎం రేవంత్ తో పాటు పీసీసీ,మంత్రులకు హెలిప్యాడ్ వద్ద పుష్పగుచ్ఛం అందించి గ్రాండ్ వెల్కమ్ చెప్పారు.అనంతరం ముఖ్యమంత్రి తో పాటు పీసీసీ మహేష్ గౌడ్,మంత్రులు దామోదర రాజనరసింహ,కొండా సురేఖ,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఎంపీ సురేష్ షెట్కర్, ఎమ్మెల్యే రోహిత్, సంజీవ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మతరావు, టీజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి,డీసీసీ ప్రెసిడెంట్ ఆంజనేయులు గౌడ్, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి,గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి,నియోజకవర్గ ఇంచార్జిలు రాజీ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,పూజల హరికృష్ణ గార్లతో కలిసి ఏడుపాయల వనదుర్గ అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకుని ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం వారితో కలిసి మెదక్ చర్చికి బయలుదేరి వెళ్లి చర్చి వంద సంవత్సరాల వేడుకతో పాటు క్రిస్టమస్ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు..

# వేములవాడలో అటల్ బిహారి వాజ్ పేయి జయంతి వేడుకలు



. **వేములవాడ** భారత మాజీ ప్రధాని భారతరత్న భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు ముఖ్యులు అయినటువంటి అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి సందర్భంగా బుధవారం వేములవాడ బిజెపి కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విలువలతో కూడిన రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనం అను పరీక్షల ద్వారా భారత అను శక్తిని ప్రపంచానికి చాటిన ధీశాలి ప్రతిపక్షలతో సైతం శభాష్ అనిపించుకున్న మహానేత అనేకమైన విప్లవాత్మక నిర్ణయాలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపిన మహా నాయకుడు పార్లమెంటు సాక్షిగా వారి అనేక ప్రసంగాల ద్వారా జీవించడం అయిన దేశం కోసమే మరణించడం అయిన దేశం కోసమే అని చాటుకున్న భరతమాత ముద్దుబిడ్డ శ్రీ అటల్ బిహారీ వాజ్పేయి సేవలను మననం చేసుకుంటూ ఈరోజు నరేంద్ర మోడీ పాలనలో భారత్ వికసిత్ భారత్ లక్ష్యంగా కొనసాగుతుందంటే కారణం ఆరోజు వారు చూపిన మార్గమే వారు చూపిన మార్గంలోనే ఈరోజు నరేంద్ర మోడీ పాలన కొనసాగడం దాన్లో భాగంగానే ఈరోజు సుపరిపాలన దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని తెలుపుతూ వారి సేవలను మననం చేసుకోవడం జరిగింది

ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ బిజెపి పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు ,రూరల్ మాజీ ఎంపీపీ బండ మల్లేశం ,పిన్నింటి హనుమన్లు, అక్క పెల్లి వివేక్ రెడ్డి ,గుడిసె మనోజ్ ,రేగుల రాజకుమార్ ,నామాల శేఖర్ బిల్ల కృష్ణ, నేరెళ్ల సాయికుమార్,మమిండ్ల లక్ష్మీరాజం ,రేగుల శ్రీకాంత్ జవాజి రాజశేఖర్, సగ్గు రాహుల్ ,అన్నం నరసయ్య నగేష్ ,రమేష్ బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేములవాడలో యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

**రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సై మారుతి చేతుల మీదుగా పంపిణీ**




**వేములవాడ :**

వేములవాడ పట్టణంలో చలి తీవ్రతకు తట్టుకోలేక దేవాలయం సమీపంలో వున్న యాచకులకు, నిరాశ్రయులకు యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి దుప్పట్లు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమం కు వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, రూరల్ ఎస్ ఐ మారుతీ హాజరై దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం ఇన్స్పెక్టర్ మాట్లాడు తూ యువ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందిస్తూ పోలీస్, ఆర్మీ ఉద్యోగాల కోసం శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థులు మరియు ఉద్యోగం లో చేరిన యువతీ యువకులు ఇలాంటి సేవా కార్యక్రమాలలో పాల్గొని సమాజ సేవ చేయటం అభినందనీయం అని భవిష్యత్ లో మరింత సమర్థవంతంగా డ్యూటీ చేస్తూ సమాజాన్ని రక్షిస్తారు అని యువకులను అభినందించారు. అనంతరం యువ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కానిస్టేబుల్ గొడిశెల రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ రాత్రి వేళలో పట్టణం లో తిరుగుతూ ఎవరికైతే దుప్పటి లేదో వారిని గుర్తించి దుప్పట్లు పంపిణీ చేయటం జరిగింది అని,రానున్న రోజుల్లో చలి తీవ్రత ఎక్కువ అవుతుంది కాబట్టి మీ మీ ఏరియాలలో ఎవరైనా అభాగ్యులు ఉంటే వారికి కప్పుకోడానికి దుప్పట్లు లేనట్టు అయితే దుప్పట్లు దానం చేసి మానవత్వం చాటుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో యువ ఫౌండేషన్ ఉద్యోగులు ప్రశాంత్,గంగరాజు, అరుణ్ సింగ్, అరవింద్ అభ్యర్థులు రామ్ కుమార్,సాయి, రాకేష్ ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ గడ్డం ప్రశాంత్ చిన్నారులు సిరి చందన, అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

# యేసు నామస్మరణతో మారు మోగిన ప్రార్థన మందిరాలు

**వేములవాడలోని బాలనగర్ చర్చిలో కన్నుల పండుగ గా మేరీ క్రిస్మస్ వేడుకలు**




**వేములవాడ :** సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా బుధవారం జరిగాయి. ప్రార్ధనా మందిరాలను అందంగా ముస్తాబు చేశారు. విద్యుద్దీ పాలతో సర్వాంగ సుంద రంగా అలంకరించారు. మంగళవారం రాత్రి9 గంటల నుంచి 12గంటల వరకు పలు కార్యక్రమాలు, సామూహిక ప్రార్థనలను చేపట్టారు. ప్రత్యేక ప్రార్థనలతో రోజును ప్రారంభించారు. క్రిస్మస్ పండగవేళ . క్రీస్తు జన్మదినాన్ని పుర స్కరించుకుని పలువురు ప్రముఖులు క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. వేములవాడలోని బాలనగర్ లో గల చర్చిలో క్రీస్తు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి పట్టణంలోని వివిధ చర్చిలోనూ ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. తెల్లవారు జామున ప్రాతకాల ఆరా ధనతో వేడుకలు షురూ అయ్యాయి.

వేములవాడ తో పాటు పలు గ్రామాల్లో ఏర్పాటుచేసిన క్రిస్మస్ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని క్ సోదరీ సోదరీమణులకు శుభాకాంక్షలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# వేములవాడ రాజన్న ఆలయంలో భక్తుల సందడి




**వేములవాడ :** వేములవాడ రాజ రాజేశ్వరస్వామి దేవస్థానంలో బుధవారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి తర లివచ్చిన భక్తులు ఆలయ కల్యాణకట్టలో తల నీలా లు సమర్పించి ధర్మగుండంలో పవిత్రస్నానాలు ఆచరించారు. అనంతరం స్వామివారిని దర్శించుకొని తరించారు. కోడెమొక్కుల క్యూలైన్లో సుమారు రెండు గంటలపాటు నిరీక్షించారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడెమొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శనం చేసుకున్నారు స్వామి వారిని దర్శనం చేసుకునేందుకు భక్తులు క్యూ లైన్ లో నిలబడ్డారు భక్తులకు ఆలయ అధికారులు శీఘ్ర దర్శనం ఏర్పాట్లను చేశారు బుధవారం స్వామివారి దర్శించుకునేందుకు 40 వేల 51 మంది భక్తులు వచ్చినట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## భక్తిశ్రద్ధలతో క్రిస్టమస్ వేడుకలు



**నారాయణఖేడ్ న్యూస్ (పెద్ద శంకరంపేట )డిసెంబర్ 25** క్రిస్టమస్ పండుగ సందర్భంగా పెద్దశంకరపేట మండల పరిధిలో గల చర్చిలలో క్రిస్టమస్ వేడుకలను భక్తిశ్రద్ధలతో భక్తులను నిర్వహించుకున్నారు బుధవారం మండల కేంద్రంలో ఉన్న సి ఎస్ ఐ ప్రార్ధన మందిరం తో పాటు పలు గ్రామాల్లో ఉన్న ప్రార్థనా మందిరంలో ఫాదర్ ల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు సిఎస్ఐ చర్చిలో దేవవరం పాస్టర్ ఆధ్వర్యంలో యేసుక్రీస్తు బోధనలు వివరిస్తూ భక్తులు పండుగలు నిర్వహించుకున్నారు ప్రతి ఒక్కరు శాంతియుతంగా ఉంటూ సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి సల్పాలని ఈ సందర్భంగా పాస్టర్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో చార్లెస్ వాకర్ భూషణం స్టీవార్డ్ సుమంగళ సన్నీ డెబిట్ పాల్ సుహాసిని పద్మారావు కమల పౌలు తదితరులు పాల్గొన్నారు

## వాజపాయ్ సేవలు చిరస్మరణీయం



**నారాయణఖేడ్( పెద్ద శంకరంపేట) డిసెంబర్ 25.** దివంగత మాజీ ప్రధాని. భారతరత్న. అటల్ బిహారీ వాజ్ పాయ్ గారి సేవలు చిరస్మరణీయమని పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్ అన్నారు.. బుధవారం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో వాజ్ పాయ్ శతజయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. అటల్ బిహారీ వాజ్ పాయ్ సమర్థవంతంగా సుస్థిర అభివృద్ధి ధ్యేయంగా ప్రధానమంత్రిగా సేవలు అందించారని గుర్తు చేశారు.. ఆయన హయాంలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు.. ఆయన స్ఫూర్తితో ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ ముందుకు సాగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు.. నాయకులు శ్రావణ్ కుమార్.. మంగళి కృష్ణ.. బొగుడాల కృష్ణ.. ఆంజనేయులు వెంకటేశం ఆయా గ్రామాల కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు..

## ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ



**నారాయణఖేడ్ డిసెంబర్ 26( పెద్ద శంకరంపేట )డిసెంబర్ 25** అయ్యప్ప స్వామి పడిపూజ వేడుకలను పెద్ద శంకరంపేట పట్టణంలో బుధవారం అయ్యప్ప స్వాములు ఘనంగా నిర్వహించారు పట్టణానికి చెందిన ప్రవీణ్ కుమార్ గౌడ్ కన్య స్వామి స్వగృహంలో రామచంద్రాచారి గురుస్వామి ఆధ్వర్యంలో పడిపూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు విఘ్నేశ్వర సుబ్రహ్మణ్య అయ్యప్పస్వామి లను ఆవాహనం చేసి హెూమాలు నిర్వహించి పడిపూజ కార్యక్రమాన్ని గురుస్వామి నిర్వహించగా పలువురు గురు స్వాముల ఆధ్వర్యంలో బజానాది కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు పెద్ద శంకరంపేట పట్టణంలో దాదాపు 110 మంది స్వాములు అయ్యప్ప మాల ధరించి గత 40 రోజులుగా భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక చింతన లో లీనమై పూజలు నిర్వహిస్తూ వస్తున్నారు ఈ సందర్భంగా చారి గురుస్వామి మాట్లాడుతూ ముఖ్యంగా ఈ ప్రాంతంలో యువకులు ఆధ్యాత్మిక చింతన వైపు నడుస్తుండడం అభినందనీయమని అన్నారు నేటి సమాజంలో యువకులు ఎందరు చెడు అలవాట్లకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని కానీ ఈ ప్రాంతంలో భక్తి భావంతో సమాజాభివృద్ధి చింతనతో యువకులు ముందుకు రావడం గర్వించదగ్గ విషయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు 18 మెట్ల పడిపోయి కర్పూరాన్ని వెలిగిస్తూ తమలో దాగివున్న చెడును దూరం చేసి ఆధ్యాత్మిక చింతన వైపు తమను నడిపించాలని అయ్యప్ప స్వాములు మొక్కుకున్నారు అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో బాయికాడ రాములు గురుస్వామి పరంధామ్ గురుస్వామి సాయిరాం గురు స్వామి సుధీర్ చంద్ర గురుస్వామి సురేంద్ర గురుస్వామి తోపాటు తాజా మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ గంట స్వామి తోపాటు కన్నె కత్తి గద స్వాములు పాల్గొన్నారు

## ఒడిశా గవర్నర్ గా నియమితులైన డా.కంభంపాటికి శుభాభినందనలు



**( విజయవాడ), డిసెంబర్ 25:** నాలుగు దశాబ్దాలకు పైగా రాజకీయానుభవం గడించిన, ప్రజాసంబంధాల చరిత్ర కలిగిన డాక్టర్ కంభంపాటి హరిబాబు%ొ% దక్షిణాది రాష్ట్రాల్లో కీలకమైన ఒడిశా రాష్ట్ర గవర్నర్ గా నియమితులు కావడం పట్ల సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు అభినందనలు తెలిపారు. భారతీయ జనతా పార్టీ ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షునిగా, విశాఖపట్నం శాసనసభ్యునిగా, పార్లమెంట్ సభ్యునిగా నిస్వార్థ సేవలు అందించిన హరిబాబు, 2021 నవంబర్ 6న మిజోరం రాష్ట్ర గవర్నర్ గా నియమితులయ్యారు. ఆయన స్వస్థలమైన ప్రకాశం జిల్లా తిమ్మసముద్రంలోని శ్రీ గోరంట్ల వెంకన్న సంస్కృత కళాశాలలో తాను ఐదేళ్లపాటు భాషా ప్రవీణ చదివి, ప్రస్తుతం కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం గౌరవాధ్యక్షునిగా వ్యవహరిస్తున్నట్టు తెలిపారు. కొంతకాలం ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఆచార్యునిగా పనిచేసిన డాక్టర్ హరిబాబుతో 1978 నుంచి తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయంటూ నిమ్మరాజు ఆయనకు శుభాభినందనలు తెలిపారు.

# జిల్లాలో ఆశావహుల ఆశలు గల్లంతు

- పంచాయతీల్లో రిజర్వేషన్ల పర్వం..
- ఇకపై ఐదేళ్లకోసారి కోటా మార్పు
- మండలానికి ఐదుగురు ఎంపిటిసిలు
- ఉప సర్పంచ్‌ను తొలగించే అవకాశం

**వికారాబాద్ డిసెంబర్ 25 :** రాష్ట్రంలో పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించడంతో జిల్లా లో ఇక మీదట పంచాయతీల్లో రాజకీయ ముఖ చిత్రం మారబోతోంది.రాబోయే పంచాయతీ ఎన్నికల కోసం పలు సంస్కరణలను కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా ముగిసిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపాదించగా ఆ చట్ట సవరణ బిల్లు ఉభయ సభల్లో ఆమోదం పొందింది. దీంతో గవర్నర్ ఆమోదముద్ర వేసిన తర్వాత చట్టం అమల్లోకి రాబోతోంది. ఈ చట్టం లో పలు కీలకాంశాలను ప్రతిపాదించడం ద్వారా పంచాయతీ ఎన్నికల నాటికి రాజకీయంగా పలు ప్రాధాన్యతలు చోటు చేసుకోనున్నాయి.ముఖ్యంగా రిజర్వేషన్ల అంశంపై గ్రామ స్థాయి నుంచి పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.గత ప్రభుత్వం 2018 లో పదేళ్ల పాటు ఇదే రిజర్వేషన్లు కొనసాగేలా చేసిన చట్టాన్ని ఇప్పుడు సవరించడం వల్ల రిజర్వేషన్ల అంశం మళ్లీ తెరమీదకు వచ్చింది.కొత్త చట్ట సవరణ వల్ల పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్‌లలో రిజర్వేషన్లు తారుమారు కాబోతున్నాయి.స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్లు మారనున్నట్లు ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో పోటీ చేసేందుకు ఎప్పటినుంచో రంగం సిద్ధం చేసుకుంటున్న ఆశావహులు ఇప్పుడు డైలమాలో పడిపోయారు.పదేండ్లపాటు రిజర్వేషన్లు అమలులో ఉండేలా గత ప్రభుత్వం నిర్ణయం తీసుకుని మంత్రివర్గ ఆమోదం తెలిపింది.ఆ రిజర్వేషన్ల ప్రకారమే ఈసారి కూడా రిజర్వేషన్లు అమలవుతాయని,మళ్లీ గెలిచి అధికారంలోకి రావచ్చనే ఆశావాహుల ఆశయాలకు గండిపడింది.ఆశావహులు వారు పోటీ చేయదలచుకున్న స్థానాలపై దృష్టి సారించి పలు అభివృద్ధి పనులు చేశారు.దీంతో ప్రస్తుత చట్ట సవరణ అమల్లోకి రాగానే రాజకీయంగా ప్రాధాన్యతలు, అంచనాలు మారబోతున్నాయి.

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల సమయానికి ఎంపీటీసీ, ఎంపీపీ, జెడ్పీటీసీ, జెడ్పీ చైర్మన్‌తో పాటు, మున్సిపాలిటీలు వార్డులు, మున్సిపల్ చైర్మన్ పదవుల్లో సైతం రిజర్వేషన్లు మారనున్నాయి. దీంతో తాము పోటీ చేయదలచుకున్న స్థానం ఎక్కడ రిజర్వేషన్ అవుతుందో అనే భయంతో ఆశావహులు ప్రస్తుతం స్తబ్ధతగా ఉన్నారు. రిజర్వేషన్ల ప్రక్రియ ప్రకటించిన అనంతరం తమ తమ ప్రయత్నాలను ముమ్మరం చేయాలన్న ఆలోచనలతో అడుగులు ముందుకు వేస్తున్నారు. ఇప్పటి వరకు తమకే ఉంటాయి



అనుకున్న రిజర్వేషన్లు అన్నీ మారుతుండడంతో కిందిస్థాయి రాజకీయాలలోనూ పలు మార్పు లు చేర్పులు ఉంటాయి అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. సర్పంచ్, ఎంపీటీసీలతో పాటు ఆయా మున్సిపాలిటీలలోనూ వార్డు మెంబర్ల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశాలు ఉంద ని తెలుస్తోంది. చట్టసవరణలో పలు కీలకాంశాలు ఇలా..

**- ప్రతిసారి రిజర్వేషన్లు మార్పు**

పంచాయతీరాజ్ చట్టాన్ని తాజాగా సవరించడం ద్వారా రిజర్వేషన్ల అంశంతో పాటు పలు ఇతర నిబంధనలు అమల్లోకి రాబోతున్నాయి. ఇక పంచాయతీరాజ్‌లో ఒకే విడత రిజర్వేషన్ విధానం అమల్లోకి వస్తుంది. పంచాయతీరాజ్ వ్యవస్థలో భాగమైన గ్రామపంచాయతీలు, మం డల, జిల్లా పరిషత్‌లలో రిజర్వేషన్లు ఇక నుంచి ప్రతిసారి ఎన్నికల సమయంలో మారనున్నా యి. గత ప్రభుత్వంలో చేసిన చట్ట సవరణ వల్ల రిజర్వేషన్లు రెండు పర్యాయాలు అమల్లో ఉం డగా, దీనిని తొలగిస్తూ పంచాయతీరాజ్ చట్టం లో సవరణలు చేశారు. దీంతో ఐదేళ్లకోసారి పంచాయతీ ఎన్నికలు జరిగితే అప్పుడు మరోసారి రిజర్వేషన్లను ప్రభుత్వం ప్రకటిస్తుంది.

ప్రతి మండలానికి కనీసం

**- అయిదుగురు ఎంపీటీసీలు**

ప్రతి మండలంలో కనీసం ఐదుగురు ఎంపిటిసిలు ఉండే విధంగా ప్రభుత్వం ఈ చట్టంలో సవరణ చేసింది. ప్రస్తుతం ఉన్న చట్టంలో జనాభా ప్రాతిపదికన ఉండడంతో కొన్ని చోట్ల ఇద్దరు, ముగ్గురు, మరికొన్ని చోట్ల ఐదుగురు, మరికొన్ని చోట్ల పది మంది ఎంపిటిసిలు ఉన్నారు. దీంతో ముగ్గురు ఎంపిటిసిలు ఉన్నచోట్ల పరిపాలనాపరమైన కొన్ని ఇబ్బందులు తలెత్తుతుండడంతో ఈ నిబంధనను సవరించాలని ప్రజాప్రతినిధులు, ఆయా సంఘాలు ప్రభుత్వంపై చాలా రోజులు గా ఒత్తిడి తెచ్చాయి. దీంతో చట్టసవరణకు ప్రతిపాదించిన అంశాల్లో ఇక నుంచి ప్రతి మండల పరిషత్ పరిధిలో కనీసం అయిగురు ఎంపిటిసిలు ఉండేలా నిబంధనను పొందుపర్చారు.

**- కలెక్టర్‌కి ఉప సర్‌పంచ్‌ను తొలగించే అధికారం**

గత ప్రభుత్వంలో అమల్లో ఉన్న చట్టంలో పేర్కొన్న నిబంధనల్లో ముఖ్యమైనది కలెక్టర్‌కు పంచాయతీలకు ఉన్న అధికారం. సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న వ్యక్తి ప్రభుత్వ ఆదేశాలు అమలు చేయకపోవడం, నిధుల దుర్వినియోగానికి పాల్పడితే ఆ సర్పంచ్‌ను సస్పెండ్ చేసే అధికారం జిల్లా కలెక్టర్‌కు ఉండేది. అయితే ఆ తర్వాత ఉప సర్పంచ్‌గా ఉన్న వ్యక్తి సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించినప్పుడు అతడు కూడా అవినీతికి పాల్పడితే తొలగించే అధికారం కలెక్టర్‌కు ఉండేది కాదు. దీనిపైనా సర్పంచ్‌ల చాంబర్, ప్రజాప్రతినిధుల సంఘాల నుంచి అనేక ఫిర్యాదులు విజ్ఞప్తులు రావడంతో పంచాయతీరాజ్ చట్టసవరణలో ఈ అంశాన్ని చేర్చింది. తాజా సవరణల్లో సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహించే ఉప సర్పంచ్‌ను కూడా సస్పెండ్ చేసే అధికారం కూడా కలెక్టర్‌కు ప్రభుత్వం అప్పగించింది.

**- ఎన్నికల వ్యయ వివరాల సమర్పణలో వార్డు సభ్యులకు మినహాయింపు**

స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్‌లతో పాటు వార్డు సభ్యులు సైతం తమ ఎన్నికల ఖర్చు వివరాలను ఎన్నికల సంఘానికి సమర్పించా ల్సి ఉండేది. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా చేపట్టిన సవరణల్లో భాగంగా వార్డు సభ్యులకు మినహాయింపు లభించింది. దీంతో ఇక మీదట జరిగే ఎన్నికల్లో వార్డు సభ్యులు ఎన్నికల ఖర్చులను సమర్పించాల్సిన అవసరం లేదు.

**- సమీప మున్సిపాలిటీల్లో 51 గ్రామ పంచాయతీలు విలీనం**

ఔటర్ రింగురోడ్డు పరిధిలోని 51 గ్రామ పంచాయతీలను సమీప పురపాలక సంఘాల్లో విలీనం చేస్తూ చట్టాన్ని సవరించారు. అలా గే రాష్ట్ర వ్యాప్తంగా 80 గ్రామ పంచాయతీలను స్థానిక పురపాలక సంఘాల్లో విలీనం చేస్తూ చట్టంలో సవరణలు చేశారు. దీంతో ఇప్పటి వరకు ఆయా పంచాయతీల పరిధిలో ఉన్న ఆశావాహులకు పదవుల్లో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది.

# హామీలు అమలు చేయ చేతకాక ప్రజల దృష్టి మళ్లించేందుకు

**- ప్రతిపక్ష నాయకుల పై రోజుకో అక్రమ కేసులు పెట్టిస్తున్న రేవంత్ రెడ్డి**
**- అధికారులపై దాడి చేసింది రైతులు కాదు కాంగ్రెస్ గూండాలు**
**- రేవంత్ రెడ్డి యాది పెట్టుకో కొడంగల్ నుండే నీ పతనం మొదలు పెడతా**
**- పరిగి లో మీడియా సమావేశంలో రేవంత్ రెడ్డి పై సంచలన వ్యాఖ్యలు చేసిన**
**- కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి**



**వికారాబాద్ డిసెంబర్ 25 పరిగి :** చెయ్యని తప్పుకు ఈ మూర?పు నిరంకుశ రేవంత్ ప్రభుత్వం నాపై తప్పుడు కేసు పెట్టి నాతో పాటు 28 మంది గిరిజన రైతులను 37 రోజుల పాటు జైల్లో పెట్టించారు. కొడంగల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పట్నం నరేందర్ రెడ్డి,గురువారం బెయిల్ పై విడుదలైన ఆయన బొంరేస్ పేట్ పోలీస్ స్టేషన్ కు వెళుతూ...పరిగి పట్టణంలో పరిగి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి,నివాసంలో మహేష్ రెడ్డి, ఇతర బిఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ....ఎన్నికలకు ముందు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు ఆరు గ్యారంటీలను ఎగ్గొట్టడానికి,ప్రజలను డైవర్ట్ చేయడానికి ముఖ్యమంత్రి తప్పుడు కేసులు పెట్టి జైలుకు పెంపారన్నారు.ఆ సంఘటనలో తన ప్రయమేమి లేదని సంఘటన జరిగిన రోజు తాను తెలంగాణ భవన్ లో ప్రెస్‌మీట్‌లో ఉన్నానని గుర్తు చేశారు. మరుసటి రోజు ఉదయం వాకింగ్ కు వెళ్లిన నన్ను ఇలాంటి అరెస్టు వారంటీ లేకుండానే అక్రమంగా అరెస్టు చేసి వికారాబాద్ తరలించి ఆ తరువాత పరిగి పోలీస్ స్టేషన్ కు తరలించి అక్కడే మూడు గంటల వరకు ఉంచి ఆ తర్వాత కోడంగల్ ఆసుపత్రికి తీసుకువెళ్లి ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన అనంతరం కొడంగల్ కోర్టులో హాజరు పరిచారు.రిమాండ్ రిపోర్టులో ఏముందో కూడా చదువుకునే అవకాశం ఇవ్వకుండా నాతో సంతకాలు చేయించుకొని జడ్జి ముందు ప్రవేశపెట్టారు. తననే తప్పుడు కేసులో ఇరికించారని..తన ద్వారా కేటీఆర్ ను కుట్రపూరితంగా ఇరికించాలని రేవంత్ ప్రభుత్వం కుట్ర చేశారని ఆయన అన్నారు.నాకు బెయిల్ వచ్చిన రోజే కేటీఆర్ పై తప్పుడు కేసు పెట్టారని అన్నారు.

**- అధికారులపై దాడి చేసింది రైతులు కాదు కాంగ్రెస్ గూండాలు**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయాలనుకున్న ఫార్మా కంపెనీ ఏర్పాటుకు లగచర్ల, పులి చర్ల కుంట తండా, రోటి బాండ తాండ, తండాలకు ప్రాజా మేరకు భూసేకరణ కొరకు వెళ్లిన అధికారులపై దాడి చేసింది గిరిజన రైతులు కాదు సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి అనుచరులు కాంగ్రెస్ గుండాలు అధికారులపై దాడి చేశారన్నారు. ఏ వన్ నిందితుడిగా భావిస్తున్న సురేష్, కలెక్టర్ తో మాట్లాడి రైతుల దగ్గరికి వెళ్దాం వారికి ఎలాంటి నష్టపరిహారం అందిస్తారో అక్కడికి వెళ్లి మాట్లాడదామని రైతుల దగ్గరికి వెళ్లిన కలెక్టర్, ను వెనకాల నుండి తోసిన కొందరు కాంగ్రెస్ గుండాలు అక్కడున్న అధికారులపై దాడికి పాల్పడ్డారని దాడికి ప్రధాన కారకుడు సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి అని అని ఆయన అన్నారు.

**- రిమాండ్ రిపోర్టుపై జైల్లోనే జడ్జి కి లెటర్ రాసిన - పట్నం**

కేటీఆర్ పేరు ప్రాస్తమించకుండానే అతని పేరు రిమాండ్ రిపోర్టులో ఉందని నాకు అసలు తెలియదు కోర్టులో నాకు గాని మా లాయర్ల కానీ చదువే అవకాశం కూడా ఇవ్వలేదు చదవకుండానే సంతకాలు చేయించుకున్నారు. ఈ కేసులో కేటీఆర్ ని ఇరికించే కుట్ర సీఎం రేవంత్ రెడ్డి చేశారు. నేను జైల్లో ఉండగా మా కుటుంబ సభ్యులు నన్ను చూసేందుకు వచ్చినప్పుడు పేపర్లలో టీవీల్లో కేటీఆర్ పేరు వస్తుంది మీరు చెప్పారా అని అడిగేంతవరకు నాకు ఈ విషయం తెలియదు.... వెంటనే దీనిపై నేను ఎక్కడ కూడా కేటీఆర్ పేరు ప్రస్తావించలేదు ఈ ఘటనకు కేటీఆర్ కు సంబంధం లేదు గంట వ్యవధిలోనే హడావిడిగా నా చేత సంతకాలు చేయించుకున్నారు. నన్ను కోర్టులో హాజరు పరిచారు. రాజకీయ కక్షపూరితంగానే కుట్ర చేశాడంటూ అని కొడంగల్ జడ్జికి లెటర్ రాశాను అని ఆయన అన్నారు.

**- రేవంత్ రెడ్డి యాది పెట్టుకో కొడంగల్ నుండే నీ పతనం మొదలు...**

రేవంత్ రెడ్డి గుర్తు పెట్టుకో కొడంగల్ నుంచే పతనం ప్రారంభమవుతుందని రేవంత్ రెడ్డి, ని హెచ్చరించిన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి,ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు ఎన్ని అమలయ్యాయో రాష్ట్రంలో గాని కొడంగల్ నియోజకవర్గంలో గాని ఒక ఊరిలో గ్రామ సభ పెట్టి నిరూపించాలన్నారు.ఆ ఊరిలో సగం మందికి పథకాలు అందాయని చెప్తే అప్పుడు ప్రభుత్వం విజయోత్సవాలు చేసుకోవాలని, ఆ ఉత్సవంలో తాము పాల్గొంటామని సవాల్ విసిరారు. అధికారంతో మదమెక్కిన రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి అధికారులపై దాడి చేయించి తమపై తప్పుడు కేసులు పెట్టించారని అయన తెలిపారు.ప్రభుత్వం రాజకీయ కుట్రలో భాగంగా అమాయక రైతులతో పాటు నన్ను కూడా అరెస్ట్ చేయించారని చెప్పారు. కొడంగల్ లో మీ అన్న తిరుపతిరెడ్డి చేస్తున్న గుండా యుసాన్ని కొడంగల్ ప్రజలు గమనిస్తున్నారు. అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే పోలీసుల బందోబస్తు లేకుండా సొంత నియోజకవర్గం కొడంగల్ కు రాలేని పరిస్థితి రేవంత్ రెడ్డి ది అన్నారు. ఇకనైనా నీ బుద్ధి మార్చుకొని తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి సారించి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని నెరవేంచే వరకు మా పోరాటం ఆగదని ఆయన అన్నారు.ఈ మీడియా సమావేశంలో పరిగి పట్టణ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, పరిగి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆర్ ఆంజనేయులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురేందర్, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్ ఎదిరే కృష్ణ, మీది గడ్డ శ్రీనివాస్, బి రవి కుమార్, మౌలానా, కళాపూర్ మాజీ సర్పంచ్ జంగయ్య, యువ నాయకులు బల్లాల, ఆసిఫ్, రాంచందర్ యాదవ్, వినయ్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,యువ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడే ఫైనల్ క్రికెట్ మ్యాచ్

**25/12/2024 నాగర్ కర్నూల్** జిల్లా కేంద్రంలో గత రెండు రోజులుగా జరుగుతున్న క్యాంప టోర్నమెంట్ చివరి దశకు చేరుకుంది గత రెండు రోజులుగా జరిగిన పోటీల్లో విజేతలు రేపు సెకౌండ్ లీగ్, క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ రెండు సెమీఫైనల్ మ్యాచ్ లు జరుగుతాయి చివరగా ఫైనల్ మ్యాచ్ జరుగుతుందని మ్యాచ్ నిర్వాహకులు హౌదేకర్ నవీన్, పెద్ది సతీష్ తెలిపారు. రెండు రోజులలో గెలిచిన టీమ్స్ రేపూ చివరి మ్యాచ్ ఆడుతాయి. ఫైనల్ లో గెలిచిన జట్టు కి మొదటి బహుమతి ఇరవై వేల రూపాయలు రెండవ విజేతకి 10 వేల రూపాయలు మాన్ ఆఫ్ ది సిరీస్, ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. రేపటి కార్యక్రమానికి రిలయన్స్ క్యాంపా సేల్స్ మేనేజర్ పి ఆర్ కే రావు, ఏరియా సేల్స్ మేనేజర్ ప్రియదర్శిని మరియు డీఎస్పీ బుర్రి శ్రీనివాస్ వస్తున్నారని తెలిపారు. నేటి కార్యక్రమం లో భాగంగా నిర్వాహకులు ఎం డి ఖాజా, సురేష్, జే డి నరేష్, కామెంటేటర్ సచిన్ మరియు రెండు వేల మంది కి పైగా క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు.



# క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల , డిసెంబర్25:** క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ పర్వదినం సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు శుభాకాంక్షలు తెలిపారు కోరుట్ల పట్టణంలోని చర్చిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు క్రీస్తు జన్మదినం సందర్భంగా నిర్వహించే కార్యక్రమమే క్రిస్మస్ అని ఏసుక్రీస్తు సర్వ మానవాళి శాంతి సౌభ్రాతృత్వాలను కోరుకున్నారని నేడు ప్రజలందరూ కూడా శాంతి ప్రేమ సుఖ సంతోషాలతో జీవించాలని అన్నారు యేసుక్రీస్తు బోధనలు నేటి మానవ జీవితానికి శాంతి మార్గం చూపుతాయని జువ్వాడి కృష్ణారావు అన్నారు ఈ కార్యక్రమంలో కృష్ణారావుతోపాటు చర్చ్ ఫాదర్ కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ కాంగ్రెస్ నాయకులు వార్డ్ కౌన్సిలర్ ఎంబెరి నాగభూషణం పుప్పాల ప్రభాకర్ ఎలిశెట్టి భూమారెడ్డి మ్యాకల నర్సయ్య ఎడ్ల రమేష్ చిలువేరి విజయ్ క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ శ్రీ అటల్ బిహారీ వాజ్ పేయి శతయంతి ఉత్సవాలు





**కోరుట్ల , డిసెంబర్25:** ఈరోజు భరతమాత ముద్దుబిడ్డ భారతరత్న మాజీ ప్రధాని భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులలో ఒకరైన స్వర్గీయ శ్రీ అటల్ బిహారీ వాజ్పాయ్ గారి శత జయంతి ఉత్సవాల సందర్భంగా 22వ వార్డులోబాలాజీ రోడ్ రామ్ నగర్ లో ఆ మహానుభావుని విగ్రహానికి పూలమాలవేసి భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది అలాగే స్థానిక ప్రభుత్వ దావఖానలో రోగులకు పండ్లు పాలు పంచుతూ ఆ మహనీయుడు చేసిన సేవలను వారికి వివరిస్తూ స్మరించుకోవడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆయన చూపిన బాటలో నడుస్తూ ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాడవేణి నరేష్ కౌన్సిలర్ పెండె గణేష్ జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు సుదవేని మహేష్ సీనియర్ నాయకులు ఇందూరి సత్యం చిరు మల్ల ధనుంజయ్ రాచమడుగు శ్రీనివాసరావు జక్కుల జగదీశ్వర్ ఇట్యాల నవీన్ కంఠం ఉదయ్ ఎర్ర రాజేందర్ సాడిగా మహేష్ గుండేటి సంజీవ్ దమ్మ సంతోష్ మేకల గణేష్ పాటు నరసయ్య గజ్జి రంజిత్ వార్డు ప్రజలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రొసీడింగ్ అందజేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

**కోరుట్ల , డిసెంబం"25:** కోరుట్ల పట్టణనికి చెందిన మద్రాస తజీబ్ ఉల్ బనాట ఉర్దూ స్కూల్ కంపౌండ్ వాల్ నిర్మాణానికి బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ కె.ఆర్, సురేష్ రెడ్డి ద్వారా మంజూరైన రెండు లక్షల డెబ్బై వేల రూపాయల విలువగల ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



# అష్టదశ పురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞ కరపత్రాల ఆవిష్కరణ



**కోరుట్ల , డిసెంబర్25:** సనాతన ధర్మ ప్రచారం సమితి ఆధ్వర్యంలో జనవరి 1,2025 నుండి జనవరి 7,2025 వరకుకోరుట్ల పట్టణం, వాసవి కల్యాణ భవనములో శృంగేరి పీఠం ఆస్థాన పౌరాణికులు పురాణ ప్రవర బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వర శర్మ గారిచే నిర్వహించనున్న "అష్టాదశ పురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞము" ఆహ్వాన కరపత్రాల ఆవిష్కరణ వాసవి కళ్యాణ భవనములో జరిగింది. ఈ కార్యక్రమం లో పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ధర్మో రక్షతి రక్షితః అనే శాస్త్ర వాక్యం ప్రకారం ఈ విశ్వానికి ధర్మమే మూలం. అట్టి ధర్మాచరణ విషయాలన్నింటినీ వేద వ్యాస మహర్షి పద్దెనిమిది పురాణాల ద్వారా సమాజానికి అందించారు.

లోక కళ్యానాన్ని కోరే మన పురాణ విజ్ఞానం మనం తెలుసుకోవడం,వచ్చే తరాలకు అందించడం మనందరి బాధ్యత. పూర్వం నైమి శారణ్యం లో శౌనకాది మహా మునులకు సూత మహర్షి ద్వారా చెప్పబడిన 18 పురాణాల ప్రవ చనంతో మన కోరుట్ల పట్టణమే నైమిషారణ్యంగా సుప్రసిద్ధ పౌరాణికులు బ్రహ్మశ్రీ గర్రెపల్లి మ హేశ్వర శర్మ గారి ద్వారా మారబోవుచున్నది. ఒక్క పురాణ పురాణ శ్రవణం దొరకడమే ఎంతో పుణ్య ఫలం. ఎన్నో జన్మల పుణ్య ఫలంగా మన కోరుట్ల పట్టణంలో లభిస్తున్న ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు..

# సినిమా వాళ్లు తప్ప పేద ప్రజలు కనబడరా!కల్వకుంట్ల వాళ్లకు?

## విలేకరుల సమావేశంలోనిలదీసినరాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు..

**కోరుట్ల , డిసెంబర్25:** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తో పాటు మొత్తం కల్వకుంట్ల కుటుంబానికి సినిమా వాళ్లు తప్ప సామాన్య ప్రజలు కనిపించరని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో ఈరోజు జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేస్తూ అదే వేదిక పైనుండి ముఖ్యమంత్రిని విమర్శించడం సంజయ్ కి మతిభ్రమించింది అనడానికి నిదర్శనం అని అన్నారు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయింది ఈ సంవత్సరంలో ఏం పని చేశాడు అని సంజయ్ నిలదీయడం అవివేకమని కెసిఆర్ లాగా ఫామ్ హౌస్ లో పండి పరిపాలన చేయడం లేదని ప్రజల్లో ఉంటూ ప్రజా పాలన చేస్తున్నది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని జువ్వాడి కృష్ణారావు అన్నారు కల్వకుంట చంద్రశేఖర రావు ఎమ్మెల్యేగా ఎన్నికై సంవత్సరకాలం పూర్తయిందని ఆయన ఈరోజు వరకు అసెంబ్లీకి ఎందుకు హాజరు కాలేదో మాట్లాడే దమ్ము సంజయ్ కుందా అని నిడదీశారు మొత్తం కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ ప్రజల రక్త మాంసాన్ని జలగల్లా పట్టిపీడించారని కల్వకుంట చంద్రశేఖర రావును మొదలుకొని కల్వకుంట్ల సంజయ్ కుటుంబం వరకు తెలంగాణ ప్రజలను దోపిడీ చేశారనికెసీఆర్ ఈ సంవత్సర



కాలంలో తెలంగాణ ప్రజల నుండి ఎమ్మెల్యే జీతం రూపంలో తీసుకున్న డబ్బులన్నీ కూడా రికవరీ చేయాలని జువ్వాడి కృష్ణారావుడిమాండ్ చేశారు ఒక దళితుడు అసెంబ్లీ స్పీకర్ గా సమాధ్యక్షుడు హోదాలో ఉండడం చూసి ఓర్వలేక అహంకారంతో అసెంబ్లీకి రావడం లేదని కానీ ఇతర జీతభత్యాలు అన్నీ కూడా తెలంగాణ ప్రజల నుండికేసీఆర్ తీసుకుంటున్నాడని జువ్వాడి కృష్ణారావు అన్నారు అన్నారు సినిమా వాళ్ల గురించి మాట్లాడడానికి సిగ్గుండాలని సామాన్య బీద ప్రజలవైపు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం నిలబడుతుందని సినిమా వాళ్ళ వైపు కల్వకుంట కుటుంబము నిలబడుత ందనిఅన్నారు గతంలో కొండగట్టు వద్ద ప్రమాదం జరిగి 60 మందిసామాన్య ప్రజలు మరణిస్తే కనీసం వారిని చూడడానికి ఆ కుటుంబాలను పరామర్శించే తీరిక లేనటువంటి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఇతర పారిశ్రామికవేత్తల సంపన్నుల కుటుంబాలలోఏవరైనా మరణిస్తే హుటాహుటిన వెళ్తారని అన్నారు ఈరోజు కూడా మొత్తం కల్వకుంట్ల కుటుంబఅదే బాటలో నడుస్తుందని అన్నారు తొక్కిస్లాటలో మరణించిన బీద మహిళ పట్ల ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రజల పక్షాన దర్మం వైపు నిలబడ్డారని కల్వకుంట్ల కుటుంబం మొత్తం కేసీఆర్ ను మొదలుకొని కల్వకుంట్ల సంజయ్ వరకు అధర్మం వైపు నిలబడ్డారని ప్రభుత్వాలు చట్టాలు బాధితుల వైపు సామాన్య ప్రజల వైపు నిలబడాలి అది ధర్మం కనుక రేవంత్ రెడ్డి సామాన్య ప్రజల వైపే ఎప్పటికీ ఉంటారని కల్వకుంట్ల కుటుంబంలో అధర్మం వైపు నిలబడరని అన్నారు సినిమా వాళ్ల గురించి మాట్లాడే ముందు నీకు ఓట్లేసిన పేద ప్రజల గురించి ఆలోచించు సంజయ్ సినిమా వాళ్ల గురించి మాట్లాడడానికి నీకు సిగ్గు అనిపించడం లేదా అని జువ్వాడి కృష్ణారావు అన్నారుఈ కార్యక్రమం లో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి పుప్పాల ప్రభాకర్ డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శులు రాజోజీ సదానంద చారి నేమూరి భూమయ్య జిల్లా కాంగ్రెస్ కమిటీ మైనారిటీ విభాగం వైస్ ప్రెసిడెంట్వసీమ్ ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎల్లాల వెంకటరెడ్డి మాజీ సర్పంచ్ రాజోజి భూమయ్య మేకల నరసయ్య భూస రాజేశ్వర్ సదుల వెంకటస్వామి బోయిని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 9న ఉదయం 5 గంటలకు వైకుంఠ ద్వార దర్శనం ఉచిత టోకెన్ల జారీ

## : టీటీడీ ఈవో

**తిరుమల :** తిరుమల శ్రీవారి ఆలయంలో జనవరి 10 నుండి 19వ తేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించి తిరుపతి, తిరుమలలో సర్వదర్శనం టైంస్లాట్ టోకెన్లు జారీ చేయనున్నట్లు టీటీడీ ఈవో శ్యామలరావు వెల్లడించారు. జనవరి 10, 11, 12వ తేదీలకు సంబంధించి మొదటి మూడు రోజులకు జనవరి 9వ తేదీన ఉదయం 5 గంటల నుండి 1.20 లక్షల టోకెన్లు భక్తులకు జారీ చేస్తామని, తదుపరి రోజులకు ఏరోజుకారోజు ముందు రోజు టోకెన్లు జారీ చేస్తామని ఈవో తెలిపారు.తిరుపతిలోని రామచంద్ర పుష్కరిణి, భూదేవి కాంప్లెక్స్, జీవకోన హైస్కూల్, ఇందిరా మైదానం , శ్రీనివాసం, విష్ణునివాసం, బైరాగిపట్టెడలోని రామానాయుడు స్కూల్, ఎంఆర్ పల్లి స్కూల్లతో పాటు(తిరుమలలో బాలాజీ నగర్లోని



కమ్యూనిటీ హాల్లో తిరుమల స్థానికుల కొరకు) కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తిరుపతిలోని 8 కేంద్రాలలో 87 కౌంటర్లు, తిరుమలలో 4 కౌంటర్లు కలుపుకుని మొత్తం 91 కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తులు తమ ఆధార్ కార్డు చూపించి టోకెన్లు పొందాలని, టోకెన్లు పొందిన భక్తులకు ఈసారి వారి ఫోటో గుర్తింపుతో కూడిన స్లిప్‌లను జారీ చేస్తామని తెలిపారు. టోకెన్లు లేని భక్తులకు ఈ 10 రోజులలో శ్రీవారి దర్శనం ఉండదని తెలిపారు.కౌంటర్లు ఏర్పాటు చేస్తున్న ప్రాంతాల్లో ప్రత్యేకంగా క్యూలైన్లు, బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నా మని, వేచి ఉండే భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు తదితర సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. సర్వదర్శనం టోకెన్ల కలిగిన భక్తులు తమకు కేటాయించిన సమయానికి తిరుమలకు వచ్చి స్వామివారి దర్శించుకోవాలని విజ్ఞప్తి చేశారు. తిరుపతిలో ఏర్పాటు చేస్తున్న కౌంటర్ల కేంద్రాలను టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, టీటీడీ జేఈవో గౌతమి, జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు, సివిఎస్వో శ్రీధర్‌లతో కలిసి ఈవో తనిఖీ చేశారు. ఈవో వెంట సీఈ సత్యనారాయణ, ఎస్ఈ వెంకటేశ్వర్లు, మనోహర్, ట్రాన్స్‌పోర్ట్ జీఎం శేషారెడ్డి, తదితర టీటీడీ అధికారులు, పోలీసు, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

# రోజూ ఉదయాన్నే వీటిని తాగండి.. 100 ఏళ్లు జీవిస్తారు..



చాలా మంది తమ రోజును టీ లేదా కాఫీతో ప్రారంభిస్తారు. ఇంకా కొందరు పలు రకాల ఆహారాలను తింటుంటారు. అయితే ఉదయం బ్రేక్‌ఫాస్ట్ చేసిన అనంతరం పలు డ్రింక్స్‌ను తీసుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఉదయం ఈ డ్రింక్స్‌ను తీసుకుంటే శరీర మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. రోజంతా కొవ్వు కరుగుతూనే ఉంటుంది. ఇంకా ఎన్నో లాభాలు కలుగుతాయి. ఇక ఉదయం బ్రేక్‌ఫాస్ట్ అనంతరం తాగాల్సిన ఆ డ్రింక్స్ ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.గ్రీన్ టీ..ఉదయం మీ రోజును గ్రీన్ టీతో ప్రారంభించండి. గ్రీన్ టీలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. వాపులను తగ్గిస్తాయి. కణాలు నాశనం కాకుండా ఫ్రీ ర్యాడికల్స్ ను నాశణం చేస్తాయి. దీంతో తీవ్రమైన వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. ఉదయం గ్రీన్ టీని సేవిస్తే శరీర మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు వేగంగా ఖర్చవుతూనే ఉంటాయి. శరీరంలోని కొవ్వు కరిగి అధిక బరువు తగ్గుతారు. అలాగే రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో గుండె పోటు రాకుండా చూసుకోవచ్చు. ఉదయం బద్దకంగా ఉందని అనుకునే వారు లేదా నీరసంగా ఉండే వారు గ్రీన్ టీని సేవిస్తుంటే శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. ఉత్సాహంగా మారుతారు. యాక్టివ్‌గా ఉంటారు. రోజంతా చురుగ్గా పనిచేస్తారు. ఎంత పనిచేసినా అంత సులభంగా అలసట, నీరసం అనేవి రావు. కనుక ఉదయం గ్రీన్ టీని తాగాలి.దానిమ్మ రసం, పాలలో పసుపు..ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌తోపాటు తీసుకోదగిన డ్రింక్స్‌లో దానిమ్మ రసం కూడా ఒకటి. దానిమ్మ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరంలో వాపులను తగ్గిస్తాయి. బీపీని కంట్రోల్ చేస్తాయి. ఈ పండ్ల రసాన్ని సేవిస్తుంటే రక్త నాళాల్లోని అడ్డంకులు క్లియర్ అవుతాయి. అలాగే ఉదయాన్నే శరీరం తాజాగా ఉన్న అనుభూతి కలిగి యాక్టివ్‌గా మారుతారు. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. అధిక బరువు తగ్గుతారు. అదేవిధంగా ఉదయం పాలలో పసుపు కలిపి కూడా తీసుకోవచ్చు. సాధారణంగా దీన్ని రాత్రి పూట తాగుతారు. కానీ ఉదయం కూడా దీన్ని సేవించవచ్చు. పాలలో పసుపు కలిపి ఉదయం తాగితే శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. వాపులు తగ్గుతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా ఈ పాలు మనల్ని రక్షిస్తాయి.బీట్ రూట్ జ్యూస్, యాపిల్ సైడర్ వెనిగర్..బీట్‌రూట్ అంటే చాలా మందికి ఇష్టం ఉండదు. కానీ ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో దీని జ్యూస్‌ను తాగితే ఎన్నో లాభాలను పొందవచ్చు. బీట్‌రూట్‌లో నైట్రేట్స్ అధికంగా ఉంటాయి. ఇవి బీపీని కంట్రోల్ చేస్తాయి. దీంతో శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. హైబీపీ తగ్గుతుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా రక్షిస్తుంది. అలాగే ఉదయం యాపిల్ సైడర్ వెనిగర్‌ను కూడా తీసుకోవచ్చు. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో పావు టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్ కలిపి ఉదయం తాగితే ఎంతో మేలు చేస్తుంది.

# డిసెంబర్ 28న మాదాపూర్‌లో మెగా జాబ్ మేళా

**హైదరాబాద్ :** మాదాపూర్‌లోని శ్రీ సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో డిసెంబర్ 28వ తేదీన మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని జాబ్ మేళా నిర్వాహకులు మన్నన్ ఖాన్ ఇంజినీర్ వెల్లడించారు. ఫార్మా, హెల్త్, ఐటీ, ఎడ్యుకేషన్, బ్యాంక్స్‌తో పాటు ఇతర రంగాల్లో ఉపాధి, ఉద్యోగ అవకాశాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులు ఈ జాబ్ మేళాకు హాజరు కావొచ్చు. కొన్ని కంపెనీలు వర్క్ ఫ్రం హోం ఆప్షన్‌ను కూడా అందిస్తున్నాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా పదో తరగతి పాసై ఉండాలి. ఇంటర్వ్యూల ఆధారంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# గుమాస్తా కార్మికుల లేబర్ సెలవుల ప్యాకెట్ క్యాలెండర్ ఆవిష్కరణ



**వరంగల్ : డిసెంబర్ 25, :** ఆల్ షాప్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికుల సెలవులతో కూడిన 2025 నూతన సంవత్సర ప్యాకెట్ క్యాలెండర్ ను సిఐటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గుమాస్తా సోదరులు 2025 సంవత్సరం కార్మికులకు అడ్వాన్స్ గా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రభుత్వం ఇచ్చిన తొమ్మిది లేబర్ సెలవులను తప్పనిసరిగా వినియోగించుకోవాలని, గుమాస్తా కార్మికులకు తెలియజేశారు. ఇప్పటికే చాలీచాలని వేతనాలతో కార్మికులు అనేక ఇబ్బందులకు గురి అవుతూ, అతి తక్కువ వేతనాలతో రోజుకు 12 గంటలు షాపులలో పనిచేస్తున్న పరిస్థితి ఉంది. పని భద్రత కరువై ఎలాంటి హక్కులు లేకుండా బోనసు సర్వీసు ఈఎస్ఐ - పీఎఫ్ సౌకర్యములు లేకుండా యాజమానుల వద్ద వెట్టి చేస్తున్న పరిస్థితి ఉందన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనము నెలకు 26,000 ఇవ్వాలని కార్మికులకు ఆదుకోవాలని యాజమాన్లకు డిమాండ్ చేశారు.షాపులలో పనిచేస్తున్న కార్మికులకు ఎలాంటి గుర్తింపు లేదని, లేబర్ అధికారులు తనిఖీ చేసి ప్రతి కార్మికునికి ఎస్ .ఫామ్ ఇచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప కుమారు .కే శంకర్, సిహెచ్ .రాజు, తదితరులు పాల్గొన్నారు.


# పోత్కపల్లి నూతన ఎస్సై



**ఓదెల : డిసెంబర్ 25 :**ఓదెల మండలం లోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్లో బుధవారం నూతన ఎస్సై డి,రమేష్ బాధ్యతలు స్వీకరించారు, అనంతరం మాట్లాడుతూ, ప్రజలకు సేవ చేసేందుకు 24 గంటల పాటు పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేయడంతో పాటు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ప్రజలు పోలీస్ శాఖకు సహకారం అందించాలని, ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలన్నారు.మహిళా రక్షణ కోసం షీ టీంలు పనిచేస్తాయని, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ కు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.

# సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు

**హైదరాబాద్:డిసెంబర్ 25,**




సంధ్య థియేటర్ ఘటనకు సంబంధించిన వీడియోను రెండ్రోజుల క్రితం మీడియా ముందు రిలీజ్ చేసిన సంగతి తెలిసిం దే. అల్లు అర్జున్ రావటంతోనే తొక్కిసలాట జరిగినట్లు చెబుతూ.. వీడియోను రిలీజ్ చేశారు. ఇదిలా ఉండగా.. తాజాగా మరో సీసీటీవీ ఫుటేజి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ వీడియోలో అల్లు అర్జున్ థియేటర్లోకి రాకముందే అపస్మారక స్థితిలో ఉన్న రేవతిని బయటికి తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. ఈ పాయింట్ నే అల్లు అర్జున్ ఫ్యాన్స్, నెటిజన్లు లేవనెత్తుతు న్నారు. అల్లు అర్జున్ రాకముందే తొక్కిసలాట జరిగిందని కామెంట్లు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. సంధ్య థియేటర్ తొక్కిస లాట ఘటనపై సోషల్ మీడియాలో ఎవరైనా తప్పుడు సమాచారం, ప్రజలను అపోహలకు గురి చేసేలా వీడియోలు పోస్టు చేస్తే కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. అల్లు అర్జున్ రాకముందే తొక్కిసలాట జరిగినట్లు కొందరు తప్పుడు వీడియోలు పోస్టు చేసిన అంశం తమ దృష్టికి వచ్చిందని హైదరాబాద్ పోలీసులు వెల్లడించారు. ఇలా ఎడిటెడ్ వీడియోలు వైరల్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని,వార్నింగ్ ఇచ్చారు

# పులి దాడిలో లేగ దూడ హతం



**తాండూర్: డిసెంబర్ 25,** :పులి దాడిలో లేగ దూడ హతం పులి దాడి చేసి లేగ దూడను హతమార్చిందన్న వార్త మంగ ళవారం పలు ప్రసార మాధ్యమాల్లో రావడంతో స్థానికుల్లో భయాందోళనకు మొదలైంది. తాండూరు మండలంలోని నీలాయపల్లికి చెందిన యువకులు సాయి, శంకర్ రేపల్లెవాడ శివారులోని పంటచేలలో పనికి వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి వస్తుండగా రక్తపు మడుగులో పడి ఉన్న లేగ దూడను చూసి భయాందోళనకు గురయ్యారు. అటవీశాఖ అధికారులకు విషయం తెలియజేయడంతో గ్రామంలో విచారణ చేపట్టారు.

# అటల్ బిహారీ వాజ్ పేయ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఘన నివాళులు అర్పించిన కొండేటి శ్రీధర్



**వర్ధన్నపేట ప్రతినిధి: డిసెంబర్ 25,** శ్రీ అటల్ బిహారి వాజ్ పెయి శతాబ్ది జయంతి సందర్భంగా వర్ధన్నపేట పట్టణ కేంద్రం లోని అంబేద్కర్ సర్కిల్ వద్ద అయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకి కి పండ్లు పంపిణీ చేశారు వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు, బిజెపి తెలంగాణ రాష్ట్ర ఎస్ సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్. ఈ సందర్భంగా పట్టణం అధ్యక్షులు పెద్దురి రాజు, రాష్ట్ర నాయకులు వన్నాల వెంకటరమణ, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి రాజేశ్వరావు, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి సత్యం, మైసమ్మ సురేష్,ఐత రవి కుమార్, దేవేందర్ రావు, గిరిప్రసాద్, నజీర్, నరేష్, పండు, తేజ్య నాయకులు,కొండేటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మనుస్మృతి ప్రతులను దగ్ధం చేసిన బీసీ నేతలు



**నేరేడుచర్ల :డిసెంబర్ 25,**
సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపల్ కేంద్రంలో మనుధర్మ స్మృతులను బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో దగ్ధం చేసిన అనంతరం, ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు మాట్లాడుతూ... మనుధర్మ శాస్త్రాన్ని అడ్డం పెట్టుకొని కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణతో పాటు అనేక అంశాలను పక్కదోవ పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. దేశంలో 92 శాతం పైగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలను అధికారంలోకి రాకుండా, కేవలం ఎనిమిది శాతం మాత్రమే ఉన్న అగ్రవర్ణాల వారు దశాబ్దాలుగా అధికారం చలాయిస్తానికి ప్రధాన కారణం మను ధర్మ శాస్త్రము అని ఆయన అన్నారు. మతం పేరుతో, కులం పేరుతో ప్రజల మధ్య వైశమ్యాలు రెచ్చగొట్టి, వృత్తుల ఆధారంగా కులం పేరు నిర్ణయించి, ఒక కులానికి మరొక కులానికి కలవకుండా నిచ్చెన మెట్ల కుల సంప్రదాయాన్ని అత్యంత పకడ్బందీగా నిర్మించి, కులాల అంతరాల తోటి అగ్రవర్ణాలు రాజ్యమేలుతున్నాయన్న అంబేద్కర్ మహాశయుని ఆశయాలకు అనుగుణంగా మనుధర్మ ప్రజలను దగ్ధం చేసినట్లు ఆయన తెలిపారు.
ఇప్పటికైనా బీసీ, ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ వర్గాలు ఐక్యమై మన ఓటు మనమే వేసుకోవాలి. మనమే రాజ్యాధికారం సాధించాలి. అధికారం చేతిలో ఉంటే స్వాతంత్ర ఫలాలు అన్ని వర్గాలకు అందుతాయని గ్రహించాలని,రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత యువజన సమైఖ్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు చిలక రాజు శ్రీను, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు కొమ్రాజు వెంకట్, మలిగిరెడ్డి జనార్దన్ రెడ్డి, పానుగంటి మహేష్, ఎస్కే హజరత్,పెద్దపంగ కాటమయ్య ,చింతల చెరువు లక్ష్మయ్య,నల్లగొండ లింగయ్య, కీత వెంకన్న పాల్గొన్నారు.

# ప్రభుత్వ న్యాయవాది శుభకరన్ ను కలిసిన ఆర్టీఐ వినోద్



**నిర్మల్ :డిసెంబర్ 25, :**
నిర్మల్ జిల్లా కోర్టు ప్రభుత్వ న్యాయవాదిగా (గవర్నమెంట్ ప్లీడర్ ) శ్రీ. బి. శుభకరన్ నియమితులైన సందర్భంగా సమాచార హక్కు రక్షణ చట్టం -2005 ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా కమిటీ సభ్యులు వినోద్ కుమార్ ఆయనను శాలువాతో సన్మానించారు. ప్రభుత్వ న్యాయవాదిగా నియమితులు అయినం దుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆప్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ హైదర్, సభ్య లు సోఫి ఇమ్రాన్, ఆఖీఫ్, యాకిన్, అబ్దుల్ సాధిక్, జహీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# దారి లేదు దహనం చేయడం ఎలా పనికిరాని స్మశాన వాటికలు డబ్బా గ్రామస్తుల ఆవేదన




**చింతల మానేపల్లి :డిసెంబర్ 25,** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం చింతలమానెపల్లి మం డలం బాబాసాగర్, డబ్బా గ్రామ పంచాయతీల పరిధులలో స్మశానవాటికల నిర్మాణం కేవలం నిధుల దుర్వినియోగమని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. డబ్బా గ్రామ శివారులో మరియు బాబాసాగర్ గ్రామ శివారులో నిరుపేదలకు అందుబాటులో ఉండేలా కాలం చేసిన వారిని దహనం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మశాన వాటికల నిర్మాణాలు ఎక్కడో జన వాసానికి దూరంగా కట్టడంతో కేవలం నిధుల దుర్వినియోగం కోసమే నిర్మించారనే చర్చ గ్రామంలో జోరుగా సాగుతోంది.స్మశాన వాటిక నిర్మించారు కానీ దారి మాత్రం మరిచారు. అంటూ దారి లేని చోట స్మశాన వాటికను ఎందుకు నిర్మించారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
లక్షలు ఖర్చుపెట్టి నిర్మించిన క్రిమిటోరియంలలో కేవలం ముండ్ల పొదలు దర్శనం ఇస్తున్నాయని, ఇవన్నీ బిల్లుల కోసమేనా అంటూ ప్రజలు బాహ్యంగానే ప్రశ్నిస్తున్నారు. అన్ని ఉన్న అల్లుడి నోట్లో శని అన్నట్లు ఇప్పటికి ప్రారంభానికి కూడ నోచుకోని పరిస్థితిలో ఉన్నాయని స్థానిక ప్రజలు పేర్కొన్నారు. స్మశాన వాటికలు వైకుంఠ ధామాలకు లక్షల రూపాయల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిన గత పాలకులపై అధికారులపై విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేశారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో ఉన్న స్మశాన వాటిక సమస్యని పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు..

# ప్రెస్ క్లబ్ భవనంకొరకు ఎస్పీఎం జి.ఎం. గిరికి కాగజనగర్, ప్రింట్ ఎలక్ట్రానిక్ జర్నలిస్టుల వినతిపత్రం



**కాగజ్ నగర్ :డిసెంబర్ 25.,** :కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో ప్రెస్ క్లబ్ భవనం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విలేకరులు.
ఈ సమస్యను పరిష్కరించేందుకు కొందరు విలేకరులు అందరు విలేకరులను కలుపు కుంటూ పోవాలనే ఉద్దేశంతో ఒక ప్రెస్ క్లబ్ కొరకు ప్రెస్ క్లబ్ రిజిస్ట్రేషన్ చేపించి కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాకు ప్రెస్ క్లబ్ కొరకు స్థలం,మరియు భవన నిర్మాణానికి నిధులు సమకూర్చాలని గత వారం విన్న వించగా అందుకు ఆమె సానుకూలంగా స్పందించి భవన నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. బుధవారం ఎస్పీఎం (జేకే) జనరల్ మేనేజర్ అయిన మద్దుకూరి గిరి ని కలిసి కాగజ్ నగర్లో ప్రింట్ మరియు ఎలెక్ట్రానిక్ మీడియా కొరకు తాత్కాలిక ప్రెస్ క్లబ్ కొరకు ఒక క్వాటర్ అలాట్ చేయాలని ఆయనకు సమస్య విన్నవించగా ఆయన సానుకూలంగా స్పందించి మా యాజమాన్యానికి తెలియజేసి మీ జర్నలిస్టులకు ఒక క్వాటర్ ఇప్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు.వినతి పత్రం ఇచ్చిన వారిలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రతన్ తో పాటు ఈర్ల సతీష్,అహ్మద్ పాషా,వొడ్నల వెంకన్న ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పాశం గోపాల్ రెడ్డి



**గుర్రంపోడు డిసెంబర్ 25**
సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం సికింద్రాపూర్ లోని ఫంక్షన్ హాల్ నందు బుధవారం జరిగిన నవీన్ రెడ్డి- అనూష ల వివాహ మహోత్సవానికి బీఆర్ఎస్ అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డి,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మేకల రఘుపతి రెడ్డి,వెంకటాచారి,మునుకుంట్ల శ్రీనివాస్ రెడ్డి,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం 18 వ వార్షికోత్సవ మహాసభకు తరలి వెళ్లిన ఆర్ఎంపీ వైద్యులు



**గుర్రంపోడు : డిసెంబర్:25** :నల్లగొండ జిల్లా కేంద్రంలోని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం భవనంలో నిర్వహించనున్న నల్లగొండ జిల్లా సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం 18 వ వార్షికోత్సవ మహాసభలో పాల్గొనడానికి బుధవారం గుర్రంపోడు మండల ఆర్ఎంపీ వైద్యులు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనేక వ్యయ ప్రయాసల కోర్చి గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వైద్య సేవలను అందిస్తున్న గ్రామీణ ఆర్ఎంపీ వైద్యులను ప్రభుత్వం గుర్తించి తగిన విధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం గుర్రంపోడు మండల అధ్యక్షుడు దాసోజు కృష్ణమాచారి,ప్రధాన కార్యదర్శి ఎం.డీ సులేమాన్, గౌరవాధ్యక్షులు కట్ట శ్రీశైలం, ఉపాధ్యక్షులు బడుగుల శ్రీనివాస్, జిల్లా ఈసీ మెంబర్లు జోగు మల్లికార్జున్,కంబాల శివలీల, కార్యవర్గ సభ్యులు చాడ వెంకటేశం,బూరెల ప్రభాకర్, కట్టెబోయిన శంకర్,వద్దిరెడ్డి సురేష్ రెడ్డి,కటకం శివ,జిట్టమోని శివ, దాసరి రవి,పిల్లి లింగస్వామి, బండి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎం11 ఈవెంట్స్ ఆధ్వర్యంలో దాండియా



**హైదరాబాద్.డిసెంబర్** గత 6 సంవత్సరాలుగా ఎం11 ఈవెంట్స్ ఆధ్వర్యంలో దాండియా, హెూలీ, నూతన సంవత్సర వేడుకలు తదితర వేడుకలను నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు గ్యార శుశాంత్ అన్నారు. బుధవారం చంపాపేట్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర సందర్భంగా ఎం11 ఈవెంట్స్ ఆధ్వర్యంలో డిసెంబర్ 31న నోవా ఫిస్థ-2025 పార్టీ కార్యక్రమాన్ని సాగర్ రింగు రోడ్డులోని ఈదులగంటి రాంరెడ్డి గార్డెన్, ఉప్పల్ డి.ఎస్.ఎల్. వర్చు మాల్ లో నిర్వహిస్తున్నాని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంటర్నేషనల్ డీజే ప్లేయర్ శిక్ష హాజరవుతున్నట్లు నిర్వాహకులు గ్యార సుశాంత్ తెలిపారు.తమ వద్ద తక్కువ ధరలలో సామాన్య, మధ్య తరగతి వారికీ అందుబాటులో ఉంటు ందని, మరింత సమాచారం కోసం ఎం11 ఈవెంట్స్ ఇన్ స్టా గ్రామ్ పేజీని ఫాలో అవ్వాలని, ఈ అవకాశాన్ని పరిసర ప్రాంత వాసులు, యువతి, యువకులు కుటుంబ సమేతంగా హాజరై నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవచ్చన్నారు. టికెట్ల కోసం అర్బన్ జంక్షన్ వద్ద సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం11 సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై రియాజ్ ను మర్యాదపూర్వకంగా కలసిన పురుగుమందుల అసోసియేషన్ సభ్యులు



**గార్ల :డిసెంబర్ 25,:** బదిలీపై గార్ల మండల ఎస్సైగా పదవి చేపట్టిన ఎస్ కే రియాజ్ పాషా ను పురుగుమందుల అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి వారిని ఆహ్వానించారు. గార్ల మండల శాంతి భద్రతలను కాపాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సహక రించాలని , ప్రజలకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు కలగకుండా వారికి అందుబాటులో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గార్ల మండల పురుగుమందుల అసోసియేషన్ అధ్యక్షులు లింగాల ఉమేష్, ప్రధాన కార్యదర్శి దార్న వీరన్న, కోశాధికారి గట్టు నరేందర్, సభ్యులు మనోజ్ కుమార్, విద్యాసాగర్, హరీష్, సురేష్, రమేష్తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా క్రిస్మస్ ఆరాధనలు







**విజయనగరం జిల్లా మెంటాడ, డిసెంబర్ 25,** క్రీస్తు పుట్టిన శుభ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలలో గల చర్చిలలో క్రిస్మస్ ఆరాధనలు ఘనంగా నిర్వహించారు. గజపతినగరం పెంతుకోస్తు ఆలయంలో దాని అనుబంధ మెంటాడ, లక్ష్మీపు రం, వాణిజ, కొనిస తదితర ఆలయాలలో క్రిస్మస్ ఆరాధనలు ఘనంగా




నిర్వహించినట్లు పాస్టర్ బి.నతానియేల్ రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వ మానవ పాపాల పరిహారార్థమై ఏసుప్రభు ఈ లోకానికి మానవ అవతారిగా పరిశుద్ధాత్మ ద్వారా కన్య మరియ గర్భమున జన్మించి 33 1/2 సంవ త్సరాలు ఈ లోకంలో జీవించి దేవుని గూర్చిన సువార్తను ప్రకటిస్తూ అనేక అద్భుత కార్యాలు అనేక ఆశ్చర్యకరమైన సూచక క్రియలు జరిగించి ప్రజలలో ప్రభువైన యెహెూ వాయందు విశ్వాసముంచువారిగా గొప్ప చైతన్యం ప్రజలలో తీసుకొచ్చారనీ అనంతరం మానవాళి పాప పరిహార్ధ బలిగా ఆయన సిలువమానుపై తన ప్రాణాలను త్యాగం చేసినట్లు తెలిపారు. తద్వారా మానవాళి అందరికీ మోక్షం లభించినట్లు బైబిల్ గ్రంథం తెలియజేస్తున్నట్లు తెలిపారు. తాను భూమిపై జీవించినంత కాలం రానున్న తరానికి మాదిరి కరంగా జీవించారని పాపమంటని పరిశుద్ధునిగా ఆయన జీవిత ప్రయాణం కొనసాగిందని అన్నారు. ఆయనను వెంబడించు వారు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఇతరులపై ప్రేమ కనికరము జాలి దయ చూపించి దేవుని ప్రేమను పొందే వారిగా జీవించాలని కోరారు. క్రీస్తు పుట్టిన సందర్భంగా క్రిస్మస్ ఆరాధనగా కేవలం భారతదేశం మాత్రమే కాకుండా ప్రపంచ దేశాలు క్రిస్మస్ పండగను ఆచరిస్తాయని తెలిపారు. నిన్ను వలే నీ పొరుగు వారిని ప్రేమించు అనే వాక్యాన్ని ఈ సందర్భంగా జ్ఞాపకం చేశారు. కార్యక్రమంలో సీనియర్ పాస్టర్ బండి సాల్మన్ రాజు, పి దేవానందం, పాస్టర్ శ్రీను, బి హెబెల్ సంఘ పెద్దలు విశ్వాసులు సండే స్కూల్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆ ప్రయాణమే మమ్మల్ని దగ్గర చేసింది.. దత్త సాయితో తన ప్రేమ కథను బయటపెట్టిన సింధు



భారత స్టార్ బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ సింధు వివాహ బంధంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌కు చెందిన 29 ఏళ్ల వెంకట దత్త సాయి సింధు వివాహం ఆదివారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. రాజస్థాన్ ఉదయ్‌పూర్‌లోని ఓ సరస్సులో 21 ఎకరాల్లో విస్తరించిన ఒక దీవిలో కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ జంట ఒక్కటైంది. ఇక పెళ్లికి సంబంధించిన ఫొటోలను కూడా సింధు సోషల్ మీడియా వేదికగా పంచుకుంది.

మంగళవారం రాత్రి హైదరాబాద్‌లో గ్రాండ్‌గా రిసెప్షన్ కూడా జరిగింది. పెళ్లి, రిసెప్షన్‌కు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.యితే, వెంకట దత్త సాయితో తన లవ్ స్టోరీ గురించి సింధు తాజాగా ఓ ఇంటర్వ్యూలో బయటపెట్టింది. ఓ విమాన ప్రయాణం తమని కలిపిందని చెప్పుకొచ్చింది. '2022 అక్టోబర్‌లో మేమిద్దరం ఒకే విమానంలో ప్రయాణించాం. ఆ ప్రయాణంతో అంతా మారిపోయింది. ఆ జర్నీ మమ్మల్ని మరింత దగ్గర చేసింది. అదంతా లవ్ ఎట్ ఫస్ట్ సైట్‌లా అనిపించింది. అప్పటి నుంచే మా లవ్ జర్నీ మొదలైంది' అని దత్త సాయితో తన లవ్ స్టోరీ గురించి సింధు వివరించింది.నిశ్చితార్థం కూడా చాలా సింపుల్‌గా.. అత్యంత సన్నిహితుల మధ్య జరిగినట్లు సింధు వెల్లడించింది. 'నిశ్చితార్థం చాలా సింపుల్‌గా జరిగింది. అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరయ్యారు. మా జీవితంలో అతి ముఖ్యమైన ఘట్టాన్ని సింపుల్‌గా చేసుకోవాలనుకున్నాం. ఆ క్షణం ఉద్వేగభరితమైనది. ఎప్పటికీ గుర్తుండిపోయే జ్ఞాపకం' అని సింధు తెలిపింది. ఇక పెళ్లి ప్లానింగ్స్ గురించి మాట్లాడుతూ.. 'మా పెళ్లిని ప్లాన్ చేసుకోవడం అందమైన, సవాలుతో కూడుకున్నది. ప్రొఫెషనల్ అథ్లెట్‌గా నాకు బిజీ షెడ్యూల్ ఉనప్పటికీ.. మా జీవితంలో జరిగే ముఖ్యమైన ఘట్టం కోసం అన్నీ ముందే ప్లాన్ చేసుకున్నా. అందుకు దత్తా కూడా తనవంతు సాయం చేశాడు' అంటూ చెప్పుకొచ్చింది.

# ఈ ఏడాది అత్యధిక ట్యాక్స్ పే చేసిన క్రికెటర్ ఎవరో తెలుసా..?

క్రికెట్ ప్రపంచ వ్యాప్తంగా ఈ ఆటకు ఉన్న క్రేజ్ మరే ఇతక క్రీడకూ లేదనడంలో ఎలాంటి సందేహం లేదు. క్రికెటర్లను అభిమానులు దేవుళ్లలా పూజిస్తుంటారు. వాళ్లకున్న ఫ్యాన్ ఫాలోయింగ్ సినీ తారలకు కూడా ఉండదు. క్రికెటర్లు కూడా ఈ ఆట ద్వారా బాగానే సంపాదిస్తుంటారు. తమ ఆటతీరుతోపాటు ఇతర మార్గాల ద్వారా రూ.కోట్లు అర్జిస్తుంటారు. అందుకు తగ్గట్టుగానే ఆదాయపన్ను కూడా కడుతుంటారు. ఇలా ఈ ఏడాది అత్యధికంగా ట్యాక్స్ పే చేసిన క్రికెటర్ ఎవరో మీకు తెలుసా..? ఎవరో కాదండీ మన విరాట్ కోహ్లీనే. ఈ ఏడాది ఆయన ఏకంగా రూ.కోట్ల రూపాయలను ఆదాయపన్ను శాఖకు కట్టారు.రన్ మెషీన్‌గా పేరుగాంచిన విరాట్ కోహ్లీ గురించి తెలియని వారు ఉండరు. తన ఆటతీరుతో ప్రపంచ వ్యాప్తంగా అభిమానుల్ని సొంతం చేసుకున్నాడు. టీమిండియా టాప్ బ్యాటర్ అంటే అందరికీ ముందుగా గుర్తొచ్చేది కింగ్ కోహ్లీనే. కేవలం ఆట పరంగానే కాదు సంపాదనలోనూ అతను కింగే. క్రికెట్ ద్వారానే కాకుండా యాడ్స్, ఇతర బిజినెస్‌ల ద్వారా కోహ్లీ రూ.వందల కోట్లు సంపాదిస్తున్నాడు. అయితే, సంపాదనకు తగ్గట్టు ట్యాక్స్ పే చేస్తున్న క్రికెటర్లలోనూ కోహ్లీ ఫస్ట్‌ప్లేస్‌లో ఉన్నాడు.2023-24 ఆర్థిక సంవత్సరంలో అత్యధికంగా పన్ను చెల్లించిన క్రికెటర్‌లలో విరాట్ కోహ్లీ తొలి స్థానంలో నిలిచాడు. కోహ్లీ ఏకంగా రూ.66 కోట్ల పన్ను చెల్లించాడు. ట్యాక్స్ రేట్ల ప్రకారం చూస్తే ఆయన ఆదాయం ఆ ఒక్క ఏడాదిలో ఏకంగా రూ.200 కోట్ల వరకు ఉంటుందని అంచనా. ఇక కోహ్లీ తర్వాత మాజీ క్రికెటర్ ఎంఎస్ ధోనీ రూ.38 కోట్లతో రెండో స్థానంలో నిలిచారు. సచిన్ టెండూల్కర్ రూ.28 కోట్లు, సౌరభ్ గంగూలీ రూ.23 కోట్లు, భారత జట్టు ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య రూ.13 కోట్లు, రిషభ్ పంత్



రూ.10 కోట్లు, అజింక్య రహానే రూ.8 కోట్లు, బుమ్రా రూ.7 కోట్లు, శిఖర్ ధావన్ రూ.6 కోట్లు, కేఎల్ రాహుల్ రూ.5 కోట్లతో తర్వాతి స్థానాల్లో నిలిచారు.

# జ్వరం బారినపడ్డ మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లీ.. నిలకడగానే ఆరోగ్యం..!




భారత మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. చికిత్స అందిస్తున్న సమయంలోనే జ్వరం బారినపడ్డారు. ప్రస్తుతం మాజీ క్రికెటర్ ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. కాంబ్లీ థానే జిల్లాలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరగా.. ఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తున్నారు. వైద్యులు ఎప్పటికప్పుడు ఆరోగ్యంపై అప్‌డేట్స్ ఇస్తున్నారు. యూరిన్ ఇన్ఫెక్షన్ కారణంగా కొద్దిరోజుల కిందట ఆసుపత్రిలో చేరారని.. చికిత్సకు స్పందిస్తున్నట్లుగా డాక్టర్ త్రివేది తెలిపారు. కాబ్లీకి వైద్యులు ఎంఆర్ఐ చేయాలని నిర్ణయించగా.. జ్వరం కారణంగా కుదరలేదని పేర్కొన్నారు. కాస్త కుదురుకున్నాక ఎంఆర్ఐ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇంతకు ముందు చేసిన పరీక్షల్లో మెదడులో రక్తం గడ్డకట్టినట్లుగా తేలిందని.. ఈ క్రమంలో ఎంఆర్ఐ తప్పనిసరని డాక్టర్ త్రివేది చెప్పారు. ఒకట్రెండు కాంబ్లీని ఐసీయూ నుంచి బయటకు జనరల్‌వార్డుకు తరలించి.. నాలుగు రోజుల తర్వాత డిశ్చార్జి చేయనున్నట్లు తెలిపారు.

నాలుగు రోజుల కిందట మాజీ క్రికెటర్ పరిస్థితి విషమంగా ఉందని.. మూత్ర నాళానికి తీవ్రమైన ఇన్ఫెక్షన్ సోకిందని.. ప్రస్తుతం ఇన్ఫెక్షన్ చాలా వరకు తగ్గినట్లు వైద్యులు పేర్కొన్నారు. కాంబ్లీకి సాయం చేసేందుకు మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఆయన తనయుడు, ఎంపీ శ్రీకాంత్ షిండే ఫౌండేషన్ సైతం ముందుకు వచ్చింది. ఏక్‌నాథ్ షిండే ఆదేశాల మేరకు ఆయన ఓఎస్‌డీ మంగేష్ చివ్టే గత రాత్రి ఆసుపత్రికి వెళ్లి మాజీ క్రికెటర్ ఆరోగ్యం గురించి ఆరా తీశారని మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కార్యాలయం తెలిపింది. చివ్టే ఆసుపత్రి వైద్య సిబ్బందితో మాట్లాడి కాంబ్లీకి మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఏక్‌నాథ్ షిండే కుమారుడు, కళ్యాణ్ లోక్‌సభ ఎంపీ శ్రీకాంత్ షిండే కాంబ్లీకి రూ.5 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. ఆయన కుటుంబానికి మరింత సహాయం అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# భారత్-ఆస్ట్రేలియా నాలుగో టెస్ట్.. మెల్‌బోర్న్ గ్రౌండ్ పిచ్ రిపోర్ట్ ఇదే..!

బోర్డర్ గవాస్కర్ సిరీస్‌లో భాగంగా గురువారం నుంచి ఆస్ట్రేలియా, భారత్ మధ్య నాలుగో టెస్ట్ మొదలవనున్నది. మెల్బ్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగే మ్యాచ్‌లో నెగ్గి.. సిరీస్‌లో పైచేయి సాధించాలని ఇరుజట్లు భావిస్తున్నాయి. ఐదు టెస్టుల సిరీస్‌లో ఇప్పటికే ఇరుజట్లు చెరో మ్యాచ్‌లో నెగ్గగా.. మరో టెస్ట్ డ్రాగా ముగిసింది. పెర్త్ టెస్ట్‌లో భారీ విజయం సాధించిన టీమిండియా అడిలైడ్‌లో జరిగిన టెస్ట్‌లో బోల్తాపడింది. వర్షం కారణంగా గబ్బా టెస్ట్ డ్రాగా ముగియడంతో తృటిలో ఓటమి నుంచి బయపడింది. ఎంసీజీలో జరిగిన చివరి మూడు టెస్టుల్లో భారత్ రెండుసార్లు గెలువగా.. మరో మ్యాచ్‌ను డ్రాగా చేసుకుంది. అచ్చొచ్చిన ఎంసీజీలో వరుసగా నాలుగో సారి ఆతిథ్య జట్టును మట్టికరిపించాలని టీమిండియా భావిస్తున్నారు.నాలుగో టెస్ట్‌కు మెల్‌బోర్న్ గ్రౌండ్ పిచ్ విషయానికి వస్తే.. పిచ్‌పై గడ్డి బాగానే ఉంది. కొత్త బంతితో బౌలర్లు చూపే అవకాశం ఉంటుంది. అదనపు బౌన్స్‌తో పాటు సీమ్‌ను రాబట్టొచ్చు. బ్యాటర్లు కుదురుకుంటే మాత్రం భారీగా పరుగులు తీయొచ్చు. టాస్ కీలకంగా మారే అవకాశం ఉంటుందని క్రికెట్ పండితులు పేర్కొంటున్నారు. ఎంసీజీ టెస్టుల్లో సగటు మొదటి ఇన్నింగ్స్ స్కోరు 307. తొలుత బ్యాటింగ్ చేసిన జట్లు ఇప్పటి వరకు 117 మ్యాచుల్లో 57 సార్లు గెలిచాయి. టీమిండియా మిస్టరీ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాకు ఎంసీజీలో మంచి రికార్డు ఉన్నది. ఇక్కడ ఆడిన రెండుటెస్టుల్లో 15 వికెట్లు పడగొట్టాడు.మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో ఇప్పటి వరకు 117 మ్యాచులు జరిగాయి. ఇందులో తొలుత బ్యాటింగ్ చేసిన జట్టు 57 సార్లు గెలిచింది. మొదట బౌలింగ్ చేసిన జట్టు 42 విజయాలు సాధించాయి. ఈ స్టేడియంలో తొలి ఇన్నింగ్స్ సగటు 307. సెకండ్ ఇన్నింగ్స్ సగటు 312. థర్డ్ ఇన్నింగ్స్ సగటు 252 కాగా.. ఫోర్త్ ఇన్నింగ్స్ సగటు 172గా ఉనమో దైంది. ఈ స్టేడియంలో ఆస్ట్రేలియా పాకిస్థాన్‌పై 8 వికెట్ల నష్టా నికి 624 పరుగుల భారీ స్కోర్ నమోదు చేసింది. అత్యల్ప స్కోరు 1932లో దక్షిణాఫ్రికా 36 పరుగులకు ఆలౌట్ అయ్యింది.నాలుగో టెస్టుకు భారత జట్టు (అంచనా)యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ (కెప్టెన్), రిషభ్ పంత్ (వికెట్ కీపర్), బోలాండ్.



# బాక్సింగ్ డే టెస్టులో ఓపెనర్‌గా రోహిత్ శర్మ..!



**మెల్‌బోర్న్:** భారత క్రికెట్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ మెల్‌బోర్న్‌లో జరిగిన బాక్సింగ్ డే టెస్టులో ఓపెనర్‌గా బరిలోకి దిగే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఆస్ట్రేలియాతో జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో.. రెండు, మూడవ టెస్టుల్లో అతను లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేసిన విషయం తెలిసిందే. మెల్‌బోర్న్ టెస్టులో కేఎల్ రాహుల్ మూడవ నెంబర్‌లో బ్యాటింగ్ చేసే ఛాన్సు ఉన్నట్లు ఓ మీడియా రిపోర్టు ద్వారా తెలిసింది. కానీ శుభమన్ గిల్‌కు చెందిన బ్యాటింగ్ ఆర్డర్‌పై ఎటువంటి ప్రకటన ఇంకా రాలేదు. ఈ మ్యాచ్‌కు ఇద్దరు స్పిన్నర్లను దించాలని ఇండియా భావిస్తున్నది. రవీంద్ర జడేజాతో పాటు వాషింగ్టన్ సుందర్ కూడా ఆడే అవకాశం ఉన్నది. ఒకవేళ సుందర్ ప్లేస్ కన్ఫర్మ్ అయితే, అప్పుడు నితీశ్ రెడ్డికి మొండి చెయ్యి చూపాల్సి వస్తుంది.మరో వైపు ఆస్ట్రేలియా బౌలర్ మిచెల్ స్టార్క్ అరుదైన రికార్డుకు దగ్గరలో ఉన్నారు. మరో అయిదు వికెట్లు తీస్తే, అతను అంతర్జాతీయ క్రికెట్‌లో ఏడు వందల వికెట్లు తీసిన ఆసీస్ బౌలర్ల జాబితాలో చేరుతాడు. షేన్ వార్న్ 1001, గ్లెన్ మెక్‌గ్రాగ్ 949, బ్రెట్ లీ 718 వికెట్లు తీసుకున్నారు. 284 అంతర్జాతీయ మ్యాచుల్లో స్టార్క్ మొత్తం 695 వికెట్లు తీసుకున్నాడు.

# పీవీ సింధు పెళ్లి జరిగిన రిసార్టు విశేషాలు మీకు తెలుసా?



**హైదరాబాద్:** బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ సింధు హైదరాబాదీ వ్యాపారవేత్త వెంకట దత్త సాయిని పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. ఆ జంట ఉదయ్‌పూర్‌లోని ఓ రిసార్టులో పెళ్లాడారు. ఆ వెడ్డింగ్ వేదిక గురించి కొన్ని విషయాలు తెలుసుకుందాం. చాలా విలాసవంతమైన, ప్రత్యేకమైన రఫేల్స్ ఉదయ్‌పూర్ రిసార్టులో సింధు పెళ్లి జరిగింది. ఆ కళ్యాణ వేదిక ఇప్పుడు టాక్ ఆఫ్ ద టౌన్‌గా మారింది.సుందరమైన ప్రదేశంలో ఉన్న ఆ ఫైవ్ స్టార్ స్పాట్.. సింధు జీవితంలో ఓ ప్రత్యేకంగా నిలిచింది. 21 ఎకరాలు ఉన్న ఆ ప్యాలెస్ .. ఫ్రెంచ్ ఆల్ట్రా లగ్జరీ బ్రాండ్ రఫేల్స్ హోటల్స్ అండ్ రిసార్ట్స్ ప్రాపర్టీగా గుర్తింపు ఉన్నది. సింగపూర్‌కు చెందిన రఫేల్స్ హోటల్ కూడా ఆ వేదికలోనే ఉన్నట్లు తెలిసింది. ఉదయ్ సాగర్ చెరువు మధ్యలో ఆ హోటల్ ఉంది. అరావలీ పర్వత అందాలు అక్కడ పర్యాటకుల్ని అమితంగా ఆకర్షిస్తుంటాయి. రిసార్టులోని వృక్షాలు,జంతువులు కూడా స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తాయి.ఆ ఖరీదైన హోటల్‌లో ఒక రాత్రి అకామిడేషన్ సుమారు లక్ష వరకు ఉంటుందని భావిస్తున్నారు. ప్రైవేట్ పూల్స్, ఆర్ట్‌వర్క్స్, లాన్లు.. ఎంతో ప్రత్యేకంగా, ఆకర్షణీయంగా ఉంటాయి. యురోప్‌కు చెందిన పల్లాడియన్ ఆర్కిటెక్చర్ స్టయిల్‌లో ఆ హోటల్ ప్రాపర్టీని డెకరేట్ చేశారు. రాజ్‌పుత్-మొఘల్ ప్రావీణ్యం కూడా ఆ హోటల్ అందాల్లో కనిపిస్తుంది.చాలా లగ్జరీ రూమ్‌లు, సూట్‌లు ఉన్నాయి. డైనింగ్, స్పా, రఫేల్స్ లాంగ్ బార్, రైటర్స్ బార్ ఉన్నాయి. క్రికెటర్ హార్దిక్ పాండ్యా, అతని మాజీ భార్య నటాషా స్టాన్‌కోవిక్.. గత ఏడాది ఈ హోటల్‌లోనే తమ వెడ్డింగ్ స్మృతులను గుర్తు చేసుకున్నారు.

# మెల్‌బోర్న్ వీధుల్లో విరుష్క జంట చక్కర్లు..



స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటిస్తున్న విషయం తెలిసి ందే. ఆస్ట్రేలియాతో జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ సిరీస్ కోసం విరాట్ అక్కడికి వెళ్లారు. భార్య అనుష్క శర్మ పిల్లలు వామిక, అకాయ్ కూడా విరాట్‌తోనే ఉంటున్నారు. ఈ సందర్భంగా ఖాళీ సమయంలో విరాట్ ఫ్యామిలీతో టైమ్ స్పెండ్ చేస్తున్నారు.తాజాగా విరుష్క జంట మెల్‌బోర్న్ వీధుల్లో చక్కర్లు కొట్టారు. ఇద్దరూ కాసేపు సరదాగా గడిపారు. మెల్‌బోర్న్ కేఫ్‌కు వెళ్లి సందడి చేశారు. అక్కడ బ్రేక్‌ఫాస్ట్‌ను ఆస్వాదించారు. అనంతరం కేఫ్ కిచెన్‌ను విరాట్ సందర్శించారు. ఈ సందర్భంగా అద్భుతమైన ఫుడ్‌ను అందించినందుకు చెఫ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఇందుకు సంబంధించిన వీడియో, ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతోంది.బోర్డర్ గవాస్కర్ సిరీస్‌లో భాగంగా గురువారం నుంచి ఆస్ట్రేలియా, భారత్ మధ్య నాలుగో టెస్ట్ మొదలవనున్నది. మెల్బ్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగే మ్యాచ్‌లో నెగ్గి.. సిరీస్‌లో పైచేయి సాధించాలని ఇరుజట్లు భావిస్తున్నాయి.

ఐదు టెస్టుల సిరీస్‌లో ఇప్పటికే ఇరుజట్లు చెరో మ్యాచ్‌లో నెగ్గగా.. మరో టెస్ట్ డ్రాగా ముగిసింది. పెర్త్ టెస్ట్‌లో భారీ విజయం సాధించిన టీమిండియా అడిలైడ్‌లో జరిగిన టెస్ట్‌లో బోల్తాపడింది. వర్షం కారణంగా గబ్బా టెస్ట్ డ్రాగా ముగియడంతో తృటిలో ఓటమి నుంచి బయపడింది. ఎంసీజీలో జరిగిన చివరి మూడు టెస్టుల్లో భారత్ రెండుసార్లు గెలువగా.. మరో మ్యాచ్‌ను డ్రాగా చేసుకుంది. అచ్చొచ్చిన ఎ ంసీజీలో వరుసగా నాలుగో సారి ఆతిథ్య జట్టును మట్టికరిపించాలని టీమిండియా భావిస్తున్నారు.

# ఢిల్లీ సర్కారుపై చెస్ ప్లేయర్ విమర్శలు.. మరుసటి రోజే కలిసి మాట్లాడిన సీఎం



ఢిల్లీ తరఫున, దేశం తరఫున ఆడి తాను పతకాలు తీసుకొచ్చినా ప్రభుత్వం తనను గుర్తించలేదని చెస్ క్రీడాకారిణి తానియా సచ్‌దేవ్ సోషల్ మీడియా వేదికగా విమర్శలు గుప్పించారు. ఆమె విమర్శలు చేసిన మరుసటి రోజే అంటే మంగళవారం సాయంత్రం ఢిల్లీ సీఎంతానియాను తన ఇంటికి పిలిపించుకుని మాట్లాడారు.తానియా సచ్‌దేవ్ భావితరం చెస్ క్రీడాకారులకు ఆదర్శమని సీఎం అతిషి ప్రశంసించారు. తానియాతో సమావేశం అద్భుతంగా జరిగిందని, ఢిల్లీలో చెస్‌ను ప్రమోట్ చేయడంపై ఆమె తనతో కొన్ని ముఖ్యమైన అంశాలను పంచుకున్నారని అతిషి తెలిపారు. తానియాతో కలిసి పనిచేయాలని భావిస్తున్నామని, ఢిల్లీ ప్రభుత్వ స్కూళ్లలో చదువుతున్న విద్యార్థులకు చెస్ నేర్పించడానికి సచ్‌దేవ్ నైపుణ్యాన్ని వినియోగించుకోవాలని చూస్తున్నామని పేర్కొన్నారు.ఢిల్లీలో చెస్‌ను ప్రమోట్ చేయడానికి సంబంధించి ఆమె కొన్ని సమస్యలను తానియా తన దృష్టికి తీసుకొచ్చారని,

వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అతిషి తెలిపారు. తానియా సచ్‌దేవ్ భవిష్యత్తు మరింత బాగుండాలని తాను కోరుకుంటున్నానని ఆమె చెప్పారు. 2008 నుంచి తాను దేశం కోసం, ఢిల్లీ కోసం ఆడుతున్నా ఢిల్లీ సర్కారు తనను గుర్తించడం లేదని తానియా సోషల్ మీడియాలో ఒక పోస్టు పెట్టారు. ఈ క్రమంలో అతిషి ఆమెను కలిసి మాట్లాడారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# శ్రీతేజ్ కుటుంబానికి రూ.2 కోట్ల పరిహారం

## : అల్లు అరవింద్



ఆర్‌టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద డిసెంబర్ 4న రాత్రి జరిగిన తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ గాయాలవగా.. ప్రస్తుతం శ్రీతేజ్ కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా ఇవాళ ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, నిర్మాత అల్లు అరవింద్ కలిసి కిమ్స్ ఆస్పత్రిలో శ్రీతేజ్‌ను పరామర్శించారు. కుటుంబసభ్యులు, డాక్టర్లతో మాట్లాడి శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రేవతి కుటుంబానికి పుష్ప టీం రూ. 2 కోట్లు పరిహారం ప్రకటించింది. అల్లు అర్జున్ రూ.కోటి, సుకుమార్ రూ. 50 లక్షలు, మైత్రీ మూవీ మేకర్స్ రూ. 50 లక్షలు ప్రకటించగా.. పరిహారం చెక్కులను అల్లు అరవింద్ ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజుకు అందజేశారు. ఈ మేరకు అల్లు అరవింద్, దిల్ రాజు కలిసి శ్రీతేజ్ కుటుంబసభ్యులకు నేడు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీతేజ్ కుటుంబానికి మా తరపున మొత్తం రూ. 2 కోట్ల పరిహారం అందజేస్తున్నామని.. శ్రీతేజ్ కోలుకుంటున్నాడని అల్లు అరవింద్ అన్నారు. శ్రీతేజ్ త్వరలోనే పూర్తిగా కోలుకుంటున్నామని ఆశిస్తున్నామన్నారు. అనంతరం దిల్ రాజు మాట్లాడుతూ.కోలుకుంటున్నాడు.

# తెలుగులోకి మోస్ట్ వైలెంట్ మలయాళం మూవీ

ఇండియన్ బాక్సాఫీస్‌ని ఓ మలయాళ సినిమా షేక్ చేస్తుంది. తెలుగు రాష్ట్రాల్లోను హిందీ వెర్షన్‌లో అదరగొడుతోంది. దీంతో ఈ సినిమాని డైరెక్ట్ తెలుగులోనే రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేశారు. ఇంతకీ ఆ సినిమా ఏంటి? రిలీజ్ ఎప్పుడంటే..

భారతీయ సినిమా రంగానికి చెందిన 1000 కోట్ల క్లబ్బులో... హిందీ, తెలుగు, తమిళ, కన్నడ సినిమాలు స్థానం దక్కించుకున్నాయి. కానీ మలయాళం నుంచి ఇప్పటివరకు ఏ సినిమా కూడా చోటు సంపాదించుకోలేదు. ఈ లోటును భర్తీ చేసే బాధ్యతను 'మార్కో' తీసుకుంది. ఈనెల 20న విడుదలైన ఈ చిత్రం మలయాళంలో వసూళ్ల సునామి సృష్టిస్తుండగా.. తొలిసారి హిందీలో థియేట్రికల్ రిలీజ్ జరుపుకున్న 'మార్కో' అక్కడ కూడా ప్రభంజనం సృష్టిస్తోంది. ఉన్ని ముకుందన్ టైటిల్ రోల్ ప్లే చేసిన ఈ చిత్రాన్ని హనీఫ్ అదెని దర్శకత్వంలో క్యూబ్స్ ఎంటర్టైన్మెంట్ పతాకంపై షరీఫ్ మహ్మద్ నిర్మించారు.






తెలుగు రాష్ట్రాల్లో హిందీ వెర్షన్ కు లభిస్తున్న అనూహ్య స్పందనను దృష్టిలో ఉంచుకుని... మరిన్ని థియేటర్లలో సినిమాని విడుదల చేశారు.అయితే.. ఇప్పుడు ఈ సినిమా తెలుగు వెర్షన్ ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు మేకర్స్. న్యూ ఇయర్ సందర్భంగా జనవరి 1 నుండి ఈ సినిమా తెలుగు వెర్షన్‌ని థియేటర్‌లలో రిలీజ్ చేయనున్నారు. ఈ సందర్భంగా 'జీనీవర్స్' అధినేత బల్వంత్ సింగ్ మాట్లాడుతూ.." 'బాహుబలి, కేజీఎఫ్, కాంతరా... తాజాగా పుష్ప-2 చిత్రాల గురించి మాట్లాడుకున్నట్లుగా.. 'మార్కో' గురించి మాట్లాడుకుంటారని కచ్చితంగా చెప్పగలను. మన రెండు తెలుగు రాష్ట్రాలలో మార్కో హిందీ వెర్షన్ ప్రభంజనం సృష్టిస్తోంది" అన్నారు.

# నా కోపాన్ని కంట్రోల్ చేస్తే.. గూస్‌బంప్స్ తెప్పిస్తున్న సూర్య

స్టార్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వంలో కోలీవుడ్ స్టార్ హీరో సూర్య కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం సూర్య 44 .ఈ చిత్రానికి రెట్రో టైటిల్‌ను ఫిక్స్ చేశారు. మేకర్స్ ముందుగా ప్రకటించినట్లుగా రెట్రో టైటిల్ టీజర్ లాంచ్ చేశారు. హీరోహీరోయిన్లు ఇద్దరూ ఓ ఆలయం మెట్లపై కూర్చుని ఉండగా.. సూర్యకు తాయిత్తు కడుతోంది పూజాహెగ్డే.ఇది (తాయిత్తు)నా కోపాన్ని కంట్రోల్ చేస్తే.. నా తండ్రితో కలిసి పనిచేయడం ఆపేస్తా.. హింస, రౌడీయిజం లాంటి వాటిని ఈ క్షణం నుంచి వదిలిపెడతానంటున్నాడు సూర్య. ఇంతకీ సూర్య ఎమోషన్స్‌ను ఆ తాయిత్తు కంట్రోల్ చేస్తుందా..



?అనేది సస్పెన్స్‌లో పెడుతూ కట్ చేసిన టీజర్ సూర్యను పూర్తిగా మాస్ అవతార్‌లో చూపించబోతున్నట్టు చెప్పకనే చెబుతోంది.ఈ మూవీకి సంతోష్ నారాయణన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. సూర్య హోం బ్యానర్ 2డీ ఎంటర్‌టైన్‌మెంట్‌పై నిర్మిస్తున్న ఈ మూవీలో పాపులర్ మలయాళ నటుడు జోజు జార్జ్ కీలక పాత్రలో నటిస్తున్నాడు.

పీరియాడిక్ వార్ అండ్ లవ్ బ్యాక్ డ్రాప్‌లో వస్తోన్న ఈ మూవీకి తిరు, 24, పేటా ఫేం సినిమాటోగ్రఫర్ డీవోపీగా వర్క్ చేస్తున్నాడు. ఈ చిత్రాన్ని 2025 ఏప్రిల్‌లో విడుదల చేయనున్నట్టు వార్తలు వస్తుండగా.. మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

# కిమ్స్ ఆస్పత్రికి దిల్ రాజు, అల్లు అరవింద్

ఇటీవల ఆర్‌టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో గాయాలైన శ్రీతేజ్ కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇప్పటికే శ్రీతేజ్‌ను ప్రముఖ నిర్మాత, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు పరామర్శించారు. తాజాగా దిల్ రాజు ఇవాళ నిర్మాత అల్లు అరవింద్‌తో కలిసి మరోసారి కిమ్స్ ఆస్పత్రికి వెళ్లారు.

శ్రీతేజ్‌ను పరామర్శించిన అనంతరం అతని తండ్రి భాస్కర్‌తో చర్చించనున్నారు. శ్రీతేజ్ తండ్రికి దిల్ రాజు, అల్లు అరవింద్ ఆర్థిక సాయం చేయనున్నట్టు తెలుస్తోంది. దీనికి





సంబంధించిన మరిన్ని వివరాలపై క్లారిటీ రావాల్సి ఉంది.

రేవతి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటాం..దిల్ రాజు మంగళవారం కిమ్స్ ఆస్పత్రికి వెళ్లి కుటుంబసభ్యులు, డాక్టర్లతో మాట్లాడి శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం దిల్ రాజు మీడియాతో మాట్లాడుతూ.. సంధ్య థియేటర్ ఘటన దురదృష్టకరం. రేవతి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామన్నారు. శ్రీతేజ్ త్వరగా కోలుకోవాలన్నారు. సీఎం రేవంత్ అపాయింట్ మెంట్ కోరాం.

# అల్లు అర్జున్ వివాదం ఎఫెక్ట్.. మా సభ్యులకు కీలక సూచనలు చేసిన మంచు విష్ణు

హైదరాబాద్ సంధ్య థియేటర్ తొక్కిసలాట, అల్లు అర్జున్ అంశాలు ఇప్పుడు సినీ పరిశ్రమను కుదిపేస్తున్నాయి. ఈ ఘటనల తర్వాత సినిమా వాళ్లకు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన వార్నింగ్ నేపథ్యంలో తెలంగాణలో సినీ పరిశ్రమ సంక్షోభంలో పడే పరిస్థితి నెలకొంది. ఇలాంటి సమయంలో మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) సభ్యులకు అధ్యక్షుడు మంచు విష్ణు కీలక సూచనలు చేశారు.

ప్రభుత్వాల మద్దతుతోనే చిత్ర పరిశ్రమ ఎదిగిందని మా అధ్యక్షుడు మంచు విష్ణు తెలిపారు. మన కళాకారులు ఎల్లప్పుడూ అన్ని ప్రభుత్వాల ప్రజాప్రతినిధులతో అనుబంధం, సాన్నిహిత్య సంబంధాలు కలిగి ఉంటారని తెలిపారు.



గతంలో వివిధ ప్రభుత్వాల మద్దతుతోనే చిత్ర పరిశ్రమ ఎంతో ఎగిందని చెప్పారు. హైదరాబాద్‌లో తెలుగు సినీ పరిశ్రమ స్థిరపడటానికి అప్పటి సీఎం చెన్నారెడ్డి అందించిన ప్రోత్సాహం అత్యంత ముఖ్యమైనదని అన్నారు. ఈ విధంగా, ప్రతి ప్రభుత్వంతో మన పరిశ్రమకు ఎల్లప్పుడూ సత్సంబంధాలు కొనసాగుతూ వస్తున్నాయని తెలిపారు.ఇటీవల జరిగిన పరిణామాలను దృష్టిలో ఉంచుకొని, సభ్యులందరూ సున్నితమైన విషయాలపై వ్యక్తిగత అభిప్రాయాలను బహిరంగంగా ప్రకటించవద్దని మా సభ్యులను మంచు విష్ణు విజ్ఞప్తి చేశారు. వివాదాస్పద అంశాల్లో పక్షాలు తీసుకోవద్దని సూచించారు. కొన్ని సమస్యలు వ్యక్తిగతమైనవని, మరికొన్ని విషాదకరమైనవని చెప్పారు. వాటిపై చట్టం తన దారిలో తను న్యాయం చేస్తుందని పేర్కొన్నారు. అలాంటి అంశాలపై మాట్లాడటం వల్ల అది సమస్యలను పరిష్కరించడానికి బదులుగా, సంబంధిత వ్యక్తులకు మరింత నష్టం కలిగించే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు.

# కిచ్చా సుదీప్ మాస్ అవతార్‌లో మెప్పించాడా..? మ్యాక్స్ సినిమాపై నెట్టింట టాక్ ఎలా ఉందంటే..?

విక్రాంత్ రోన సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టాడు కన్నడ స్టార్ యాక్టర్ కిచ్చా సుదీప్ ఈగ సినిమాతో తెలుగులో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న ఈ మల్టీ టాలెంటెడ్ యాక్టర్ కబ్జా సినిమా తర్వాత తాజాగా మ్యాక్స్ మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు.విజయ్ కార్తికేయన్ డైరెక్షన్ (డెబ్యూ)లో యాక్షన్ థ్రిల్లర్‌గా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైంది. మరి సుదీప్ అభిమానులు, యాక్షన్ మూవీ లవర్స్‌కు కావాల్సిన వినోదాన్ని అందించాడా.. ? ఇంతకీ సినిమా నెటిజన్ల టాక్ ఎలా ఉందో ఓ లుక్కేస్తే..




ఈ సినిమాలో కిచ్చా సుదీప్ యాక్టింగ్, స్క్రీన్ ప్రజెంటేషన్, విజయ్‌కార్తికేయ డైరెక్షన్, స్క్రీన్‌ప్లే అజనీష్ బి లోక్‌నాథ్ బీజీఎం స్టోరీ టెల్లింగ్, స్క్రీన్ టైం పాజిటివ్ అంశాలు.. నెగెటివ్ అంశాలు ఏం లేవు. బాద్ షా బ్యాంగ్‌తో కమ్ బ్యాక్ ఇచ్చాడని ఓ నెటిజన్ కామెంట్ పెట్టాడు.ఒక రాత్రి జరిగే కథ. ఫస్ట్ హాఫ్ గ్రిప్పింగ్‌గా సాగుతుంది. సెకండాఫ్‌లో కిచ్చా సుదీప్ సాలిడ్ అండ్ మాస్ పర్‌ఫార్మెన్స్‌తో వన్ మ్యాన్ షోలా నడుస్తుంది. ట్విస్టులు, మలుపులు. మాస్ సాంగ్ అద్భుతంగా ఉన్నాయి. క్లైమాక్స్ సెగలు పుట్టించడం ఖాయం. అజనీష్ బీ లోక్‌నాథ్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ టాప్ ప్లేస్‌లో ఉంటుందని మరో యూజర్ ట్వీట్ చేశాడు.మాస్ యాక్షన్ థ్రిల్లర్. ఫస్ట్ హాఫ్ మేకింగ్ బాగుంది. సెకండాఫ్‌లో సుదీప్ నుండి ప్రేక్షకులు ఆశించే ఫుల్‌మీల్స్ ఉంటాయి. సినిమాలో సస్పెన్స్ బాగా వర్కవుట్ అవడమే కాకుండా ప్రేక్షకులకు థ్రిల్లింగ్‌గా అనిపించేలా సాగుతుంది.


# క్రిస్మస్ స్పెషల్ పోస్టర్.. బాలకృష్ణ డాకు మహారాజ్ టీం ఇదే



నందమూరి బాలకృష్ణ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం డాకు మహారాజ్ ఎన్‌బీకే 109 తెరకెక్కుతున్న ఈ మూవీకి బాబీ దర్శకత్వం వహిస్తున్నాడు. జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. కాగా మేకర్స్ క్రిస్మస్ కానుకగా స్పెషల్ పోస్టర్ విడుదల చేశారు. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ సినిమాలోని లీడ్ క్యారెక్టర్లను పరిచయం చేశాడు.బాలకృష్ణ ఓ వైపు గండ్రగొడ్డలి చేతబట్టి కనిపిస్తుండగా.. మరోవైపు ఊర్వశి రౌటేలా పిస్తోల్ పట్టుకుంది. బాబీడియోల్, ప్రగ్యాజైశ్వాల్, శ్రద్ధాశ్రీనాథ్ పాత్రలు ఎలా ఉండబోతున్నాయో హింట్ ఇచ్చేశాడు. తాజా లుక్ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది.ఇప్పటికే విడుదల చేసిన హై ఎనర్జిటిక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా, శ్రద్ధా శ్రీనాథ్ ఫీమేల్ లీడ్ రోల్స్ పోషిస్తుండగా.. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నాడు. ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.

# క్రిస్మస్ రోజున నా కుమారుడు చనిపోయాడు



'క్రిస్మస్ రోజున నా కుమారుడు చనిపోయాడు' అంటూ ప్రముఖ నటి త్రిష పెట్టిన పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఈ పోస్ట్ చూసిన నెటిజన్లు ఒక్కసారిగా షాక్ అవుతున్నారు. అసలు విషయం ఏంటంటే.. త్రిష పెంపుడు శునకం జోరో (%ఎశీస్త్ర శీతీతీశీ%) ఇవాళ తెల్లవారుజామున మరణించింది.గత 12 (2012 నుంచి) ఏళ్లుగా ఆ శునకం త్రిష వద్దే ఉంటోంది. దానికి జోరో అని ముద్దుగా పేరు పెట్టింది. దాన్ని కన్నబిడ్డలా చూసుకుంటోంది. దురదృష్టవశాత్తూ ఆ శునకం ఇవాళ తెల్లవారుజామున ప్రాణాలు కోల్పోయింది. ఈ విచారకరమైన వార్తను త్రిష ఎక్స్ వేదికగా అభిమానులతో పంచుకుంటూ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది.'క్రిస్మస్ రోజు వేకువజామున నా కుమారుడు జోరో మరణించాడు. నా గురించి తెలిసిన వారికి తెలుసు జోరో లేకపోతే నా లైఫ్ శూన్యంతో సమానం అని. నేను, నా ఫ్యామిలీ ఇప్పుడు చాలా బాధలో ఉన్నాము. ఈ షాక్ నుంచి కోలుకోవడానికి నాకు కొంత సమయం పడుతుంది. సినిమాల నుంచి కాస్త విరామం తీసుకుంటున్నా. కొన్ని రోజుల వరకూ అందుబాటులో ఉండను' అంటూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది. ఈ మేరకు జోరో ఫొటోలను కూడా పంచుకుంది. ప్రస్తుతం త్రిష పోస్ట్ వైరల్ అవుతోంది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861